


Front_Pages_13Sep11_PAP.pmd 1 9/14/2011, 12:58 PM

# దత్తతత్త్వం

" ఈ సృష్టిలోని సమస్త ధర్మాలలో, మతాలలో, సిద్ధాంతాలలో వెలుగొందే ఆదితత్త్వాన్ని, సర్వ సత్యాలకు, సమస్త మతాలకూ మూలమైన దత్తుడిని నేనే!



సమస్త ప్రాణికోటిలోనూ మాతృ, పితృస్వరూపంగా, సమస్త గురువుల రూపంలో గురుస్వరూపంగా ఉన్నది నేనే!

అనంతకోటి బ్రహ్మాండాల సృష్టి స్థితి లయాలను చేసే మహాసంకల్పమూ, కోటాను కోట్ల బ్రహ్మాండాలంతా వ్యాపించిన ఏకైకతత్త్వాన్ని నేనే!

నేనే సత్యజ్ఞానానంత బ్రహ్మస్వరూపాన్ని. అన్ని యోగమార్గాలకూ గమ్యాన్ని.

సాధకుడు బహిర్యాగం ద్వారానైనా, అంతర్యాగం ద్వారానయినా నన్ను పొందవచ్చు.

దైవం భావప్రియుడే కాని బాహ్యప్రియుడు కాడు. ఏ భావంతో నన్ను భజిస్తే ఆ భావంలోనే మిమ్మల్ని కలుసుకుంటాను.

నేను ప్రేమ స్వరూపుడిని. నన్ను ప్రేమ ద్వారా మాత్రమే తెలుసుకునే వీలుంది.

వాస్తవానికి నేను నిరాకారుడిని, నిర్గుణుడిని. సాకార, నిరాకారాలకు, సగుణ నిర్గుణాలకు ఆధారంగా ఉండే నేను, వాటికి అతీతుడిని కూడా. నిరాకార నిర్గుణతత్త్వమే నరాకారంగా తోచే నిరాకారం, సగుణంగా తోచే నిర్గుణం, ఒక దేవతా స్వరూపంగా తోచే సర్వదేవతా స్వరూపం.

మాలిన్యంతో కూడిన పరమాత్మ జీవుడు. మాలిన్యరహితుడైన జీవుడు పరమాత్మ.


అహం పూర్తిగా నశించనిదే ఆత్మసాక్షాత్కారం జరగదు. యోగసాధన, ఆత్మ సమర్పణల ద్వారా దేహాత్మ బుద్ధి నశించి, దేహమే దేవాలయంగా, అందులో వెలిగే జీవుడే శివాత్మగా మారి మోక్షాన్ని పొందుతాడు. "

శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం



శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం

Sripada_Cover_PAP.indd 1 9/13/2011 12:10:31 PM







నృసింహసరస్వతి






Front_Pages_13Sep11_PAP.pmd 2 9/14/2011, 12:58 PM

# శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం

" శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం "

సంస్కృత మూలం : శ్రీమాన్ శంకరభట్టుగారు, 13వ శతాబ్దం, శ్రీపాదులవారి సమకాలీనులు.

తెలుగు అనువాదం : శ్రీపాద శ్రీవల్లభులవారి మేనమామల వంశీకులు.

శ్రీపాద శ్రీవల్లభ చరితామృతాన్ని వెల్లడిచేసినవారు :

శ్రీపాద శ్రీవల్లభులవారి మేనమామల వంశంలోని 33వ తరంవారైన శ్రీమల్లాది గోవిందదీక్షితులుగారు.


పోతల ఆదిత్యకుమారి



" గౌతమబుద్ధ పిరమిడ్ ధ్యానకేంద్రం "

M I G A 87, DR. A S RAO NAGAR

హైదరాబాద్ - 500 062





Front_Pages_13Sep11_PAP.pmd 3 9/14/2011, 12:58 PM

Published by:
**Gautama Buddha Pyramid Dhyana Kendram**
MIG 'A' 87, Dr. A.S.Rao Nagar,
Hyderabad - 500 062, A.P.
Phone: 040-27123905
Cell: 92465 83905

1st Edition, September 2011 – 5000 copies

**PRICE: Rs. 125/-**

Printed at:
**Pragati Offset Pvt. Ltd.**
17, Red Hills, Hyderabad - 500 004.
Andhra Pradesh, India.
Ph: 040-23380000



Front_Pages_13Sep11_PAP.pmd 4 9/14/2011, 12:58 PM

# “ నివేదన ”



“ దత్తాత్రేయం మహాత్మానం వరదం భక్తవత్సలమ్ ।
ప్రపన్నార్తిహరం వందే సర్వకారణ కారణమ్ ॥ ”

భారతీయ సంప్రదాయంలో గురువునకున్న స్థానం అద్వితీయమైనది. అజ్ఞానమనే చీకటిని తొలగించేవాడు గురువు. గుణరూపాలకు అతీతుడైనవాడు గురువు.

“ గుణైర్గేరవ మాయతా హరిబ్రహ్మ హరాదయః ।
గుణాతీతయ్యా స్మాకం గరువో గురుతాం గతాః ॥ ”

హరి, బ్రహ్మ, హరులనే త్రిమూర్తులు సత్త్వ, రజస్తమోగుణాలకు ప్రతినిధులై, సృష్టి, స్థితి, లయకారకులై గౌరవానికి పాత్రులయ్యారు. కాని మా గురువులు గుణాతీతులు కావడంవల్ల పై త్రిమూర్తులను మించిపోయారు అని గురుప్రశస్తి పేర్కొనబడింది. ఆదిగురువు దత్తాత్రేయుడు అత్రి అనసూయలకు పుత్రుడుగా అవతరించాడు. ఆ దేవుడు త్రిమూర్తిస్వరూపుడు. తన అవతార కాలంలో ఆభగవానుడు ‘ అలర్కుడు ’ మున్నగు ఎందరో జిజ్ఞాసువులకు జ్ఞాన ప్రదానంచేసి వారిని ఉద్ధరించాడు. శ్రీదత్తాత్రేయుని అవతార ప్రశస్తి పురాణాలలో విశేషంగా ప్రస్తుతించబడి వున్నది.

కలియుగంలో గూడా భక్తులను అనుగ్రహింపదలచి శ్రీదత్తాత్రేయస్వామి శ్రీపాద శ్రీవల్లభులుగా, శ్రీనృసింహసరస్వతిగా అవతరించాడు. ఈ అవతారమూర్తుల చరిత్రలను శ్రీగురుచరిత్రవంటి గ్రంథాలు వివరించాయి. శ్రీపాద శ్రీవల్లభులు అద్వితీయ ప్రభావ సంపన్నులు. వారి చరిత్రను శ్రీశంకరభట్టు అనే భక్తరచయిత వివరంగా గ్రంథస్థం గావించాడు. ఇతడు శ్రీపాదులవారి సమకాలికుడు కావడంవల్ల చరిత్రను యథాతథంగా చిత్రించడం సాధ్యమయింది. శ్రీపాదుల దివ్యచరిత్రకు మారు రూపమే ‘ శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం ’. ఈ గ్రంథ నామధేయాన్ని బట్టి శ్రీశంకరభట్టువిరచిత చరిత్రకిది సంగ్రహమైన కృతి అని స్పష్టమవుతున్నది.

ఈ కథాసారాన్ని ఇలా రూపొందించినవారు ఆత్మసోదరి పోతల ఆదిత్యకుమారిగారు. వీరికిట్టి ప్రేరణ కల్గించినవారు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ స్థాపకులు శ్రీ బ్రహ్మర్షి పత్రీజీగారు. మహనీయుల మార్గదర్శకత్వంలో వారి ఆశీర్వాదంతో ఎంత ఘనకార్యమునైనా నిర్వహించవచ్చు అన్న సత్యాన్ని ఆదిత్యకుమారిగారు ఈ గ్రంథరచన ద్వారా నిరూపించారు.

అనుబంధంతో కలిపి 114 పుటలకు విస్తరించిన గ్రంథమిది. ఇందులో 53 అధ్యాయాలలో 53 శీర్షికల క్రింద శ్రీపాదవల్లభుల దివ్యజీవిత చరిత్రతో ముడివడిన అనేక



Front_Pages_13Sep11_PAP.pmd 5 9/14/2011, 12:58 PM

విషయాలు వివరించడం జరిగింది. అనుబంధంలో పౌరాణిక, ఐతిహాసిక, ఆధ్యాత్మిక విశేషాలు మిక్కిలి ఆసక్తిదాయకమైన పద్ధతిలో నిర్దేశింపబడి వున్నాయి. గ్రంథం చివర ' ఆనాపానసతి ' ప్రక్రియకు చెందిన ధ్యానవిధానం వివరించబడింది. ఇప్పుడు దేశమంతటా శరవేగంగా విస్తరిస్తున్న ప్రక్రియ ఇది.

ఈ గ్రంథంలో ' దత్తతత్త్వం ఏకైకత్త్వం ' అన్న శీర్షిక క్రింద పదునెనిమిది అంశాలలో వివరించబడిన విషయాలు చాలా ముఖ్యమైనవి. యవనాది ధర్మాలు సైతం దత్తతత్త్వంలోనే అంతర్భవిస్తాయని చెప్పడం అభినందనీయం.

" ధర్మచర్యయా జఘుత్యోవర్ణాః పూర్వం పూర్వం వర్ణ మాపద్యతే జాతి పరివృత్తే, అధర్మచర్యయా పూర్వో వర్ణః జఘన్యం జఘన్యం వర్ణ మాపద్యతే జాతి పరివృత్తే " అని ఉపనిషత్తు జాతిలోగల ఆంతర్యాన్ని వివరించింది. ఈ విషయాన్నే ' బ్రాహ్మణుడు ' అనే ఉపశీర్షిక క్రింద ఇలా నిరూపించడమయింది... " బ్రాహ్మణుడు తానుచేసే దుష్కర్మలవల్ల క్రమేపీ పతనం చెంది శూద్రుడు అవవచ్చు. శూద్రుడు సత్కర్మాచరణవల్ల క్రమేపీ ఉన్నతిని పొంది బ్రహ్మజ్ఞానాకాంక్షుడై నిరంతర తపస్సువల్ల బ్రాహ్మణత్వాన్ని పొందవచ్చు. అప్పుడు జన్మసిద్ధంగా ఉన్న అతని శరీరంలోని, జీవకణాలు బ్రాహ్మణత్వం పొందుతాయి " (అద్యాయం-8).

ఇట్టి మహోన్నతమైన భావాలు ఈ రచనలో సంగ్రహింపబడి వుండడం ముదావహం. ఈ కథాసారాన్ని లోకోపయోగకరంగా ఇలా రూపొందించినందుకు ఆత్మసోదరి పోతల ఆదిత్యకుమారిని మనసారా అభినందిస్తున్నాను. దీనిని ప్రచురిస్తున్న... హైద్రాబాద్... గౌతమబుద్ధ పిరమిడ్ ధ్యానకేంద్రంవారు గూడా అభినందనీయులే !

ప్రపంచం నానావిధాల అలజడులకూ, ఆందోళనలకూ ఆలవాలమవుతున్న కాలమిది. ఈ పరిస్థితులలో శాశ్వత శాంతి సుఖాలను లోకానికి ప్రసాదించగలిగింది ఒక ఆధ్యాత్మికతే. ఆధ్యాత్మికమార్గంలో గ్రంథరచనల ద్వారాగానీ, గ్రంథప్రకటనల ద్వారాగానీ, ప్రవచనాల ద్వారాగానీ, ధ్యానాదిసాధనాల ద్వారాగానీ ముందుకు పయనిస్తూన్న వారికందరికీ జయమగుగాక !

తిరుపతి

08/06/2011

డా॥ సముద్రాల లక్ష్మణయ్య



Front_Pages_13Sep11_PAP.pmd 6 9/14/2011, 12:58 PM

# " ఆత్మనివేదన "



**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః**

**పూ**ర్వ యుగాలలో అత్రి, అనసూయలకు త్రిమూర్తి స్వరూపంగా జన్మించి, గురువులకే గురువు... ఆదిగురువు, జగద్గురువు అయిన దత్తాత్రేయులవారి కలియుగ అవతారాలలో మొట్టమొదటిది శ్రీపాద శ్రీవల్లభ అవతారం. రెండవది నృసింహ సరస్వతి అవతారం. శ్రీమాన్ గంగాధర సరస్వతి విరచిత, సిద్ధనామధారక సంవాద రూపకమైన శ్రీగురుచరిత్ర ద్వారా శ్రీపాద శ్రీవల్లభుల గురించి వెల్లడైన వివరాలు చాలా తక్కువే. వారి చరిత్ర తెలుసుకోవాలని ఆరాటపడే భక్తజనుల కోరిక, తపన శ్రీమాన్ శంకరభట్టు విరచిత " శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం " అనే మహత్తరమైన గ్రంథం ద్వారా నెరవేరింది.

శ్రీపాద శ్రీవల్లభులు క్రీ.శ. 1320లో శ్రీ పీఠికాపురంలో అవతరించి, క్రీ.శ. 1350లో కురువపురం (కురుంగడ్డ) దగ్గర కృష్ణానదిలో అంతర్థానమయ్యారు. ఆయన కులవ్యవస్థ పటిష్టంగా వేళ్ళూనుకుపోయిన ఆకాలంలోనే దళిత, దీనజనుల ఆధ్యాత్మిక ఉద్ధరణకు కృషిచేసిన గొప్ప సంస్కర్త. క్రీ.శ. 1336వ సంవత్సరంలో శంకరభట్టు అనే కర్ణాటక దేశస్థుడు ఉడిపిలో శ్రీకృష్ణుడిని దర్శించి, వారి ఆదేశానుసారం కన్యాకుమారి వెళ్ళి, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిని దర్శిస్తాడు. ఆ దేవి అతడిని శ్రీపాద శ్రీవల్లభుల దగ్గరకు కురువపురం పొమ్మని ఆనతి ఇస్తుంది. అప్పటివరకూ శంకరభట్టుకు శ్రీపాద శ్రీవల్లభుల గురించి ఏమీ తెలియదు.



Front_Pages_13Sep11_PAP.pmd 7 9/14/2011, 12:58 PM

అతడు తన ప్రయాణాన్ని ప్రారంభించి దారిలో శ్రీపాదులవారి వివరాలను తెలియజెప్పే యోగులు, అవధూతలు, సిద్ధపురుషులను ఒక్కొక్కరిగా కలుసుకుంటూ, కొంతకొంతగా సమాచారాన్ని తెలుసుకుంటూ, తాను తెలుసుకుంటున్న వివరాలను గ్రంథస్థం చెయ్యాలని భావిస్తాడు. శ్రీపాదులవారి జననానికి ముందూ, జనన సమయంలోని, బాల్యంలో ఒక్కొక్క సంవత్సరంలో జరిగిన ఒకటి, రెండు విషయాలను తెలియజెప్పే శ్రీపాదులవారి సన్నిహితులు అయిన వృద్ధతపస్వి, సిద్ధయోగీంద్రుడు, వల్లభదాసు, పళనిస్వామి, తిరుమలదాసు, సుబ్బయ్యశ్రేష్ఠి, ఆనందశర్మ, దత్తానందస్వామి, బంగారప్ప, శ్రీమన్నారాయణ, నామానందులు అనేవారు శంకరభట్టుకు తటస్థపడి, శ్రీపాదులవారికి 8, 9 సంవత్సరాల వయస్సు వచ్చేవరకూ జరిగిన వివరాలను తెలియజేస్తారు.

శంకరభట్టు కురువపురం చేరి శ్రీపాదులవారి దర్శనం చేసుకొని, వారి సమక్షంలో కొంతకాలం గడుపుతాడు. ఆ సమయంలో వారు స్వయంగా ఎన్నో ఆధ్యాత్మిక, యోగ రహస్య విషయాలను బోధిస్తారు. శ్రీపాదుల దర్శనానికి వచ్చిన లింగణ్ణశాస్త్రి, గురుచరణుడు, గురుదత్తభట్టు, ధర్మగుప్తుడు అనే భక్తులు తమ తమ అనుభవాల ద్వారా శ్రీపాదులవారికి 12, 13 సంవత్సరాల వయస్సు వరకూ జరిగిన విషయాలను శంకరభట్టుకు తెలియచేస్తారు. ఆ సమయంలోనే పంచదేవపహాడ్‌లో శ్రీపాదులవారి దర్బారు ఏర్పాటు చెయ్యబడింది. అంతవరకూ కురువపురంలో రాత్రుళ్ళు శ్రీపాదులవారి దగ్గర ఉండడానికి ఎవరికీ అనుమతి ఉండేది కాదు అని తెలుస్తుంది.

శ్రీపాదులవారి ఆదేశానుసారం శంకరభట్టు పీఠికాపురానికి ప్రయాణమవుతాడు. తిరిగి ఈ ప్రయాణంలో కూడా అతనికి మునుపటిలాగే నరసింహరాయుడు, సిద్ధుడు, వేదాంతశర్మ, బైరాగి, నాగేంద్రశాస్త్రి, భాస్కరశాస్త్రి అనేవారు తటస్థపడి, శ్రీపాదులవారికి 16 సంవత్సరాలు వచ్చే వరకూ జరిగిన విషయాలు, వారు పీఠికాపురాన్ని విడిచి హిమాలయాలకూ, గోకర్ణానికీ, శ్రీశైలానికీ వెళ్ళడం, అక్కడ వారు నిర్వహించిన దివ్య లీలలు, చివరకు కురువపురం చేరడం తెలియజేస్తారు. పీఠికాపురం నుండి శ్రీపాదుల వారి బంధుజనులతో సహా, శంకరభట్టు విచిత్రంగా ఒక్క పూటలో కురువపురానికి రప్పించబడతాడు. అప్పటినుండి వారితో రాత్రుళ్ళు కురువపురంలో ఉండడానికి అతడు



Front_Pages_13Sep11_PAP.pmd 8 9/14/2011, 12:58 PM

అనుమతించబడతాడు. వారితోనే ఉండి, వారికి శుశ్రూష చేస్తూ, భక్తులకు వండి, వడ్డించి, పాత్రలు తోమి, శ్రీపాదులవారు చేస్తున్న అగ్నియజ్ఞంలోనూ, వాయుయజ్ఞంలోనూ పాలుపంచుకుంటాడు.

క్రీ.శ. 1350లో వారు కృష్ణానదిలో గుప్తమైపోయిన తరువాత మూడు సంవత్సరాల వరకూ అతడు అక్కడే ఉండి, " శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం " అన్న గ్రంధాన్ని పూర్తి చేసి, వారి పాదుకల దగ్గర చదివి వినిపిస్తాడు. ఈ మూడు సంవత్సరాలలో శంకరభట్టుకు శ్రీపాదులవారు ప్రతీరోజూ అర్ధరాత్రి సమయంలో తేజోరూపంలో దర్శనమిచ్చి, అనేకానేక యోగ రహస్యాలనూ, శ్రీపాద శ్రీవల్లభ చరితామృత మహత్యాన్నీ, అది భవిష్యత్తులో వెలుగులోకి వచ్చే విషయాలనూ తెలియజేస్తారు.

ఇదీ క్లుప్తంగా " శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం " సాగిన విధానం. శ్రీపాదులవారికి సమకాలీనంగా ఉండి, వారితో అనునిత్యం సాన్నిహిత్యాన్ని కలిగి, వారి పాదసేవ చేసుకుంటూ, యధాతధంగా, ఎటువంటి వ్యాఖ్యానం లేకుండా, ధన్యజీవి అయిన శంకరభట్టుచేత వ్రాయబడిన, ఇంకా శ్రీపాదులవారిచేత ఆశీర్వదించబడిన అక్షర సత్య గ్రంధం " శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం ". ఇందులో ఎన్నో పౌరాణిక, ఐతిహాసిక, ఆధ్యాత్మిక, చారిత్రాత్మక సత్యాలు నిబిడీకృతమై ఉన్నాయి. **ఇది నిత్యపారాయణ గ్రంధం.**

ఒక్క రోజులో శ్రీపాదులవారి దివ్య చరిత్రను మననం చేసుకోవాలంటే శ్రీపాద శ్రీవల్లభ చరితామృతానికి సంగ్రహ కధను తయారు చెయ్యాలని నాలో నాకే ఒక కోరిక కలిగింది. లోగడ శ్రీఎక్కిరాల భరద్వాజగారు, శ్రీమతి సి. జయశ్రీగారు శ్రీగురుచరిత్రకు కథా సంగ్రహాన్ని వ్రాసినది నేను చదివి ఉండడం కూడా దానికి ప్రేరణ కావచ్చు. వారికి కృతజ్ఞతలు. అయితే నాకు ఈ కోరిక కలగడం అత్యాశో, దురాశోనని ఒక్క క్షణం భయపడిన మాట మాత్రం వాస్తవం. శ్రీపాదులవారిచేత యోగశక్తులు నిబిడీకృతమై ఉన్న... అక్షర సత్య గ్రంధంగా ఆశీర్వదించబడిన... ఒక్క అక్షరమైనా మార్చే స్వాతంత్ర్యం ఎవ్వరికీ లేదు అని చెప్పబడిన... శ్రీపాద శ్రీవల్లభ చరిత్రామృతానికి కధాసారాన్ని తయారు చెయ్యాలని అనుకోవడం సాహసమేమో అని అనుమానం కలిగింది. కానీ **బ్రహ్మర్షి పత్రీజీ** మార్గంలో ముందుకు సాగుతున్న మాకు, ఇందులో అంతర్లీనంగా వివరించబడిన **సర్వధర్మ**



Front_Pages_13Sep11_PAP.pmd 9 9/14/2011, 2:45 PM

**సమానత్వం, ఏకైకత్వం, సగుణ నిర్గుణ, సాకార నిరాకార, ద్వైత అద్వైతాల అభేదత్వం,** మరెన్నో ఆధ్యాత్మిక సత్యాల నిగూఢార్థాలు చదివాక, ఈవిధంగా " శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారాన్ని " సరళమైన వ్యావహారిక భాషలో తయారు చెయ్యడానికి సాహసించాను. నా హృదయంలో వారి గురుతత్వంపట్ల ఉప్పొంగుతున్న ఆరాధనా భావాన్ని, ప్రేమ భావాన్ని, భక్తి భావాన్ని ఆ గురు సార్వభౌములు గుర్తిస్తారు... వారి చరణాలపై ఉంచిన ఈ చిన్ని పుష్పాన్ని శ్రీపాదులవారు స్వీకరిస్తారు, నన్ను ఆశీర్వదిస్తారు అని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను.



Gautama Buddha Pyramid Dhyana Kendram, Hyderabad - 500 062.

దీనిని పూర్తిగా చదివి తమ అమూల్య అభిప్రాయాన్ని తెలియజేసిన శ్రీసముద్రాల లక్ష్మణయ్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మాకు ప్రతి పనిలోనూ ప్రోత్సహిస్తూ, తగురీతిలో సహాయపడే శ్రేయోభిలాషులు, సన్నిహితులు శ్రీకంచిరఘురామ్ గారికి హృదయపూర్వక వందనాలు. ఎప్పటిలాగానే నా ప్రతి పనిలోనూ నన్ను ప్రోత్సహించి తన సంపూర్ణ సహాయ సహకారాలను అందించే నా భర్త శ్రీ పాపారావు గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడం నా విధి. ఇంటర్‌నెట్‌లో వివిధ సంస్థల, వ్యక్తులకు చెందిన వెబ్‌సైట్లనుండి శ్రీపాదులవారికి సంబంధించిన ఫోటోలను వెతికి స్వీకరించాను. ఆయా సంస్థలకు, వ్యక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

హైదరాబాద్
**01-09-2011**

**పోతల ఆదిత్య కుమారి**
గౌతమ బుద్ధ పిరమిడ్ ధ్యాన కేంద్రం
డా. ఏ ఎస్ రావ్ నగర్,
హైదరాబాద్-500762.
**040-27123905**



Front_Pages_13Sep11_PAP.pmd 10 9/14/2011, 2:45 PM

# కృతజ్ఞతలు

ఈ " శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం " ఇంత చక్కగా రంగులలో ప్రచురించడానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీ యుతులు....



**నడిమిపల్లి వెంకట రామిరెడ్డి**
Laxmi Engineers & Contractors, Cherlapally
Hyderabad



'ధ్యానర్షి' మెగా మురళి
మెగా అనురాధ



'ధ్యానర్షి' కంచి రఘురామ్
కంచి లీలాకుమారి, తిరుపతి



'ధ్యానరత్న' మణూరు సోమశేఖరరావు
ధర్మపత్ని కీ॥శే॥ శ్రీమతి భగవతి



మాచెర్ల సాంబశివరావు
మాచెర్ల లక్ష్మి కుమారి



శ్రీకాంత్ పోతల



శశికాంత్ పోతల



శ్రావణ్ ముత్తే



Front_Pages_13Sep11_PAP.pmd 11 9/14/2011, 2:45 PM

# విషయ సూచిక


| అధ్యాయం | విషయం | పుట |
|---|---|---|
| 01 | చరితామృత రచయిత శంకరభట్టు, వ్యాఘ్రేశ్వరశర్మల వృత్తాంతం | 01 |
| 02 | శంకరభట్టుకు శ్రీ సిద్ధయోగీంద్ర దర్శనం | 02 |
| 03 | శంకరభట్టుకు పళనిస్వామి దర్శనం, మాధవుడికి కురువపుర సందర్శనం | 04 |
| 04 | శ్రీపళనిస్వామికి కురువపురంలో వాసవాంబిక దర్శనం | 05 |
| 05 | శంకరభట్టు తిరుపతి చేరడం, కాణిపాకంలో తిరుమలదాసును సందర్శించడం | 08 |
| 06 | నరసావధానుల వృత్తాంతం | 10 |
| 07 | ఖగోళాల వర్ణన | 12 |
| 08 | దత్తావతారాల వర్ణన | 13 |
| 09 | కర్మఫల మీమాంస | 13 |
| 10 | నరసింహమూర్తుల వర్ణన | 15 |
| 11 | సుబ్బయ్యశ్రేష్ఠి, చింతామణి, బిల్వమంగళుల వృత్తాంతం | 17 |
| 12 | కులశేఖర వృత్తాంతం | 17 |
| 13 | ఆనందశర్మ వృత్తాంతం | 18 |

| అధ్యాయం | విషయం | పుట |
|---|---|---|
| 14 | దత్తదాసుకు అభయ ప్రదానం | 20 |
| 15 | బంగారప్ప, సుందరరామశర్మల వృత్తాంతం | 22 |
| 16 | శ్రీమన్నారాయణ వృత్తాంతం | 23 |
| 17 | శ్రీనామానందులవారి దర్శనం | 24 |
| 18 | రవిదాసు వర్ణన | 26 |
| 19 | లింగణ్ణశాస్త్రి వృత్తాంతం | 28 |
| 20 | గురుచరణుడి వృత్తాంతం | 29 |
| 21 | దండిస్వాములు కుక్కుటేశ్వరాలయానికి రావడం | 31 |
| 22 | గురుదత్తభట్టు వృత్తాంతం | 32 |
| 23 | శివపూజా రహస్య వివరణ | 33 |
| 24 | అర్ధనారీశ్వర తత్త్వ వివరణ | 33 |
| 25 | రుద్రాక్ష మహాత్మ్యం | 34 |
| 26 | శ్రీ కన్యకా పరమేశ్వరీ జన్మ వృత్తాంతం | 35 |
| 27 | పంచదేవపహాడ్ ప్రాంతంలో విరూపాక్ష సందర్శనం | 37 |
| 28 | శ్రీ వాసవీ నగరేశ్వరుల వృత్తాంతం | 38 |
| 29 | అగ్నిప్రవేశ దంపతుల వివరణ | 40 |





Front_Pages_13Sep11_PAP.pmd 12 9/14/2011, 2:45 PM

# విషయ సూచిక


| అధ్యాయం | విషయం | పుట |
|---|---|---|
| 30 | శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం ఏర్పడుతుందని స్వయంగా శ్రీపాదులవారే శెలవిచ్చిన వృత్తాంతం | 41 |
| 31 | దశమహావిద్యల వర్ణన | 43 |
| 32 | నవనాధుల వర్ణన | 44 |
| 33 | శ్రీపాదులవారే స్వయంగా రమణి, నరసింహరాయల వివాహం జరుపడం | 45 |
| 34 | శరభేశ్వర వృత్తాంతం | 47 |
| 35 | ఉగ్రతారాదేవి వివరణ | 48 |
| 36 | వేదాంతశర్మ వృత్తాంతం | 50 |
| 37 | ఛిన్నమస్తాదేవి వర్ణన | 52 |
| 38 | భగళాముఖీ ఆరాధన వివరణ | 54 |
| 39 | నాగేంద్రశాస్త్రితో సమాగమం | 55 |
| 40 | భాస్కరశాస్త్రితో సమాగమం | 56 |
| 41 | కుహనా పరివ్రాజక వృత్తాంతం | 57 |
| 42 | మొట్టమొదటిసారిగా పీఠికాపుర వాసులచేత " దత్త దిగంబర ! దత్త దిగంబర ! శ్రీపాదవల్లభ దత్తదిగంబర ! " అనే నామస్మరణ ప్రారంభించబడి, విశ్వమంతా విఖ్యాతమవడం | 59 |
| 43 | శ్రీ అనఘాలక్ష్మి వర్ణన | 60 |

| అధ్యాయం | విషయం | పుట |
|---|---|---|
| 44 | స్వర్ణపీఠికాపుర వర్ణన | 61 |
| 45 | శ్రీ హనుమంతులవారిని భూమిమీద అవతరించమని ఆదేశించడం | 63 |
| 46 | ధనగుప్తులవారింటికి వెళ్ళడం | 65 |
| 47 | శ్రీపీఠికాపురం నుండి పంచదేవ పహాడ్‌కు విచిత్రంగా తన తల్లిదండ్రులనూ, ఆశ్రితులను రప్పించడం | 66 |
| 48 | పంచదేవ పహాడ్‌లో దర్బారు వివరణ | 67 |
| 49 | శ్రీపాదులవారు కర్మవిధ్వంసం చేసే విధానం | 68 |
| 50 | నామస్మరణ మహిమ | 69 |
| 51 | గ్రంధ పారాయణ మహిమ | 70 |
| 52 | శంకరభట్టు యోగానుభవ నిరూపణ | 71 |
| 53 | శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం పీఠికాపురాన్ని చేరే విధానం | 71 |

**అనుబంధం :**

శ్రీపాద శ్రీవల్లభ చరితామృతంలో చెప్పబడిన పౌరాణిక,ఐతిహాసిక, ఆధ్యాత్మిక విశేషాలు 73–114





Front_Pages_13Sep11_PAP.pmd 13 9/14/2011, 2:45 PM



శ్రీ మహాగణపతయే నమః

శ్రీ మహాసరస్వత్యై నమః

శ్రీ గురుభ్యోన్నమః

**ఓ విఘ్నేశ్వరా!**

సకల విఘ్నాలూ తొలగించి ఈ శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారాన్ని నిర్విఘ్నంగా కొనసాగేలా చేయమని ప్రార్థిస్తున్నాను.



**పోతల ఆదిత్య కుమారి**



Front_Pages_13Sep11_PAP.pmd 14 9/14/2011, 2:45 PM

# అధ్యాయం - 01

## చరితామృత రచయిత శంకరభట్టు, వ్యాఘ్రేశ్వరశర్మల వృత్తాంతం

శ్రీ మహాగణపతికీ, శ్రీ మహాసరస్వతికీ, తన గురుపరంపరకూ, శ్రీకృష్ణ భగవానుడికీ, సమస్త దేవీదేవతా గణాలకు ప్రణమాంజలులు సమర్పించి, శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీదత్తప్రభువు కలియుగంలో శ్రీపీఠికాపురంలో "శ్రీపాద శ్రీవల్లభుడు"గా అవతరించిన నవావతరణ వైభవాన్ని "శంకరభట్టు" అనే కర్ణాటక దేశస్థుడు వర్ణించసాగాడు.



అతడు ఉడిపి క్షేత్రాన్ని దర్శించగా శ్రీకృష్ణభగవానుడు అతడిని కన్యాకుమారి వెళ్ళమని ఆదేశిస్తాడు. కన్యాకుమారిలో కన్యకాపరమేశ్వరి కురువపురానికి శ్రీపాద శ్రీవల్లభుల దగ్గరకు పొమ్మని ఆనతి ఇస్తుంది. అతడు కురువపురానికి పోతూ దారిలో మరుత్వమలై అనే పర్వత గుహాద్వారం దగ్గర వ్యాఘ్ర (పులి) రూపంలో కావలి కాస్తున్న వ్యాఘ్రేశ్వరశర్మ అనే యోగినీ, గుహలో తపస్సు చేసుకునే వృద్ధ తపస్వినీ చూస్తాడు.



ఆత్రేయపుర నివాసి అయిన వ్యాఘ్రేశ్వరశర్మ విద్య నేర్వని కారణంగా నిరాదరణకు లోనై, ఇల్లు విడచి, హిమాలయాలకు పోయి, వ్యాఘ్ర రూపంగా తన ఆత్మను ధ్యానం చేసి పులి రూపాన్ని పొంది, కురువపురం చేరి, శ్రీపాదుల పాదాల దగ్గర ప్రాణాలు విడచి, కాంతిమయ శరీరాన్ని పొందుతాడు. మహాయోగులు తపస్సు చేసేచోట అతడు పులి రూపంలో కావలి కాస్తూ ఉంటాడు.

త్రేతాయుగంలో భరద్వాజమహర్షి సావిత్రికాఠకచయనం అనే గొప్ప యజ్ఞాన్ని శ్రీపీఠికాపురంలో చెయ్యగా, ఆ మహర్షికి ఇచ్చిన వరం ప్రకారం, క్రీ.శ. 1320లో " శ్రీపీఠికాపురం " లో శ్రీపాద శ్రీవల్లభులుగా దత్తప్రభువులు భరద్వాజగోత్రంలో అవతరించి, క్రీ.శ. 1350లో " కురువపురం " లో గుప్తం అయ్యేవరకు ఏ రూపంలో ఉన్నారో, అదే రూపంలో దివ్యజ్యోతిర్లోకాలలో వారు సృష్ట్యాదినుంచీ ఉన్నారు అనీ; పరమేశ్వరి, శ్రీమహావిష్ణువు అన్నాచెల్లెలు అనీ; ధర్మశాస్త అయ్యప్ప మోహినీ, శంకరుల కుమారుడు అనీ; అంబిక కన్యకాపరమేశ్వరిగా జన్మించడం గురించీ వృద్ధ తపస్వి శంకరభట్టుకు చెప్పి, అతడిని ఆశీర్వదించి పంపుతాడు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 1 9/14/2011, 3:03 PM

# అధ్యాయం - 02

## శంకరభట్టుకు శ్రీ సిద్ధయోగీంద్ర దర్శనం

శ్రీపాదులవారి నామస్మరణతో శంకరభట్టు ప్రయాణం సాగిస్తూ పాండ్యదేశంలోని



కదంబవనంలో పూర్వం దేవేంద్రుడు ప్రతిష్ఠించిన శివలింగాన్ని దర్శించి శ్రీ సిద్ధేంద్రయోగి ఆశ్రమాన్ని చేరి, ఆ యోగి ఆజ్ఞ ప్రకారం మరొకసారి ఆ ఆలయాన్ని దర్శించడానికి పోతే, అక్కడ మధురానగరం, మీనాక్షి సుందరేశ్వరుల ఆలయం ఉన్నవి కానీ



పూర్వం తను దర్శించిన ఆలయం కనపడలేదు.

దేవేంద్రుడు ప్రతిష్ఠించిన శివలింగాన్ని చూసిన ధనుంజయుడు అనే వ్యాపారి, ఆ విషయాన్ని పాండ్యరాజైన కులశేఖర పాండ్యుడికి తెలియచేస్తే, ఆ రాజు దానిని మధురానగరంగా అభివృద్ధి చేశాడనీ... ధనుంజయుడు ఆ పుణ్యఫలంచేత బృహత్‌శిలానగరం (పెనుగొండ)కు రాజైన కుసుమశ్రేష్ఠిగా జన్మించి, జగన్మాతను



వాసవిగానూ, నందీశ్వరుడిఅంశతో విరూపాక్షుడినీ బిడ్డలుగా పొందాడనీ... దత్తప్రభువులు తమ అంశను కూడా విరూపాక్షుడిలో నిక్షిప్తపరిచారు అనీ... శ్రీపాదుల ఆదేశానుసారం కాలాన్ని వెనక్కి త్రిప్పి, వెనకటి ఆలయం అతనికి చూపించబడిందని శ్రీ సిద్ధేంద్రులవారు శంకరభట్టుకు చెప్పారు.

మర్నాడు ప్రయాణంలో మార్గంలోని ఒక పల్లెలో చాలా కాకులు శంకరభట్టును పొడిచి అతని శరీరాన్ని రక్తసిక్తం చేస్తాయి. తరువాత అనేక పాములు అతనిని కాటువేసి శరీరాన్ని విషపూరితం చేస్తాయి. మృత్యుముఖంలో ఉన్న అతనిని కొందరు రజకులు



Sripada_Bk_13Sep11_PAP.pmd 2 9/14/2011, 3:03 PM

గాడిద మీద వల్లభదాసు అనే చర్మకార వైద్యుడి ఇంటికి చేర్చగా, వైద్యంతో అతడు బాగుపడతాడు.

గతజన్మలలో శ్రీపాదులవారిని దుర్భాషలాడిన పీఠికాపుర వేదపండితులే కాకులుగానూ, మంత్రసాధనలతో ఎందరినో చంపిన పాపం వల్ల పాములుగా పుట్టిన శంకరభట్టు పితృదేవతలూ, అతని పవిత్ర రక్తాన్ని త్రాగి సద్గతిని పొందారనీ... చిన్నప్పుడు శంకరభట్టు **"శుక్లాంబర ధరం..."** అనే విష్ణుమూర్తి ధ్యానశ్లోకానికి... గాడిదను ధ్యానిస్తున్నట్టు తప్పుడు అర్థం చెప్పినందుకు గాను... శంకరభట్టు గాడిదను ఎక్కి రావలసి వచ్చిందనీ వల్లభదాసు వివరించాడు.

అక్కడి నుంచి శంకరభట్టు విచిత్రపురాన్ని చేరుతాడు. అక్కడి రాజు గతజన్మలో బీద బ్రాహ్మణుడై వుండి కూడా విరివిగా తోటకూరను దానం చేసి, ఆ దాన ఫలితంగా ఈ జన్మలో రాజుగా జన్మించి, ఇప్పుడు మరింత ఎక్కువగా తోటకూరను బ్రాహ్మణులకు దానం చేస్తూ " అంతకు ఇంత అయితే ఇంతకు ఎంత? " అని వారిని ప్రశ్నించేవాడు. సరిగ్గా జవాబు చెప్పలేని బ్రాహ్మణులను గాడిదలపై ఊరేగించేవాడు. దీనికి కారణం బ్రాహ్మణులు లోపభూయిష్టమైన యజ్ఞం చేయడంవల్ల తనకు మూగ కుమారుడు జన్మించాడని ఆ రాజు భావించడమే. శంకరభట్టును కూడా అలాగే ప్రశ్నిస్తే, అతడు " ఇంతకు ఇంతే " అని జవాబు చెప్పగానే రాజు సంతృప్తి చెందుతాడు.

తరువాత శంకరభట్టుకు మూగభాషలో పరీక్ష జరపడానికి రాజ గురువు కొన్ని సైగలు చెయ్యగా, వాటిని ఒక రకంగా అర్థం చేసుకొని ఇతడు సైగలతో జవాబు ఇవ్వగా, వాటికి గొప్ప అర్థాలు ఆపాదించబడి అందరూ మెచ్చుకుంటారు.

చివరగా చమకంలోని పనసలను వ్యాఖ్యానించమంటే, అతని ప్రమేయం లేకుండానే శ్రీపాదులవారి దయవలన, కాణాద మహర్షి యొక్క కణ సిద్ధాంతాన్ని అనుసరించి అతడు చేసిన వ్యాఖ్య అందరినీ ఎంతగానో అలరిస్తుంది. ఈ విధంగా శ్రీపాదులవారి కృపవలన విచిత్రపురంలో ఏర్పడిన విచిత్ర పరిస్థితుల నుంచి శంకరభట్టు బైటపడి శ్రీపాదులవారి నామస్మరణ చేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 3 9/14/2011, 3:03 PM

# అధ్యాయం - 03

## శంకరభట్టుకు పళనిస్వామి దర్శనం, మాధవుడికి కురువపుర సందర్శనం

దారిలో ఒక ఇంటిలో శంకరభట్టు భిక్షను యాచిస్తాడు. గయ్యాళి అయిన ఆ ఇంటి యజమానురాలు కసురుకొని, యజమాని నెత్తిమీద కుండలను పగలగొట్టి, యాచన చేసి వాటి ఖరీదు తెమ్మని భర్తను పంపిస్తుంది. అతడు, శంకరభట్టు యాచన చేస్తూండగా, మూగవాడైన రాకుమారుడికి శ్రీపాదులవారి మహిమతో మాటలు వచ్చినందువల్ల శంకరభట్టును విచిత్రపురపురాజు తిరిగి పిలిపించి, స్వర్ణంతో సత్కరిస్తే, దానిని అతడు ఆ గృహ యజమానికి ఇస్తాడు.

మళయాళ దేశంలో స్థిరపడిన నంబూరుకు చెందిన వేదపండితులను నంబూద్రి బ్రాహ్మణులు అంటారు. విచిత్రపురంలోని దత్తభక్తుడైన మాధవనంబూద్రి అనేవాడు శంకరభట్టుతో కలసి ప్రయాణిస్తూ, ఇద్దరూ చిదంబరం దగ్గరలో ఉన్న పళనిస్వామిని దర్శిస్తారు. పళనిస్వామివారు చతుష్పాద గాయత్రి మంత్రాన్నీ, కాణాదమహర్షి యొక్క కణ సిద్ధాంతాన్నీ, **"దోచౌపాతీ దేవ్ లక్ష్మి "** అని శ్రీపాదులవారు అనే వాక్య వివరణనూ, " బ్రహ్మకమలాల " స్వరూపాన్నీ సవిస్తరంగా వాళ్ళకు వివరిస్తారు.


అప్పటికి పళనిస్వామివారి వయస్సు 300 సంవత్సరాలు. ఇంకొక క్రొత్త శరీరంలో మరొక 300 సంవత్సరాలు జీవించాలని శ్రీపాదులవారి ఆజ్ఞ. పళనిస్వామివారు పది రోజులపాటు తపస్సమాధిలో ఉన్న సమయంలోనే మాధవుడూ, 18 సంవత్సరాల యువకుడూ పాముకాటు వల్ల మరణించితే వాళ్ళను ఖననం చేస్తారు. పళనిస్వామి తపస్సమాధి నుండి చైతన్యస్థులైన (బైటకు వచ్చిన) తరువాత మాధవుని విషయాన్ని తెలుసుకొని, అతని శవాన్ని బైటకు తీయించి, అతనిని కరిచిన పాముతోనే విషాన్ని తీయించి, వానిని పునర్జీవితుడిని చేస్తారు.

మాధవుడు తాను మరణించిన తరువాత సూక్ష్మశరీరంతో కురువపురం పోయి, శ్రీపాదులవారిని దర్శించి... పాతాళలోకానికి పోయి, అక్కడ భవిష్యత్తులో




Sripada_Bk_13Sep11_PAP.pmd 4 9/14/2011, 3:03 PM

జ్యోతిరామలింగస్వామిగానూ, సదాశివబ్రహ్మేంద్ర పేరుతోనూ అవతరించబోయే కాలనాగు ఋషీశ్వరులను దర్శిస్తాడు. కౌరవ పాండవ వంశాలకు మూల




పురుషుడైన కురు మహారాజుకు జ్ఞానోపదేశం చేసిన పవిత్రస్థలమే కురువపురమని తెలుసుకుంటాడు.



## అధ్యాయం - 04

## శ్రీ పళనిస్వామికి కురువపురంలో వాసవాంబిక దర్శనం

25-05-1336, శుక్రవారంనాడు శ్రీ పళనిస్వామి, శంకరభట్టు, మాధవుడు ధ్యానం చేస్తారు.

### శ్రీ పళనిస్వామి ధ్యానానుభవాలు :-

కురువపురంలో ఉంటున్న శివశర్మ, అంబిక దంపతుల కుమారుడు మందబుద్ధి అయినందువల్ల, దిగులుతో శివశర్మ శ్రీపాదులవారి శరణుకోరి దేహాన్ని త్యజించడం... ఆత్మహత్య చేసుకోబోయే తల్లీ కొడుకులను శ్రీపాదులవారు వారించి, కుమారుడిని యోగ్యుడుగా చేయడం... అంబికకు జీవితాంతం శివపూజ చేయమనీ, మరుజన్మలో తామే ఆమెకు నృసింహ సరస్వతిగా జన్మిస్తామని వరమివ్వడాన్నీ... " జాన్ " అనే జర్మనీ దేశస్థుడు శ్రీపాదులవారి దర్శనానికి రావడాన్నీ పళనిస్వామివారు తమ ధ్యానంలో దర్శిస్తారు.

శ్రీపాదులవారు పళనిస్వామికి ధృవుడే క్రీస్తుగా జన్మించాడని తెలుపుతూ... తండ్రి అంకపీఠాన్ని (ఒడిని) ఎక్కాలని తపస్సు చేసిన ధృవుడికి, దైవం యొక్క అంకపీఠం లభించడం వల్ల దైవాన్నే తన తండ్రిగా భావించాడనీ... యహోవా అన్నది తన పరబ్రహ్మ స్వరూపమనీ... తండ్రి, తనయుడు, పవిత్రాత్మ అనే మూడు రూపాలూ తనవేననీ చెప్పారు. ఇంకా వారు లోకంలోని ధర్మాలన్నీ దత్తధర్మంలోని అంతర్భాగాలే అనీ... దైవమే అల్లా అనీ... ముఖ్యేశ్వరుడి



Sripada_Bk_13Sep11_PAP.pmd 5 9/14/2011, 3:03 PM

భక్తుడైన మహామతి అనేవాడు అల్లాను తన ప్రతిబింబంగానే దర్శించాడనీ... తమ వామభాగం త్రిశక్తి స్వరూపమైన అనఘాలక్ష్మి అనీ... కుడి భాగం త్రిమూర్తి స్వరూపమైనదనీ ... సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాలు తమలో నిరంతరాయంగా జరుగుతూంటాయి అనీ... మాతా, పితా, గురు స్వరూపాలు తామేననీ పళనిస్వామికి అతని యొక్క ధ్యానంలోనే బోధిస్తారు.



శ్రీపాదులవారు తమ యోగాగ్నిని ప్రజ్వరింపచేసి శ్రీ వాసవీ కన్యక, ఆమె తల్లితండ్రులు, సోదరుడు, అగ్ని ప్రవేశం చేసిన 102 గోత్రాల దంపతులను పళనిస్వామికి చూపించారు. వారు వాసవాంబికతో తాము 30 సంవత్సరాల వయస్సు తరువాత ఈ శరీరాన్ని వదిలి " నృసింహసరస్వతి " నామంతో 80 సంవత్సరాలు ఉండి... 300 సంవత్సరాలు కదళీవనంలో తపస్సుచేసి... ప్రజ్ఞాపురంలో " స్వామిసమర్థ " పేరుతో అవతారాన్ని చాలిస్తానని చెప్పడాన్ని కూడా పళనిస్వామి తన ధ్యానంలో దర్శిస్తారు.

## శంకరభట్టు ధ్యానానుభవం :-

ఆ రోజున తన ధ్యానంలో శంకరభట్టు భవిష్యత్తులో శ్రీపాద శ్రీవల్లభులు ధరించబోయే ముస్లిం సాధువు రూపాన్నీ, ధీశిలానగరం (షిర్డీ) లో వేపచెట్టు క్రింద గుహలో శ్రీపాదులవారు యోగాగ్నితో ప్రజ్వలింపచేసిన నాలుగు నందా దీపాలనూ దర్శించాడు.

శ్రీపాదులవారు అక్కడ 12 సంవత్సరాలు గుప్తరూపంలో తపస్సు చేసి, హిందూ, ముస్లిం గురువుల ద్వారా పెద్దవాడైన 16 సంవత్సరాల సన్యాసి కి తన తపః ఫలాన్ని ధారపోస్తారనీ... అతడిని జగన్మాత మూడు రోజులపాటు తన దగ్గరకు పిలిపించుకొని, గదాధరుడి ఆశ్రితుల భారాన్ని అప్పగిస్తుందనీ... 3 రోజుల తరువాత అతడు తిరిగి తన



Sripada_Bk_13Sep11_PAP.pmd 6 9/14/2011, 3:03 PM



శరీరంలోకి వస్తాడనీ... భవిష్యత్తులో జరగబోయే విషయాలను శ్రీపళనిస్వామి శంకరభట్టుకు వివరిస్తారు.

శంకరభట్టు తనకు తన ప్రయాణంలో ఎదురవుతున్న చిత్రవిచిత్రాలైన అనుభవాలను గ్రంథస్థం చేయాలని అనుకుంటాడు. భవిష్యత్తులో భక్తులకు ఉపయోగపడడం కోసం శ్రీపాదులవారి చరిత్రను వ్రాయమని పళనిస్వామి అతనిని ఆశీర్వదిస్తారు.

## మాధవనంబూద్రి ధ్యానానుభవాలు :-

శ్రీపాదులవారి మేనమామల వంశంలోని వేద పండితుడు ఒకరు ఒక బ్రాహ్మణ సన్యాసితో – తాను ఇచ్చిన ఆ శ్రీఫలాన్ని (కొబ్బరికాయను) ఆ సన్యాసి ధీశిలా నగరంలోని యవన ఫకీరుకు (సాయిబాబాకు) చేర్చలేరనీ... శ్రీపాదులవారి పాదుకలను వారు పీఠికాపురంలో ప్రతిష్టించలేరనీ... శ్రీపాద శ్రీవల్లభ చరితామృతంలోని ఒక అక్షరాన్ని కూడా మార్చే స్వతంత్రం ఎవ్వరికీ లేదనీ అనడాన్ని మాధవనంబూద్రి తన ధ్యానంలో చూస్తాడు.

ఆజన్మ అహంకారం కలిగిన ఆ బ్రాహ్మణ సన్యాసి... శ్రీపాదుల మేనమామల వంశంలోని వేద పండితుడి వైశ్య స్నేహితుడి నుండి భిక్షను నిరాకరించడం చేత... శ్రీపాద శ్రీవల్లభ చరితామృతాన్ని శంకించడం చేత... అతని నిజాయితీనే పీఠికాపురవాసులు శంకించేటట్టు చేసి, ఆ బ్రాహ్మణ సన్యాసి అవమానంతో పీఠికాపురం నుండి నిష్క్రమించేటట్టు శ్రీపాద శ్రీవల్లభులు చేస్తారని... భవిష్యత్తులో జరుగబోయే విషయాలను శ్రీ పళనిస్వామి మాధవుడితో చెప్తారు.

ఇంకా మాధవుడు తాను సూక్ష్మశరీరంతో పీఠికాపురంలోని ఒక ఇంటిలో ధ్యానం చేసానని చెప్పగా, భవిష్యత్తులో ఆ ప్రదేశంలోనే శ్రీపాద శ్రీవల్లభుల పాదుకలు ప్రతిష్టించబడతాయని శ్రీ పళనిస్వామి చెపుతారు. తరువాత శ్రీ పళనిస్వామి పాతిపెట్టబడిన

నవయువకుడి శవాన్ని బైటకు తీయించి, ఆ శరీరంలో తాము ప్రవేశిస్తారు. వ్యాఘ్ర రూపంలో వ్యాఘ్రేశ్వరశర్మ వచ్చి వారి వృద్ధ శరీరాన్ని నదిలో పారవేస్తాడు. శ్రీ పళనిస్వామి ఆదేశానుసారం మాధవనంబూద్రి విచిత్రపురానికీ, శంకరభట్టు తిరుపతికీ ప్రయాణమౌతారు.

## అధ్యాయం - 05

## శంకరభట్టు తిరుపతి చేరడం, కాణిపాకంలో తిరుమలదాసును సందర్శించడం

**శం**కరభట్టు తిరుమలకు చేరి, శ్రీ వేంకటేశ్వరుని దర్శించి, ధ్యానంలో ఆయనను బాలాత్రిపురసుందరిగా, పరమేశ్వరుడిగా, మహావిష్ణువుగా, శ్రీపాద శ్రీవల్లభ బాలయతిగానూ దర్శిస్తాడు. శనీశ్వరుడు శ్రీపాదులతో శంకరభట్టుకు ఏలినాటి శని ప్రారంభం కాబోతున్నదని చెప్పడాన్ని కూడా చూస్తాడు.



శంకరభట్టును తిరుపతి వీధులలో 20 సంవత్సరాల క్రితం ఇంటి నుంచి వెళ్ళిపోయిన సుబ్బయ్య అనే క్షురకుడిగా భావించి, అతని ఇంటికి తీసుకుపోయి, అతని భార్యను ఏలుకోమని నిర్బంధిస్తారు. సుబ్బయ్యను కన్నడ బ్రాహ్మణుడు దెయ్యమై ఆవహించాడని భావించి భూతవైద్యం చేయిస్తూ హింసిస్తారు. శంకరభట్టు శ్రీపాదులవారినే శరణు వేడుతాడు. ఇంతలో రమల శాస్త్రాన్ని చెప్పే మాలజంగం నాడీ గ్రంధాలను చూసి... పూర్వజన్మలో శంకరభట్టు, సుబ్బయ్య వ్యసనపరులైన మిత్రులుగా ఉండి ... సుబ్బయ్య భార్యను పణంగా జూదం ఆడారనీ ... మరునాడు సుబ్బయ్య వస్తాడనీ... జోస్యం చెప్పగా... అలాగే జరిగింది. శ్రీపాద శ్రీవల్లభుల అనుగ్రహంతో శంకరభట్టుకు పట్టిన ఏలినాటి శని ఏడున్నర (7 1/2) రోజులలో తొలగిపోయింది.







Sripada_Bk_13Sep11_PAP.pmd 8 9/14/2011, 3:03 PM

శంకరభట్టు అక్కడ నుండి ప్రయాణమై కాణిపాకంలో వరసిద్ధి వినాయకుడిని దర్శించి, తిరుమలదాసు అనే 70 సంవత్సరాల రజకుడి ఇంటికి చేరతాడు. పూర్వ జన్మలో గొప్ప వేదపండితుడైన అతడు... అవసాన సమయంలో మలిన వస్త్రంపై దృష్టిని నిలిపినందుకు... గర్తపురీ (గుంటూరు) మండలంలోని మాల్యాద్రిపురం (మల్లాది) గ్రామంలో చాకలి జన్మను పొందుతాడు. ఆ గ్రామంలోని మల్లాది బాపన్నావధానులు, మల్లాది శ్రీధరావధానులు అయినవిల్లి గ్రామంలో స్వర్ణగణపతి మహాయజ్ఞాన్ని నిర్వహిస్తారు. ఆఖరి ఆహుతిని గణపతి తన తొండంతో స్వీకరించి, త్వరలో తాను శ్రీపాద శ్రీవల్లభుడిగా అవతరిస్తానని చెపుతాడు. ఇది నమ్మని ముగ్గురు నాస్తికులను కుంటి, గ్రుడ్డి, చెవిటి వారుగా జన్మించమని శపిస్తాడు. వాళ్ళు ముగ్గురూ కాణిపాకంలో సోదరులుగా జన్మించి, కాణి భూమిని సాగుచేసుకుంటూ, నీటికోసం తవ్వితే, స్వయంభూ వినాయక విగ్రహానికి తగిలి రక్తం వచ్చి, ఆ రక్త స్పర్శతో వాళ్ళ కుంటి, గ్రుడ్డి, చెవుడు మాయమవుతుంది. ఆ స్వయంభూ వినాయక విగ్రహ ప్రతిష్ఠకు వచ్చిన బాపన్నావధాన్లు, శ్రీధరావధాన్లతో శ్రీమహాగణపతి శ్రీశైలంలోని శివలింగంలోకి సూర్యమండలాంతర్గత తేజస్సును శక్తిపాతం చేయమని చెప్పి, శ్రీధరావధాన్లగారి ఇంటి పేరును శ్రీపాదవారుగా మారుస్తారు.





తిరుమలదాసు శ్రీపాదులవారి బాల్య లీలలను ఎన్నింటినో చూసినవాడు. వారి ఆజ్ఞానుసారమే అతని పెద్ద కుమారుడు రవిదాసు కురువపురంలో శ్రీపాదులవారిని సేవిస్తూ ఉన్నాడు. తిరుమలదాసు తన రెండవ భార్య, సంతానంతో కాణిపాకంలో కులవృత్తితో జీవిస్తూ ఉన్నాడు.



# అధ్యాయం - 06

## నరసావధానుల వృత్తాంతం



మల్లాది బాపనార్యులవారి ధర్మపత్ని, పుణ్యరూపిణి అని పేరొందిన రాజమాంబ, శ్రీధరావధానులవారి సోదరి. వీరికి వెంకావధానులు, సుమతీ మహారాణి సంతానం. వీరు మల్లాది నుండి పీఠికాపురానికి వలస వచ్చారు. అయినవిల్లి గ్రామం నుండి ఘండికోట అప్పల నరసింహరాజశర్మ అనే యువకుడు కాలాగ్నిశమన దత్తుడి ఆజ్ఞానుసారం పీఠికా పురానికి, సత్యఋషీశ్వరులని పేరొందిన మల్లాది బాపనార్యులవారి దగ్గర విద్య నేర్చుకోడానికి వస్తాడు. కుక్కుటేశ్వరుడి ఆజ్ఞ ప్రకారం సుమతీ మహారాణికీ, అప్పల నరసింహరాజు శర్మకూ వివాహం జరిగింది.



వారికి జీవులయొక్క అజ్ఞానాంధకారానికి ప్రతీకగా గ్రుడ్డి బాలుడు, భౌతిక ఆధ్యాత్మిక కుంటితనానికి ప్రతీకగా కుంటి బాలుడూ జన్మించారు. అయినవిల్లి శ్రీమహాగణపతి ప్రసాదాన్ని స్వీకరించిన తరువాత మహాపురుష జనన శుభ లక్షణాలు కనిపిస్తాయి. అప్పలరాజశర్మ, సుమతి దంపతులు పూర్వకాలంలోని విష్ణుదత్తుడు, సుశీలలుగా వారికి తెలుస్తుంది. ఒక మహాలయ అమావాస్య పితృశ్రాద్ధ దినం రోజున... సుమతీ మహారాణి బ్రాహ్మణుల భోజనానికి ముందే ఒక అవధూతకు భిక్షను ఇచ్చి... శ్రీపాద శ్రీవల్లభ రూపాన్ని దర్శించాలని వరాన్ని కోరి... ప్రత్యక్షమైన 16 సంవత్సరాల శ్రీపాద శ్రీవల్లభ బాలయతికి పాదనమస్కారం చేసి... తమకు పుత్రుడుగా జన్మించమని ప్రార్థిస్తుంది. శ్రీపాదులవారు 16 సంవత్సరాల వరకు మాత్రమే వారి బిడ్డగా ఉంటానని వరమిస్తారు.

సాంద్ర సింధు వేదంలోని లెక్కల ప్రకారం శ్రీపాదులవారు గణేశ చతుర్థినాడు ఉదయం సింహలగ్నంలో చిత్తానక్షత్రం, తులారాశిలో, మాతృ గర్భం నుండి జ్యోతి స్వరూపంగా



Sripada_Bk_13Sep11_PAP.pmd 10 9/14/2011, 3:03 PM

బయటకు వచ్చారు. పురిటి గదిలోకి వేదాలు, పురాణాలు జ్యోతి స్వరూపంగా వచ్చాయి. మూడు తలల నాగుపాము 18 రోజులపాటు వారికి పడగ పట్టేది. వారు **పసిప్రాయం నుంచీ** స్వేచ్ఛగా నడిచి వెళ్ళడం, అసాధారణ ప్రజ్ఞా పాటవాలు ప్రదర్శించడం, తమకు నచ్చిన వయసులో భక్తులకు దర్శనమివ్వడం చేసేవారు.

బంగాళదేశంలోని నవద్వీపం నుండి వచ్చిన ఆశుతోషుడు అనే పండితుడి దగ్గర ఉన్న నాడీగ్రంథాల ప్రకారం... కల్కి అవతారభూమి అయిన శంబలలో మాత్రమే మిగిలిన పైంగ్యబ్రాహ్మణ్యం, సాంద్రసింధువేదాలలో చెప్పిన లెక్కలతో గణించిన శ్రీపాదులవారి జన్మకుండలిని... వారి అవతారం గుప్తమైన కొన్ని శతాబ్దాల తర్వాత... శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం వెలుగులోకి వచ్చాక... త్రిపుర దేశంలోని అక్షయకుమారుడు అనే జైన వంశీకుడి ద్వారా... శ్రీపీఠికాపురానికి చేరుతుందని తెలిసింది. అతడికి శ్రీపాదులవారు శ్రీ భగళాంబికగా దర్శనం ఇచ్చి, కణ్వమహర్షి తపోభూమి అయిన పెనుశిలకోన (పెంచలకోన – నెల్లూరు జిల్లా) లో తపస్సు చేయమని పంపుతారు. తాము తిరిగి మహారాష్ట్రలో నృసింహసరస్వతిగా అవతరించినప్పుడు తమ ముఖ్య శిష్యులలో ఒకడుగా అతడు ఉంటాడని అనుగ్రహిస్తారు.

నరసావధానులు అనే పండితుడు భగళాముఖీ ఉపాసకుడు. అతడు శ్రీపాదుల వారి, వారి తండ్రిగారి, తాతగారి మీద ఈర్ష్య కలిగి, వారిని అవమానించాలని ప్రయత్నిస్తూ ఉండేవాడు. వాని ఇంటిలోని తోటకూర అడగడానికి శ్రీపాదులవారితో కలిసి బాపనావధాన్లుగారు వెళ్ళగా, శ్రీపాదులు నరసావధానులుగారికి నమస్కరించగానే అతని పిలక ఊడి, అతని పుణ్య శరీరం అతనిని విడచిపోయింది. పాపశరీరంతో మిగిలిన నరసావధానులు క్షుద్రోపాసకుడనీ, స్వయంభూదత్తుడి విగ్రహాన్ని మాయం చేశాడనీ అపవాదు వచ్చి, ఆరోగ్యం క్షీణించి మరణిస్తాడు. కానీ శ్రీపాదులవారి దయవలన అతడు తిరిగి బ్రతికి, తన ఇంటిలోని గొడ్డు గేదె తన తల్లి అనీ... ముసలి ఎద్దు తన తండ్రి అనీ... వారు తన తాతను, నాయనమ్మను ముసలితనంలో సరిగ్గా చూడనందుకు ఈ విధమైన హీన జన్మలను పొంది, తనకు ఊడిగం చేశారనీ... తన తల్లి గొడ్డు ఆవుగా మరుసటి జన్మలో శ్రీపాదులవారికి నృసింహ సరస్వతి అవతారంలో పాలను ఇస్తుందనీ... తనపై తాంత్రిక ప్రయోగం చేసినవాడు బ్రహ్మరాక్షసుడిగా మారి, నృసింహసరస్వతుల అనుగ్రహంతో రాక్షసరూపం నుండి విముక్తి పొందుతాడనీ ... వారే తన ఇంటిలోని తోటకూర వంటకాన్ని



Sripada_Bk_13Sep11_PAP.pmd 11 9/14/2011, 3:03 PM

తిని, బంగారు నాణేల బిందెను తనకు ప్రసాదిస్తారనీ భవిష్యత్తులో జరగబోయే అనేక విషయాలు తెలుసుకుంటాడు.

శ్రీపాదులవారి ప్రథమ జన్మదినంనాడు బాపన్నావధానులుగారు వారి పాదాలలోని శుభ చిహ్నాలను దర్శించి సిద్ధమంగళ స్తోత్రంతో స్తుతించారు అని తిరుమలదాసు శంకరభట్టుకు తెలిపాడు.

## అధ్యాయం - 07

## ఖగోళాల వర్ణన

శ్రీపాదులవారికి శంకరభట్టుపై గల అపూర్వమైన అనుగ్రహం వల్లనే వారి దివ్యచరిత్రను గ్రంధస్థం చేసే మహాభాగ్యం అతనికి లభించిందని తిరుమలదాసు చెపుతాడు.

**ఏడాది వయస్సు** ఉన్న శ్రీపాదులవారు ఒకనాడు నరసావధానుల పూజా గృహంలో దర్శనమిచ్చి ఋషుల, నదుల మూలాలను శంకించకూడదనీ... సంకల్ప రహిత సత్యజ్ఞానానందం అవధూతదని, సంకల్ప సహిత సత్యజ్ఞానానంద స్వరూపం తమదీ అన్న దత్తతత్త్వాన్ని చెప్పి, ఇంకా ద్వైత అద్వైతాలు... సృష్టి పరిణామక్రమంలో ఖనిజ, వృక్ష, జంతు, మానవ జన్మలు... భువర్, సువర్, మహర్, జన, తపో, సత్య లోకాలు అనే స్వర్గలోకాల వివరాలు... అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళాలు అనే పాతాళ లోకాల వివరాలు... భూగోళం, మహాభూమి కలసి భూలోకం అనీ... వాటిలో ఉన్న సముద్రాలు, ఖండాలు, పర్వతాలు మొదలైన వాటి వివరాలు, వరహావతారం, నరసింహావతారాలు భూగోళంలో పట్టేవికావనీ... అవి మహాభూమిలో వచ్చిన అవతారాలు అనీ వివరించగా విన్న నరసావధానులు, అతని భార్య వెక్కి వెక్కి ఏడుస్తారు. వారితో " దిగంబరా! దిగంబరా ! శ్రీపాదవల్లభ దిగంబరా ! నరసింహ సరస్వతి దిగంబరా ! " అని దత్తసంకీర్తన చేస్తూ వుండమని శ్రీపాదులు అదృశ్యులయ్యారని తిరుమలదాసు చెపుతాడు.





Sripada_Bk_13Sep11_PAP.pmd 12 9/14/2011, 3:03 PM

## అధ్యాయం - 08

## దత్తావతారాల వర్ణన

ఆ మరునాడు తిరుమలదాసు శంకరభట్టుకు దత్తాత్రేయుడి షోడశ అవతారాలను... బ్రహ్మజ్ఞానం కొరకు తపించేవారు ఎవరైనా బ్రాహ్మణులేనని బ్రాహ్మణ లక్షణాలనూ... ఆహారం, మనస్సు ద్వారా కొత్త జీవ కణాల సృష్టి వివరణ... పంచకన్యల, కర్మచక్రం యొక్క వివరణ... క్రియా యోగం మొదలైన విషయాలను వివరించాడు. ఆ తరువాత స్వయంభూదత్తుడి విగ్రహం ఏలా నదిలో దొరికితే, దానిని అప్పలరాజుశర్మ, సుమతీ మహారాణి పునః ప్రతిష్ఠ చేశారని చెప్పాడు. శ్రీపాదులవారికి **2వ సంవత్సరం** నడుస్తున్న ఆ సమయంలో అక్కడకు వచ్చిన... తిట్లు, శాపనార్థాల ద్వారా ఆశీస్సులను ఇచ్చే ఉన్మత్త సిద్ధుడే... వాజపేయుల మాధవాచార్యుడనీ... అతడే భవిష్యత్తులో విద్యారణ్య మహర్షిగా హిందూ సామ్రాజ్య స్థాపన చేసే హరిహర బుక్కరాయలను నడిపిస్తాడనీ... ఆ తరువాత అతనే తిరిగి కృష్ణసరస్వతిగా జన్మించి తమ తరువాతి అవతారమైన నరసింహ సరస్వతికి సన్యాస దీక్షను ఇస్తాడనీ... అతడే మళ్ళీ ఇంకొక జన్మలో తన సోదరుడైన వాజపేయుల సాయనాచార్యుల వంశంలో... గోవింద దీక్షితులుగా జన్మించి, తంజావూరు మహామంత్రి పదవి నిర్వహిస్తాడనీ... శ్రీపాదులవారు వెల్లడించారు అని కూడా తిరుమలదాసు శంకరభట్టుకు తెలిపాడు.




## అధ్యాయం - 09

## కర్మఫల మీమాంస


గురువారం శంకరభట్టు, తిరుమలదాసులకు శ్రీపాద శ్రీవల్లభులు దర్శనమిచ్చారు. ప్రసాదంగా ఉంచిన శనగలు లోహంగా మార్చి శంకరభట్టు మనస్సులోని అనుమానాన్ని తొలగించి, అతనికి ఉన్న గురు గ్రహ దోషాన్ని పోగొట్టారనీ... అతడు కురువపురానికి

బయలుదేరడానికి శ్రీపాదుల అనుజ్ఞ అయిందనీ తిరుమలదాసు తెలిపాడు. శనగలు "శ్రీపాద రాజం శరణం ప్రపద్యే" అనే ఆకారంలో నిలిచాయి. దానిపైన భవిష్యత్తులో మనుషులు వ్రాసుకోవడానికి ఉపయోగపడే తెల్లటి, పలుచటి, దీర్ఘ చతురస్రాకార కాగితం మీద "**శ్రీకృష్ణ నిర్యాణం క్రీస్తు పూర్వం 3102వ సంవత్సరం ఫిబ్రవరి 18వ తేదీ రాత్రి 2 గంటల 27 నిముషాల 30 సెకండ్లు. ఇది ప్రమాదినామ సంవత్సర, చైత్ర శుద్ధ పాడ్యమి, శుక్రవారం, అశ్వనీ నక్షత్రం. శ్రీకృష్ణ నిర్యాణం అనంతరం కలి ప్రవేశించింది**" అని వ్రాయబడింది.

శ్రీపాదులవారికి **రెండు సంవత్సరాల** వయస్సులో వారి మేనమామ శ్రీధరావధాన్లు "**దత్త దిగంబర, దత్త దిగంబర, దత్త దిగంబర అవధూతా !**" అని భజన చేస్తూ ఉండగా, తిరుమలదాసు "**శ్రీపాద వల్లభ దత్త దిగంబర**" అంటాడు. శ్రీపాదులవారు "**నృసింహ సరస్వతి దత్త దిగంబరా**" అని తమ తరువాతి నృసింహ సరస్వతి అవతారాన్ని గురించి తెలియపరిచి... మరుసటి జన్మలో తిరుమలదాసు మరాఠ దేశంలో గాడ్గే మహరాజ్‌గా పుట్టి, సాయిబాబా రూపంలో ఉన్న తన అనుగ్రహాన్ని పొందుతాడని వరమిస్తారు. శ్రీపాదులవారు కర్మ ఫలాన్ని జాగ్రదావస్థలోనే కాకుండా స్వప్నావస్థలోనూ, మానసిక క్షోభను అనుభవింపచేసి కూడా పోగొడతారని తిరుమలదాసు పాపయ్యశాస్త్రి ఉదంతాన్ని తెలిపాడు.




హిమాలయాలలోని కైవల్యశృంగంలో ఉండే శ్రీవిశ్వేశ్వర ప్రభువులవారి శిష్యుడు, శతోపథ ప్రాంతంలో ఉండే సచ్చిదానంద అవధూత అనే అవధూత పీఠికాపురానికి వచ్చి, శ్రీపాదులవారే దత్తులని పంచభూతాలతో సాక్ష్యం ఇప్పించి... వారి తల్లిదండ్రులే పురాణ కాలంలోని విష్ణుశర్మ, సుశీల దంపతులు అనీ... కృతయుగంలోని లాభాద మహర్షి నందుడిగా, భాస్కరాచార్యులుగా, ఇప్పుడు బాపన్నావధానులుగా జన్మించారనీ చెప్పి... భవిష్యత్తులో నరసింహవర్మ ఛత్రపతి శివాజీగా జన్మించినప్పుడు, శ్రీపాదులవారి పెద్దన్నగారైన శ్రీధరరాజు శర్మ సజ్జనగడలో సమర్థరాముడుగా జన్మించి శివాజీకి గురువు అవుతాడనీ... చిన్నన్నగారైన





Sripada_Bk_13Sep11_PAP.pmd 14 9/14/2011, 3:03 PM



రామరాజు శర్మ శ్రీధరావధూతగా జన్మిస్తాడనీ... వెంకటప్పయ్య శ్రేష్టిగారు మరాఠ వైశ్య కుటుంబంలో జన్మించి నరసింహ సరస్వతి అవతారాన్ని కూడా దర్శిస్తారనీ... భవిష్యత్తులో జరగబోయే కొన్ని సంగతులు చెప్పారని తిరుమలదాసు శంకరభట్టుకు చెప్పి, అతనికి కురువపురం పోవడానికి అనుమతి ఇస్తాడు.

## అధ్యాయం - 10

## నరసింహమూర్తుల వర్ణన

**కు**రువపురానికి పోతూ శంకరభట్టు దారిలో సుబ్బయ్యశ్రేష్ఠి అనే పీఠికాపుర వైశ్యుడిని కలుస్తాడు. అతడు వ్యాపారం చేస్తూ బిల్వమంగళుడు అనేవాడితో కలసి చింతామణి అనే వేశ్యను మరిగి వ్యసనాల పాలవుతాడు. అతడు ఒక వరహా ఖరీదు చేసే సరుకులను శ్రీపాదులవారి తండ్రిగారికి అప్పుగా ఇచ్చి, వడ్డీతో కలిపి పది వరహాలు తీర్చమనీ, లేకపోతే ఊడిగం చేయమనీ అంటే, **మూడు సంవత్సరాల** వయస్సు గల శ్రీపాదులవారు తాను సేవచేసి బాకీని తీర్చడానికి వస్తారు. ఆ సమయంలో ఒక సన్యాసి ఒక వరహా ఖరీదు చేసే రాగి పాత్రను 10 వరహాలకు కొనుగోలు చేసి, దానిని శ్రీపాదులవారి చేతి మీదుగా గ్రహించి ఆనందంగా వెళ్ళి పోతాడు. ఒక వరహా రాగి పాత్రను 10 వరహాలకు అమ్మినందుకు గాను సుబ్బయ్యశ్రేష్ఠి శ్రీపాదులవారిని బంధవిముక్తుడిని చేస్తాడు.

శ్రీపాదులవారు సుబ్బయ్యశ్రేష్ఠి, రాగి పాత్రను కొన్న సన్యాసి పూర్వ జన్మలో దత్తపూజారీ, కంసాలీ అనీ... పూజారి అమ్మిన దత్తవిగ్రహాన్ని కరిగించి, కంసాలి నరసింహుడి విగ్రహం ఎదురుగా 32 రాగి పాత్రలను తయారుచేశాడనీ... నరసింహదేవుడి 32 అవతారాల అంశలు ఆ 32 రాగి పాత్రలలో ప్రవేశించాయనీ... వారి యొక్క పూర్వ జన్మ వృత్తాంతాలను చెప్పి, అక్రమంగా తమ తండ్రిగారి నుండి 10 వరహాలను వసూలు చేయాలని తలచినందుకుగాను




ఆ ధనాన్ని సుబ్బయ్యశ్రేష్ఠికి ఇప్పించి, వాని పుణ్యమంతా హరించాననీ, జంగిడీతో తిను




Sripada_Bk_13Sep11_PAP.pmd 15 9/14/2011, 3:03 PM


బండారాలను అమ్మి జీవించమనీ, తినడానికి ఏమీ దొరకని సమయంలో అతని దగ్గర ఉన్న రాగి పాత్ర నుండి నీరు, అన్నం, పప్పు, బీరకాయ తాను తిని ఎవరికైనా పెట్టడానికి తగినంత లభిస్తుందనీ చెపుతారు. శ్రీసుబ్బయ్యశ్రేష్ఠి తనకు కలిసిన శంకరభట్టుకు తన దగ్గర ఉన్న ఖాళీ రాగి పాత్ర నుంచి అన్నం, పప్పు, బీరకాయ, నీరుతో సంతృప్తికరమైన భోజనాన్ని వడ్డిస్తాడు.







శ్రీసుబ్బయ్యశ్రేష్ఠి శ్రీపాదులవారి షోడశ కళా ప్రపూర్ణ అవతారానికి సంబంధించిన ఎన్నో విషయాలను శంకరభట్టుకు చెపుతాడు. నరసింహరాజవర్మగారు కలలో 32 నరసింహమూర్తుల దర్శనాన్ని పొందినప్పుడు 30వ మూర్తిగా శ్రీపాద శ్రీవల్లభులు, 31వ మూర్తిగా శ్రీనృసింహసరస్వతి, 32వ మూర్తిగా స్వామి సమర్థులు కనిపించారనీ చెప్పి, ఇంకా దేవేంద్రుడు పంచపాండవులుగా, శచీదేవి ద్రౌపదిగా జన్మించడం... శ్రీపద్మావతీ శ్రీవెంకటేశ్వరుల జన్మ, వివాహ, అర్చారూపాల వివరాలు... పాండవుల వంశంలోని సుధన్వుడికి నాగకన్య ద్వారా జన్మించిన ఆకాశమహారాజుకు తొండమానుడు సోదరుడనీ... అగస్త్యమహర్షి



సలహామీద శ్రీనివాసుడు ఆకాశరాజు కుమారుడైన వసుధానుడికీ, తొండమానుడికీ రాజ్యాన్ని చెరిసగం పంచాడనీ... ఇంకా శ్రీకృష్ణుడు, గోపికల వృత్తాంతాలకు సంబంధించిన ఎన్నో వివరాలను సుబ్బయ్యశ్రేష్ఠి శంకరభట్టుకు చెపుతాడు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 16 9/14/2011, 3:03 PM

# అధ్యాయం - 11

## సుబ్బయ్యశ్రేష్ఠి, చింతామణి బిల్వమంగళుల వృత్తాంతం

శ్రీసుబ్బయ్యశ్రేష్ఠి శ్రీపాదులవారి కుటుంబం, ఇంకా శ్రీవిద్యాధరి, రాధ, సురేఖ అనే వారి సోదరీమణుల విషయాలను శంకరభట్టుకు చెపుతాడు. వాజపేయుల మాయణాచార్యుల వారి కుమారులైన మాధవాచార్యుల మరి సాయణాచార్యుల యొక్క భవిష్యత్ జన్మల వివరాలు... ధృవుడు క్రీస్తుగా జన్మించి, ప్రేమను పంచి, భగవంతుడి నుండి అపారమైన పితృప్రేమను పొందవలసిందిగా తన అనుయాయులకు బోధించడం... తను జన్మించడానికి ముందు అవధూతగా తమ తల్లికి దర్శనమివ్వడం... తన తరవాతి అవతారాలైన నరసింహ సరస్వతి, స్వామి సమర్థల రూపాలను తమ తాతగారికి చూపించడం... ఇంకా వారికి తమ ఇద్దరి అన్నల భవిష్య జన్మల వివరాలను తెలపడం మొదలైన విషయాలను శ్రీసుబ్బయ్యశ్రేష్ఠి శంకరభట్టుకు సవివరంగా చెపుతాడు.

నరసింహవర్మగారి భూములలో చేదు బీరకాయలు శ్రీపాదులవారి పాద స్పర్శ తరువాత రుచికరంగా మారడం... నరసింహదేవుడు, చెంచులక్ష్మి జ్యోతి స్వరూపంగా శ్రీపాదులవారిలో లీనమవడం కూడా అతడు తెలియచేస్తాడు. తరువాత బిల్వమంగళుడు, చింతామణి అక్కడికి రావడం... వారి పాప శరీరాలు అగ్నిలో భస్మం కావడం... బిల్వమంగళుడు మహర్షిగానూ, చింతామణి యోగినిగానూ మారిపోవడం... ఇంకా చిత్ర విచిత్రాలు జరిగిన ఆ భూములలో చిత్రవాడ (చిత్రాడ) గ్రామం వెలుస్తుందని శ్రీపాదులు శెలవివ్వడం కూడా సుబ్బయ్యశ్రేష్ఠి శంకరభట్టుకు చెపుతాడు.

# అధ్యాయం - 12

## కులశేఖర వృత్తాంతం

కలియుగంలో కలి అంతరదశ 5000 సంవత్సరాలకు పూర్తి అయి, కొంత సంధికాలం తరువాత సత్యయుగ అంతరదశ ప్రారంభం అవుతుందని సాంద్రసింధువేదం

చెపుతుందనీ... ఆయుర్దాయం అనేది శ్వాస ప్రశ్వాసల కాలంగా ఇవ్వబడుతుందనీ... యోగులు తక్కువగా శ్వాసించి ఎక్కువ కాలం జీవిస్తారనీ... మనిషి శరీరంలోని జీవాణువులు, ప్రాణశక్తి, మానసికశక్తి నిరంతరం పరిణామానికి లోనవుతూ ఉంటాయనీ... పాతజీవాణువులు నశించి క్రొత్తవి పుడుతూ ఉంటాయనీ శ్రీ సుబ్బయ్యశ్రేష్ఠి చెపుతాడు.

శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం వంటి గ్రంధాలు పరమేశ్వర స్వరూపం అనీ... పారాయణ చేసే భక్తుల శారీరక, మానసిక, ప్రాణ స్పందనలు శ్రీపాదులవారి మానసిక చైతన్యాన్ని చేరి, పరిశుద్ధమైనందువల్ల ఇహపర సుఖాలు కలుగుతాయనీ... పారాయణ అనంతరం 11 మంది సత్పురుషులకైనా అన్నదానం చేయాలనీ చెపుతాడు. ద్రౌపదీమాత నుంచి ఒక్కమెతుకు అన్నాన్ని తిన్న శ్రీకృష్ణపరమాత్మ, దుర్వాస మహర్షికీ అతని పదివేలమంది శిష్యులకూ కడుపు నిండా భోజనం పెట్టడం... శ్రీకృష్ణుడికి పెట్టకుండా చాటుగా తాను మాత్రమే అటుకులను తిన్న సుధాముడు, చివరకు శ్రీకృష్ణుడికి అటుకులను సమర్పించి తన దారిద్ర్యాన్ని పోగొట్టుకున్న వృత్తాంతాల ద్వారా కర్మ సూత్రాలను తెలియజేస్తాడు.

శ్రీపాద శ్రీవల్లభులు **నాలుగు సంవత్సరాల** బాలుడుగా ఉన్నప్పుడు మర్మకళా ప్రవీణుడైన కులశేఖరుడు అనే మళయాళీ మల్లయోధుడు రావడం, అతనితో పోరుకు భీముడు అనే దుర్బలుడైన అష్టవంకరుల గూనివాడిని ఎంపిక చేసి, మల్లయుద్ధంలో కులశేఖరుడి శక్తిని భీముడికి ఇచ్చి, భీముడి గూనెను సరిచేయడమే కాకుండా అతని దుర్బలత్వాన్ని కులశేఖరుడికి ఇచ్చిన వృత్తాంతం కూడా శ్రీసుబ్బయ్యశ్రేష్ఠి శంకరభట్టుకు చెపుతాడు.

## అధ్యాయం - 13

## ఆనందశర్మ వృత్తాంతం

శ్రీ సుబ్బయ్యశ్రేష్ఠి దగ్గర నుండి అనుమతి తీసుకుని శంకరభట్టు కురువపురం వైపు ప్రయాణమయ్యాడు. ఆనందశర్మ అనే సద్బ్రాహ్మణుడు మార్గంలో అతనికి ఆతిధ్యాన్ని ఇచ్చి తన వృత్తాంతాన్ని చెపుతాడు: బాల్యంలో అతని ఉపనయనం సమయంలో దత్త ప్రభువులు



Sripada_Bk_13Sep11_PAP.pmd 18 9/14/2011, 3:03 PM



అవధూతగా వచ్చి, గాయత్రీ మంత్రానుష్ఠాన విషయాలను చెప్పడమూ... బృహత్ శిలకోన (పెంచలకోన) లో నృసింహదేవుడి దర్శనానంతరం తండ్రి ధ్యానస్థుడైన సమయంలో, అడవిలోని కొండగుహలలో 101 మంది ఋషులచేత సేవించబడుతున్న కణ్వమహర్షి దర్శనాన్ని తాను పొందడాన్నీ చెపుతాడు. శ్రీపాదులవారిని **ఐదు సంవత్సరాల** వయస్సున్నప్పుడు ఆనందశర్మ తండ్రితో కలసి దర్శించినప్పుడు... వారు అతనిని, అతని ఆఖరు జన్మలో వెంకన్న అవధూతగా జన్మిస్తాడనీ... నిత్యాగ్నిహోత్రుడు అవుతాడనీ ఆశీర్వదించారు.



ఆనందశర్మ గాయత్రీమాతలో ఉదయం బ్రాహ్మీశక్తి, మధ్యాహ్నం వైష్ణవీశక్తి, సాయంత్రం శాంభవీశక్తి ఉంటాయనీ... పరాస్థాయిలో గాయత్రిగా, అపరాస్థాయిలో సావిత్రిగా అదే మహాశక్తిని పిలుస్తారనీ... ఆ మంత్రాధిష్ఠాన దేవత అయిన సవితాదేవి ఉదయం ఋగ్వేద రూపంగా, మధ్యాహ్నం యజుర్వేద రూపంలో, సాయంత్రం సామవేదరూపంగా, రాత్రి అధర్వణ వేదరూపంలోనూ ఉంటుందనీ... కోటానుకోట్ల బ్రహ్మాండాలు ప్రతిక్షణం సృష్టి, స్థితి, లయాలను చేసే సవితాశక్తిని త్రికోణాకారంలో ప్రకాశించే బ్రహ్మయోనిగా యోగులు దర్శించగలరనీ... ఇంకా గాయత్రీ మంత్ర సాధనలో మానవ శరీర గ్రంథులలో వ్యక్తమయ్యే శక్తులను గురించీ... "దోచౌపాతీ దేవ్ లక్ష్మీ" అనే శ్రీపాదులవారి వాక్య వివరణనూ... వాజపేయులవారి వంశానికీ, శ్రేష్ఠిగారికీ, వర్మగారికీ, శ్రీపాదులవారికీ గల సాన్నిహిత్యాన్నీ వివరించారు. శ్రీపాద శ్రీవల్లభ భక్తులు మండల దీక్షతో శ్రీపాదులవారిని అర్చించి, వారి దివ్య చరిత్రను పారాయణ చేస్తే సర్వాభీష్టాలు సిద్ధిస్తాయని చెపుతాడు.

శ్రేష్ఠిగారికి రాబోయే అపమృత్యువును ఆబోతుకు బదలాయించి శ్రేష్ఠిగారిని రక్షించడం... ఆబోతు యొక్క పూర్వ జన్మలో అతని కుమారుడైన జ్యోతిష్కుడితో ఆబోతుకు దహన



Sripada_Bk_13Sep11_PAP.pmd 19 9/14/2011, 3:03 PM

సంస్కారం జరిపించడం ద్వారా అతనికి ఉత్తమగతులు కల్పించడాన్ని కూడా చెప్పి... శ్రీపాదులవారు రాబోయే జన్మలలోని ఆయుష్షును తగ్గించిగానీ, కర్మను వేరొక దానికి బదలాయించిగానీ, అసాధారణ పద్ధతిలో మృత్యువును శాసించిగానీ, ప్రాణరక్షణను చేస్తారని ఆనందశర్మ శంకరభట్టుకు విశదపరుస్తాడు. తరువాత శంకరభట్టు కురువపురానికి బయలుదేరుతాడు.

## అధ్యాయం - 14

## దత్తదాసుకు అభయ ప్రదానం

**దా**రిలో ముంతకల్లు అనే గ్రామంలో చేతిలో కల్లు ముంతతో, వేగంగా వస్తూ ఒక వ్యక్తి శంకరభట్టును ఇబ్బంది పెడతాడు. అతడు తన గౌడ కులం వారిని ప్రోగు చేసి, తనను శంకరభట్టు కల్లు అడిగి, ఇప్పుడు వద్దంటున్నాడని, తనకు వాగ్దానభంగం కాకుండా చూడమని వారిని కోరుతాడు. అందరూ కలిసి శంకరభట్టుచేత బలవంతంగా కల్లు త్రాగించి ఎవరి దారిన వారు పోతారు. జరిగిన దానికి శంకరభట్టు బాధపడుతూ పోతూండగా దత్తానందస్వామి ఆశ్రమం దగ్గర వారి శిష్యులు అతనిని పిలిచి, ఆతిథ్యం ఇస్తారు. దత్తానందస్వాములవారు... శ్రీపాదులవారు అతనిచేత అమిత వాత్సల్యంతో అమృతాన్ని త్రాగించారనీ... దానిని శంకరభట్టు కల్లుగా భావించాడనీ చెపుతారు. ఇలా చేయడం ద్వారా అతని అంతరాంతరాలలో ఉన్న పూర్వజన్మలలోని కల్లు త్రాగాలన్న కోరికను పోగొట్టారనీ, అలాగే ఎన్నో విధాలుగా అతనిని అనుగ్రహిస్తున్నారనీ కూడా వారు చెపుతారు. ప్రహ్లాదుడిని రక్షించిన తరువాత ఔదుంబర వృక్షానికి (మేడిచెట్టుకు) ఇచ్చిన వరాన్ని అనుసరించి వృక్ష మూలంలో దత్తాత్రేయులవారు నివసిస్తారనీ, ప్రహ్లాదుడు కలియుగంలో రాఘవేంద్రయతిగా జన్మించి ద్వైతాన్ని ప్రచారం చేస్తాడనీ దత్తానందులవారు శంకరభట్టుకు తెలిపారు.

దత్తానందస్వామికి చిన్నప్పుడు నత్తి ఉండేది. ఒక వింత జబ్బు సోకి పది సంవత్సరాలకే 50 సంవత్సరాల వృద్ధుడిలాగా ఉండేవాడు. పీఠికాపురంలో జరుగుతున్న యజ్ఞానికి వెళ్ళి,



Sripada_Bk_13Sep11_PAP.pmd 20 9/14/2011, 3:03 PM

ఇతని జబ్బు విషయాన్ని **ఆరు సంవత్సరాల** వయసున్న శ్రీపాదులవారికి విన్నవించగా, దానికి వారు జబ్బునూ, నత్తినీ కూడా పోగొడతాననీ... కొంచెం ఆగమనీ అంటారు.

యజ్ఞానికి సమకూర్చబడిన నేతిలో కొంత దానిని, ఆ నేతిని భద్రపరుస్తున్న వృద్ధుడు కాజేసినందువల్ల, గంగమ్మ తల్లిని నెయ్యిని ఇమ్మని అప్పు పత్రం వ్రాసి, పాదగయా తీర్థానికి సమర్పించి, పాత్రలోకి నీరు సేకరిస్తే... అది నెయ్యిగా మారింది. యజ్ఞ పరిసమాప్తి అయిన తరువాత శ్రేష్ఠిగారు పాత్ర నిండుగా నేతిని పాదగయా తీర్థానికి సమర్పిస్తే... అది నీరుగా మారింది. నేతిని కాజేసిన వృద్ధుడి ఇల్లు దహనమైపోయింది. ఆ బూడిదను నీటిలో కలిపి దత్తానందస్వామికి త్రాగించగా నత్తి, వింత జబ్బు నయమయ్యాయి. దత్తానందస్వామి, వృద్ధ బ్రాహ్మణుడు పూర్వ జన్మలో కలిసి వ్యాపారం చేసి, ఒకరిపై ఒకరు హత్యా ప్రయత్నాలు చేసినందువల్ల ఈ జన్మలో ఇద్దరికీ ఇలా జరిగి, నేటికి కర్మబంధం నుంచి ఇద్దరూ విముకులయ్యారని శ్రీపాదులవారు చెప్పారు.



శ్రీపాదులవారు తమ దివ్య చరిత్రను ఎక్కడ పఠిస్తున్నా అక్కడ సూక్ష్మ రూపంలో వింటారని దత్తదాసు ఉదంతాన్ని శ్రీదత్తానందులవారు శంకరభట్టుకు చెప్పారు. శ్రీపాదులవారికి **ఏడు సంవత్సరాల** వయస్సులో వారి ఉపనయనం సమయంలో... దత్తదాసు అనే మాల దాసరి తన ఇంటిలో తన జాతి వారికి " **పూర్వయుగాలలో అనసూయామాతకూ, అత్రిమహర్షికీ కుమారుడుగా అవతరించిన ఆ పరంజ్యోతి యీనాడు కలియుగంలో శ్రీపాద శ్రీవల్లభరూపంలో మన పీఠికాపురంలో అవతరించాడు. ఆ మహాప్రభువుకు నేడు ఉపనయనం జరిగింది. ఉపనయనానంతరం దివ్యతేజో విరాజితుడై మన ప్రభువు భాసిస్తున్నాడు. దీనజనోద్ధారకుడైన ఆ ప్రభువుకు నిత్య శ్రీరస్తు నిత్య శ్రీమంగళం అగు గాక !** " అని పదే పదే 53 సార్లు చెప్పడంతో... శ్రీపాదులవారు " **విశుద్ధ అంతః కరణుడైన దత్తదాసు నా చరిత్రను వినిపిస్తున్నాడు. అతడు ఒకసారి చెప్పింది ఒక అధ్యాయంగా భావిస్తే 53 అధ్యాయాలు పూర్తి అయినట్టు భావించాలి. నా చరిత్రను 53**



Sripada_Bk_13Sep11_PAP.pmd 21 9/13/2011, 3:27 PM

**అధ్యాయాలు శ్రద్ధగా పూర్తి చేసినవాళ్ళకి యివ్వవలసిన సద్యఃఫలితాన్ని వెంటనే అతనికి యివ్వవలసి ఉంది "** అని అక్కడ ప్రత్యక్షమై... పాలు, పండ్లు స్వీకరించి, అందరికీ ప్రసాదాన్ని పంచి, ఆశీర్వదించి, ద్వాదశ అభయ వాక్యాలను పలికారని శ్రీదత్తానందులవారు శంకరభట్టుకు తెలిపారు.

## అధ్యాయం - 15

### బంగారప్ప, సుందరరామశర్మల వృత్తాంతం

**శం**కరభట్టు ప్రయాణాన్ని కొనసాగిస్తూ... దాహం వేసి ఒక బావి దగ్గరకు పోయి, బావిలో మొలిచిన చెట్టుకు తల్లక్రిందులుగా వ్రేళ్ళాడుతూ ఉన్న వ్యక్తిని చూస్తాడు. ఆ వ్యక్తి మరుక్షణంలో శంకరభట్టు ప్రక్కన నిలచి, నీటిని త్రాగగా, శంకరభట్టుకు దాహం తీరింది. అతడు బంగారప్ప అనే కంసాలి. మంత్రాలను నేర్చి, క్రూర స్వభావాన్నీ, తనకు ఇష్టం లేనివాళ్ళను చేతబడి చేసి చంపే సామర్థ్యాన్నీ పొందాడు.

బంగారప్ప దోసిళ్ళతో నీళ్ళు త్రాగి ఎదుటి మనిషిని చంపే ప్రక్రియను ఉపయోగించీ, పాముల ద్వారానూ, బాపనార్యులవారిని చంపాలని ప్రయత్నించి విఫలుడవుతాడు. శ్రీపాదుల వారి పిండి బొమ్మకు సూదులు గ్రుచ్చి మరణ ప్రక్రియను చేస్తే... అది కూడా విఫలమై, ఆ ప్రక్రియలు అన్నీ అతనికే తిరిగి జరిగి, నరక యాతనను అనుభవించి, చివరకు మనస్సులో శ్రీపాదులవారిని శరణు వేడుకోగా... వారు అనుగ్రహించి, తలక్రిందులుగా వ్రేలాడే యోగ ప్రక్రియ ద్వారా ఆనందాన్ని పొందమనీ... శంకరభట్టు యొక్క దాహాన్ని తీర్చడంతో అతని పాపాలన్నీ నిశ్శేషమవుతాయనీ చెపుతారు. ఇది జరిగేటప్పటికి శ్రీపాదులవారి వయస్సు **ఏడు లేక ఎనిమిది సంవత్సరాలు.**

బంగారప్ప మానవుడిలోని వివిధ కోశాలతో తాదాత్మ్యం చెందడం గురించీ... శిలల నుంచి మానవుడి వరకూ పరిణామ ప్రక్రియలోని వివిధ భూమికల గురించీ... దశావతారాలను గురించీ శంకరభట్టుకు వివరించాడు. ఇంకా శ్రీపాదులవారిని దర్శించడానికి తాను వెళ్ళక, గర్వంతో పిలిపించుకోవాలని చూసిన పీఠికాపుర మహారాజుకూ,



Sripada_Bk_13Sep11_PAP.pmd 22 9/13/2011, 3:27 PM

రాజపురోహితుడు సుందరరామశర్మకూ, వివిధ రకాలైన పిశాచ బాధలను అనుభవింపచేసి... చివరకు వారు శ్రీపాదులవారి గొప్పతనాన్ని గ్రహించి... శ్రీపాదులవారిని శరణు వేడుకొనేటట్టుగా చేసి... వారికి గర్వభంగం చేసిన విధానాన్ని కూడా బంగారప్ప శంకరభట్టుకు వివరించాడు.

## అధ్యాయం - 16

## శ్రీమన్నారాయణ వృత్తాంతం

**శం**కరభట్టు తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగిస్తూండగా ఒక చెరకు తోటలోని రైతు అతనికి ఆతిథ్యమిచ్చి తన కథను చెపుతాడు : అతడు మాల్యాద్రిపురానికి చెందిన మల్లాది శ్రీమన్నారాయణ అనే కమ్మ రైతు. అతని ఆర్థిక పరిస్థితులు తారుమారై బాపన్నావధానులు గారింటికి వచ్చారు. అప్పటికి శ్రీపాదులవారి వయస్సు **ఎనిమిది సంవత్సరాలు.** శ్రీపాదులవారు గుప్పెడు మినుములను అతనికి ఇచ్చి, పశ్చిమంగా వెళ్ళమనీ... అవసరం తీరిన తరువాత పారవేయమనీ చెప్పారు. అతడు ఇక్కడికి వచ్చి ఒక వృద్ధ దంపతుల ఆతిథ్యాన్ని పొందుతాడు. ఆ వృద్ధులకు వారసులు లేనందువల్ల దాయాదులు వారి ఆస్తిని కాజేయడానికి ప్రయత్నాలు చేయసాగారు. ఆ వృద్ధులు శ్రీమన్నారాయణను వారి వారసుడిగా నిర్ణయించుకుంటారు. ఆసరికి మినుములు నుండి దుర్వాసన రాగా ఇక్కడే వృద్ధ దంపతులతో కలిసి ఉండసాగారు.

దాయాదులు పంటను వక్రమార్గంలో తరలిస్తున్న సమయంలో ఒక భల్లూకం సహాయంతో శ్రీమన్నారాయణ దానిని రక్షించుకుంటాడు. భల్లూకం వీళ్ళకు రక్షణగా వీరి ఇంటిలోనే ఉండసాగింది. దాయాదులు భల్లూకం మీద తాంత్రిక ప్రయోగం జరిపారు. శ్రీపాదులవారి నామపారాయణ జరిగే సమయంలో భల్లూకం తాను పూర్వ జన్మలో వడ్డీ వ్యాపారిగా జనులను బాధించినందువల్ల భల్లూక జన్మ పొందాననీ... శ్రీపాదుల నామ పారాయణ వలన సద్గతి పొందుతున్నాననీ చెప్పి మరణించింది. ఆ భల్లూకానికి మూడు నాగుపాములు ప్రదక్షిణ చేసి శ్రీపాదులవారికి నైవేద్యం పెట్టిన పాలను త్రాగి, ఇంటి దగ్గరలో ఉన్న పుట్టలో నివసించసాగాయి.



Sripada_Bk_13Sep11_PAP.pmd 23 9/13/2011, 3:27 PM

గ్రామపెద్ద, దాయాదులు ఒక మాంత్రికుడిని పాములను హతమార్చడానికి నియమిస్తారు. అతడు పుట్ట చుట్టూ మంటలను ఏర్పాటు చేసి, మంత్రాలను చదవగానే, ఆ పాములు బయటకు వచ్చి, ఆకారంలో క్షణక్షణానికి పెద్దవి అవుతూ, అగ్ని దారి ఇవ్వగా తమ దారిన తాము పోయాయి. గ్రామపెద్ద పెద్దకుమారుడికి పాము కరవకపోయినా ఆ లక్షణాలు కలిగాయి. చిన్న కుమారుడికి అంధత్వం కలిగింది. మంత్రగాడు మరణించాడు. మాంత్రికుడి శవానికి నిప్పు అంటించిన తరువాత... అతడు చితి నుండి లేచి పెడబొబ్బలు పెడుతూ, సశరీరంతో అగ్నికి ఆహుతి అవుతూ, నరకబాధను అనుభవిస్తూ... గ్రామ పెద్ద ఇంటికి చేరాడు. అక్కడ శ్రీపాదుల నామస్మరణ జరుగుతూంటే అతడు దిగంబరంగా నృత్యం చేస్తూ ఉపశమనం పొందసాగాడు. అతడు తన తప్పులకు పశ్చాత్తాపం చెంది శ్రీపాదుల వారిని మనస్సులోనే శరణు వేడుకోగా అగ్ని చల్లారింది. గ్రామ పెద్ద కుమారులు ఆరోగ్యవంతులయ్యారు. దాయాదుల ప్రోద్బలంతో వివాదాస్పదభూమిగా నిర్ణయించిన వృద్ధుల భూమిని గ్రామపెద్ద వృద్ధ దంపతులకు చెందుతుందని తీర్పు చెప్పాడు.



మూడు పాములు నివసించిన పుట్టలో మూడు ఔదుంబర వృక్షాలు (మేడి చెట్లు) మొలిచాయి. భవిష్యత్తులో వాటి సంతతిలోదే శ్రీపాదుల జన్మస్థలంలో ఔదుంబరం అవుతుందని, ఆ వృక్షమూలంలో ధ్యానంలో ఉండిన దత్తానంద అవధూత తెలిపారు. శని ప్రదోష సమయంలో శ్రీపాదులవారికి హల్వా ప్రసాదం పెడితే భక్తులకు కొంగు బంగారం అవుతుందని కూడా దత్తానంద అవధూత తనకు చెప్పారు... అని శ్రీమన్నారాయణ శంకరభట్టుకు వివరించాడు.

## అధ్యాయం – 17

## శ్రీనామానందులవారి దర్శనం

**శం**కరభట్టు కురుంగడ్డ వైపుకు ప్రయాణం చేస్తూండగా, ఒక స్త్రీని ఇద్దరు పురుషులు తరుముతూ ఉంటే, రక్షించమని ఆమె అతని కాళ్ళమీద పడింది. శంకరభట్టు అప్రయత్నంగా



Sripada_Bk_13Sep11_PAP.pmd 24 9/13/2011, 3:27 PM

ఆమెకు అభయం ఇచ్చి, వారు ఈ స్త్రీని వధించితే కుష్ఠువ్యాధి గ్రస్థులు అవుతారని అంటాడు. వారు తాము బ్రాహ్మణులుగా జన్మించి కూడా, అన్ని దురాచారాలతో ధర్మభ్రష్ఠులైన మాట నిజమేనని ఒప్పుకుంటారు. ఆ స్త్రీ తన వివాహం ఒక నపుంసకుడితో జరిగిందనీ... భర్త, అత్త మామలు, ఆమె జీవితాన్ని నరకప్రాయం చేసి ఇంటి నుండి వెళ్ళగొడితే, దారీ తెన్నూ లేక పోతూ, ఈ ఇద్దరు దుష్టుల బారిన పడ్డాననీ తన కథను వివరించింది.



శంకరభట్టు సుశీల అనే ఆ స్త్రీతోనూ, బ్రాహ్మణ సోదరులతోనూ కలిసి, శ్రీపాద శ్రీవల్లభ నామస్మరణ చేసుకుంటూ, నామానందుడు అనే మహాత్ముడి ఆశ్రమానికి చేరుకుంటాడు. నామానందులవారి పూర్వనామం వాజపేయుల సాయనాచార్యులు. వారి తండ్రి మాయణాచార్యులు, భరద్వాజ గోత్రికులు, శ్రీవైష్ణవులు. పూర్వం అతడు సద్గురువు కోసం అన్వేషిస్తూ పీఠికాపురానికి వచ్చాడు. ఒక ఛండాలుడు అతని దగ్గర ఉన్న సొమ్మంతా గురుదక్షిణగా ఇచ్చి, సాష్టాంగపడి, తనను గురువుగా అంగీకరించకపోతే... శరీరాన్ని ముక్కలుగా చేసి, రక్తాన్ని త్రాగి, ఘోరమైన నరక బాధను అనుభవింపచేస్తానని చెప్పి... కత్తి దూసి చంపబోయాడు. గత్యంతరం లేని స్థితిలో సాయనాచార్యులవారు ఛండాలుడికి సాష్టాంగపడి, తన దగ్గర ఉన్న రొక్కమంతా గురుదక్షిణగా సమర్పిస్తారు. అప్పుడు శ్రీపాదులవారి దివ్యమంగళమూర్తి ప్రత్యక్షం అయి, ఇకనుండి నామానందుడు అనే పేరుతో ధర్మ ప్రచారం చేయమని దీవించారు. ఆ విధంగా వాజపేయుల సాయనాచార్యులు... నామానందుడు అనే సన్యాసిగా మారాడు.

నామానందులవారు శంకరభట్టుకు జీవన్ముక్తి, సాలోక్యముక్తి, సామీప్య ముక్తి, సాయుజ్యాలను వివరించి... శ్రీకృష్ణులవారు గోవర్ధనగిరిని ఎత్తడంలో ఉన్న ఆధ్యాత్మిక రహస్యాన్ని తెలిపారు. గోప గోపికలు పూర్వ జన్మలో ఋషులు, యోగ గ్రంధులు గిరులు. గ్రంధులు విభేదనమై ప్రచండమైన యోగశక్తి తాండవించి... అత్యంత యోగానందాన్ని జీవాత్మ అనుభవించాలంటే... వారు అనేక వేల జన్మలనెత్తకుండా... తాను గోవర్ధనగిరిని



Sripada_Bk_13Sep11_PAP.pmd 25 9/13/2011, 3:27 PM

ఎత్తి, తన ఆశ్రితుల గ్రంధి విభేదనంచేసి, వారిని జీవన్ముక్తులను చేసారు... అని నామానందులు వివరించారు.

శ్రీ నామానందులవారు సుశీలకు బాపనార్యులు పఠించిన సిద్ధమంగళ స్తోత్రాన్ని పఠించమని చెప్పారు. " పరమ పవిత్రమైన యీ సిద్ధమంగళ స్తోత్రాన్ని యోగ్యులు పఠిస్తారు. దీనిని పఠిస్తే... మండల దీక్షతో ఏకభుక్తం చేస్తూ, కాయకష్టంతో ఆర్జించిన ద్రవ్యాన్ని ఉపయోగించి సహస్ర సద్బ్రాహ్మణ్యానికి భోజనం పెట్టిన ఫలం లభిస్తుంది... సిద్ధపురుషుల దర్శన, స్పర్శనాలు లభిస్తాయి... మనసులో తలచిన కోరికలు నెరవేరుతాయి. మనసా, వాచా కర్మణా దత్తారాధన చేసే భక్తులు యీ స్తోత్రాన్ని పఠించితే శ్రీపాదులవారి కృపకు పాత్రులవుతారు. ఈ స్తోత్రాన్ని పఠించిన చోట సూక్ష్మవాయుమండలంలోని సిద్ధులు అదృశ్యరూపంలో సంచరిస్తూంటారు " అని చెప్పారు.

మరునాడు ఉదయమే రెండెడ్ల బండి మీద భోజన సామగ్రిని తెచ్చి దింపి, ఇంకొక బండిలో సుశీల భర్త, అత్త మామలు వస్తున్నారని చెప్పి, బండివాడు వెళ్ళిపోయాడు. శ్రీపాదులవారే ఆ రూపంలో వచ్చారని నామానందుల వారు చెప్పారు. సుశీల తన అత్తమామలు, భర్తతో కలసి తన ఇంటికి వెళ్ళిపోయింది. బ్రాహ్మణ సోదరులు, శంకరభట్టు నామానందులవారి అనుమతితో కురుంగడ్డకు ప్రయాణమయ్యారు.

## అధ్యాయం - 18

## రవిదాసు వర్ణన



**శం**కరభట్టు బ్రాహ్మణులిద్దరితో కలసి కురువపురం చేరేసరికి శ్రీపాదులవారు కృష్ణానదిలో స్నానం చేసి వస్తున్నారు. వారికి శంకరభట్టు పాద నమస్కారం చెయ్యగా... తమ కమండలంలోని పవిత్రోదకాన్ని చల్లి, వారి దివ్యహస్తాన్ని అతని తలపై ఉంచారు. అప్పుడు శంకరభట్టులోని కుండలినీ శక్తి విజృంభించి ' నేను ' అన్నది లేని అవ్యక్త ఆనందాన్ని అనుభవిస్తూ సమాధి స్థితిని పొందాడు. తిరిగి శ్రీపాదులవారు అతనిపై నీటిని చల్లగానే... మళ్ళీ మామూలు స్థితికి వచ్చాడు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 26 9/13/2011, 3:27 PM

బ్రాహ్మణ సోదరులు శ్రీపాదులవారితో తాము ముసల్మానులమని ఒప్పుకున్నారు. వారిని మ్లేచ్ఛ ధర్మం ప్రకారం జీవించమనీ... అనేక శతాబ్దాల తరువాత బడేబాబా, అబ్దుల్‌బాబాగా జన్మించి, తనయొక్క సంపూర్ణ సద్గురు అవతారమైన సాయిబాబా చేత మరాఠ దేశంలోని శిలధీ గ్రామంలో (షిర్డి) వాళ్ళు ఉద్ధరింపబడతారనీ శ్రీపాదులు సెలవిచ్చారు.



రవిదాసు కురుంగడ్డకు ఒక పండితుడిని ఎక్కించుకొని వస్తూండగా, పడవలో రంధ్రం పడి నీళ్ళు నిండసాగాయి. అయితే శ్రీపాదులవారి మహిమతో అదృశ్య హస్తం ఆ నీటిని బైటకు పారబోసి రక్షించింది. శ్రీపాదులవారు పండితుడితో... చాకలి స్త్రీని ఉంపుడుగత్తెగా చేసుకుని భార్యను బాధిస్తున్న అతనికి మరణం ఆసన్నమైందనీ, దానిని మూడు సంవత్సరాల వరకూ పొడిగించాననీ, వచ్చే జన్మలో అతడు రజక దంపతులకు సేవలు చేస్తూ జీవిస్తాడనీ, అతనిని మరణించకుండా కాపాడిన రవిదాసుకు పండితుడి పుణ్యం అంతా చెందుతుందనీ, ఫలితంగా రవిదాసు శ్రీపాదులవారిని సేవించుకుంటూ ఉంటాడనీ... తెలిపారు. రవిదాసుకు మరుజన్మలో యవనరాజుగా వైఢూర్యనగరంలో జన్మిస్తాడని శ్రీపాదులు వరమివ్వడం... రవిదాసు అక్కడికక్కడే మరణించడం... శంకరభట్టు తన ధ్యానంలో తెలుసుకుంటాడు.

ఇంతలో పీఠికాపురం నుండి వల్లభేశ్వరశర్మ అనే బ్రాహ్మణ యువకుడు వచ్చాడు. సుబ్బణ్ణశాస్త్రి అనే కన్నడ బ్రాహ్మణుడు, తన కుమార్తెకు వివాహం కుదర్చమని ఇంకొక బీద బ్రాహ్మణుడు కూడా శ్రీపాదులవారి దగ్గరకు వచ్చారు. శ్రీపాదులవారు వల్లభేశుడిని వరుడిగానూ, సుబ్బణ్ణశాస్త్రిని పురోహితుడుగానూ నిర్ణయించి, పసుపుకొమ్మును మాంగల్యం కోసం ప్రసాదించారు. రాత్రులలో దేవతలూ, శతాబ్దాల తరబడి తపస్సమాధులలో ఉన్న మహాయోగులూ, ముక్తిని కాంక్షించే రాక్షసులూ, పిశాచాలూ తమ దర్శనానికి వస్తారు కాబట్టి... తమ అనుమతి లేకుండా రాత్రులలో ఎవ్వరూ కురుంగడ్డలో ఉండకూడదని ఆజ్ఞాపించారు. ఆ రాత్రి ఏరుకు ఇవతలి ఒడ్డున వివాహం జరిగింది. శంకరభట్టు తనయొక్క ధ్యానంలో... వల్లభేశుడిని భవిష్యత్తులో దొంగలు వధించడం... శ్రీపాదులవారు అతనిని రక్షించడాన్ని... దర్శిస్తాడు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 27 9/13/2011, 3:27 PM

శ్రీపాదులవారి మొదటి గురువైన తన తండ్రిగారి పేరులోని " నరసింహ " శబ్దానికి సరస్వతిని తోడు చేసి, రెండవ గురువైన బాపనార్యులవారి రూపు రేఖలతో నృసింహ సరస్వతి అవతారం వస్తుందనీ... తాతగారి ఇంటిలోని జయగంట అనేక ఆకారాలు మారి, ఎక్కడికైనా ప్రయాణించగల శక్తి కలిగి, సాధకులను అనుగ్రహించడానికి అనేక దేశాలు తిరుగుతుందని చెప్పి, తన ప్రేమకు గుర్తుగా గంటను పీఠికాపురానికి పంపుతాననీ వారితో చెప్పారు.

## అధ్యాయం - 19

## లింగణ్ణశాస్త్రి వృత్తాంతం

**శం**కరభట్టు, వల్లభేశ్వరశర్మ దంపతులు, సుబ్బణ్ణశాస్త్రి శ్రీపాదులవారి లీలలు స్మరిస్తూ ఉండగా, వారి దూరపు బంధువు లింగణ్ణశాస్త్రి అక్కడకు వచ్చాడు. అతడు తన కథను వారికి ఈ విధంగా చెప్పాడు : అతని ఇంటిలో అకారణ కలహాలు చెలరేగి భార్యాబిడ్డలు అతని జీవితాన్ని కంటకప్రాయం చేస్తారు. ఇటువంటి విషమ పరిస్థితులలో ఒక అవధూత అతడున్న గొడ్ల చావడిలో దర్శనమిచ్చి, అతని ఇంటికి పిశాచ బాధా నివారణ చేసి, పీఠికాపురానికి తక్షణమే బయలుదేరి వెళ్ళవలసిందని చెపుతారు.

లింగణ్ణశాస్త్రి వేదంలోని ఋచలను వల్లె వేస్తూ పోతూండగా, బృహత్‌శిలానగరమని పిలువబడే పెనుగొండ గ్రామానికి చెందిన గణపతిశాస్త్రి కూడా వచ్చి చేరతాడు. గణపతి శాస్త్రి వేదం నేర్చుకోడానికి వాయసపుర అగ్రహారానికి (కోకనదము, కాకినాడ) వచ్చి, గురు శుశ్రూష చేస్తూ ఉండేవాడు. వారి గురువు గారికి వెంకటప్పయ్య శ్రేష్ఠిగారు, తమ తండ్రిగారైన సుబ్బరామయ్య శ్రేష్ఠి గారి స్మృత్యర్థం, భూమిని దానం చేశారు. శ్రేష్ఠిగారి భూములు కూడా ప్రక్కనే ఉండడం వల్ల, వాటి పర్యవేక్షణకు శ్రేష్ఠిగారు వచ్చేటప్పుడు శ్రీపాదులవారు కూడా వారితో వచ్చేవారు. గురువుగారి గోవులను మేపుతూ గణపతి శాస్త్రి పొలానికి పోయినప్పుడు అక్కడ శ్రీపాదులవారిని **పది సంవత్సరాల** పశువుల కాపరిలాగా చూస్తాడు. వారు గణపతిశాస్త్రితో, శనీశ్వరుడు అతనిని హింసించబోతున్నాడనీ... శాస్త్రి కర్మ ఫలాన్ని తాను పాల రూపంలో త్రాగి అతనిని రక్షించబోతున్నాననీ చెప్పి... ఒక



Sripada_Bk_13Sep11_PAP.pmd 28 9/13/2011, 3:27 PM

గొడ్డు ఆవును పాలను అడుగగా, అది సమృద్ధిగా పాలు ఇచ్చింది. వారు ఆ పాలను తృప్తిగా త్రాగారు. వారి ప్రక్కన పదేళ్ళ రైతు బాలిక కూడా కనిపించింది. ఇంతలో శ్రేష్ఠిగారు బండిలో రాగా, వారితో ముమ్మూర్తులా అలాగే ఉన్న శ్రీపాదులవారు దిగారు. రైతు బాలిక, పశువుల కాపరి తేజోరూపంతో శ్రీపాదులవారిలో లీనమై పోయారు.

తురుష్కులు సగుణోపేతుడైన నిరాకారుడిని " అల్లా " అనీ, క్రైస్తవులు " యహోవా " అనీ పిలుస్తారనీ... సృష్టిలో ప్రతిబింబించిన కూటస్థ చైతన్యాన్ని కుమారుడైన ఏసు అనీ... ప్రేమ, కరుణ సమకూర్చే దివ్య చైతన్యాన్ని పవిత్రాత్మ అంటారు అనీ... అయితే అన్ని మతాలలో, అన్ని సిద్ధాంతాలలో అంతర్నిహితంగా వెలుగొందుతున్నది మాత్రం తామేననీ... ఎవరైతే నిర్మల భక్తితో సర్వ భారాలను తమపైన వేసి సర్వస్య శరణాగతి పొందుతారో, అటువంటి వారి యోగక్షేమాలను తాము సదా కనిపెట్టి ఉంటాము అనీ... తమ చరిత్ర పారాయణ చేస్తే అభీష్టసిద్ధి కలుగుతుంది అనీ... శ్రీపాదులవారు తమ దివ్య లీలలను వెంకటప్పయ్యశ్రేష్ఠిగారికి వివరించారు... అనీ గణపతిశాస్త్రి లింగణ్ణశాస్త్రికి చెప్పాడు... అని లింగణ్ణశాస్త్రి వల్లభేశ్వరశర్మ దంపతులు, శంకరభట్టులకు తెలిపాడు.

## అధ్యాయం - 20

## గురుచరణుడి వృత్తాంతం

**శం**కరభట్టు శ్రీపాదులవారి దర్శనార్థం ఉదయమే కురుంగడ్డకు వచ్చాడు. వారికి పాద నమస్కారం చేసుకోగానే, అతని శరీరం నుండి నల్లటి పాపశరీరం బయటకు వచ్చింది. ప్రతి మనిషిలోనూ పుణ్యశరీరం, పాపశరీరం రెండూ ఉంటాయనీ, పాపపుణ్యాల నుంచి విడుదల అయితే ముక్తి లభిస్తుందనీ చెప్పి, శ్రీపాదులవారు శంకరభట్టు యొక్క పాప శరీరాన్ని హోమాగ్నిలో దగ్ధం చేసారు. శంకరభట్టు సమాధి స్థితిని పొందాడు. అక్కడికి గురుచరణుడు అనే పద్మశాలి భక్తుడు వచ్చాడు. అతడు దత్త ప్రభువును చిన్నతనం నుండీ పూజించేవాడు. ఒకనాడు అతని కలలో భయంకరమైన కసాయివాడిలాగా దత్తులు కనబడి, అతనిని తమ కత్తికి బలిచేస్తానని అంటున్నారు. తెల్లవారే సరికి కృష్ణదాసు అనే ఒక హరిదాసు భిక్షకు వచ్చి... రాత్రి గురుచరణుడు అనే దత్తభక్తుడిని ఒక కసాయి హత్య చేసి... అతని



Sripada_Bk_13Sep11_PAP.pmd 29 9/13/2011, 3:27 PM

ప్రాణాలను పీఠికాపురంలోని శ్రీపాదులవారి తాతగారి ఇంటిలోనున్న ఈ మేడిచెట్టులో నిలిపారని ఒక మేడి మొక్కను ఇచ్చాడు. ఔదుంబరం నుండి వెలువడే ప్రాణశక్తితో మారక దశ తొలగేవరకు కాపాడి, ఆ తర్వాత భక్తుని ప్రాణశక్తి ఔదుంబరం నుండి అతనిలోకి ప్రవేశించేటట్టు చేసి, దత్తులు తమ ఆశ్రితులను రక్షిస్తారని కృష్ణదాసు చెప్పాడు.

ఔదుంబరాన్ని గురుచరణుడి పెరటిలో పెంచసాగారు. గురుచరణుడు వ్యాపారానికి ఓఢ్ర దేశానికి (ఒరిస్సా) పోతూ, దారిలో పీఠికాపురాన్ని చేరాడు. అతడు వెళ్ళేసరికి శ్రీపాదులవారు బాపనార్యులవారి పెరటిలోని ముండ్లచెట్టుకు శ్రద్ధగా నీరు పోస్తున్నారు. వారి వీధిలోనే ఉండి తమ తల్లిదండ్రులను, తాతగారిని, శ్రేష్ఠిగారినీ, వర్మగారినీ దుమ్మెత్తిపోసిన విస్సావధానులు తాతగారే ఆ ముండ్లచెట్టు అనీ, గురుచరణుడు పూర్వజన్మలో అతని పుత్రుడు అనీ, అతనితో శ్రాద్ధకర్మను చేయించి సద్గతులు కల్పిస్తాననీ చెప్పి... శ్రీపాదులవారు గురుచరణుడిచేత ఆ ముండ్లచెట్టును పీకించి, దగ్ధం చేయిస్తారు.

అప్పుడు బాపనార్యులవారు ఆనందాశ్రువులతో శ్రీపాదులవారిని అతడు ఎవ్వరో చెప్పమంటే శ్రీపాదులవారు తాము ఆదిపరాశక్తితో అభిన్నులమనీ ... త్రిమూర్తులను, త్రిశక్తులను సృష్టించిన మహాసంకల్ప స్వరూపమనీ చెబుతారు. ఆదిపరాశక్తిగా, మూలదత్తుడిగా కొలిచేటప్పుడు త్రిమూర్తులు, త్రిశక్తులు అంతర్లీనస్థితిలో ఉంటాయనీ... తమది ఆది గురు స్వరూపమనీ... తాను స్మృతి మాత్ర ప్రసన్నుడననీ... భక్తుడు తనవైపు ఒక అడుగు వేస్తే, తాను తన భక్తునివైపు నూరు అడుగులు వేస్తాననీ తెలిపారు. తరువాత వారు ఒక సంజీవిని మూలికను గురుచరణుడికి ఇచ్చారు. ఈవిధంగా తన వృత్తాంతాన్ని గురుచరణుడు శంకరభట్టుకు చెప్పాడు. శ్రీపాదులవారు శంకరభట్టునూ, గురుచరణుడినీ మాంచాల గ్రామానికి పోయి, గ్రామదేవత ఆశీర్వాదం పొంది, తిరిగి రమ్మని పంపారు. మాంచాల గ్రామం భవిష్యత్తులో ఒక మహాపురుషుడి (రాఘవేంద్రస్వామి) జీవసమాధి వల్ల (మంత్రాలయంగా) జగద్విఖ్యాతి చెందుతుందని కూడా తెలిపారు.





Sripada_Bk_13Sep11_PAP.pmd 30 9/13/2011, 3:27 PM

# అధ్యాయం - 21

## దండిస్వాములు కుక్కుటేశ్వరాలయానికి రావడం

గురుచరణుడు పీఠికాపురంలో శ్రీపాద శ్రీవల్లభులను దర్శించిన తరువాత, ఓఢ్ర దేశానికి వ్యాపారం కోసం వెళ్ళి పూరీ జగన్నాథుని దర్శిస్తాడు. జగన్నాథుడి స్థానంలో శ్రీపాదులవారే దర్శనం ఇచ్చి, సకల దేవతా స్వరూపం తానేనని స్పష్టం చేస్తారు. దండిస్వామి అనేవాడు తన 108 మంది శిష్యులతో తటస్థపడగా, వారికి గురుచరణుడు పాద నమస్కారం చేసిన వెంటనే వారి నోరు పడిపోతుంది. గురు చరణుడు శ్రీపాదులవారిని ప్రార్థించిన తరువాత నోరు వస్తుంది. దండిస్వామి శ్రీపాదులను క్షుద్ర మాంత్రికుడనీ, అతని బండారాన్ని బైట పెడతాననీ తన శిష్యులతో పీఠికాపురానికి వస్తాడు. శ్రీపాదులవారు, అప్పలరాజుశర్మ గారు, బాపనార్యులవారు దండిస్వామికి క్షమాపణలు చెప్పాలని దండిస్వామి చాటింపు వేయించాడు.



శ్రీపాదులవారు పెరుగు అన్నాన్ని తింటూ ఉంటే, కుక్కుటేశ్వరాలయంలోని స్వయంభూదత్తుడి ముఖం మీద... పెరుగు అన్నం ముద్దలు... తిరిగి తిరిగి తుడిచినా కనిపించసాగాయి. దండిస్వామి తన శిష్యులతో బయలుదేరి అడుగులు ముందుకు వేస్తున్నా ముందుకు సాగలేక పోయారు. దండిస్వామి యొక్క బ్రహ్మదండం రెండు ముక్కలయ్యింది. శ్రీపాదులవారు అప్పుడు అబ్బన్న అనే పాముల వాడిని, ముంత నిండుగా నీటిని తీసుకుని, కుక్కుటేశ్వరాలయానికి పోయి, శ్రీపాద దర్శనానికి రాదలచిన వారి మీద ఆ నీటిని చల్లి, చాటింపు వేసిన మాదిగ సుబ్బయ్య ముంతలోని... పెరుగు అన్నాన్ని... మహాప్రసాదంగా అందరికీ పంచమని చెప్పారు. ఆ విధంగా చేసిన తరువాత తమ దగ్గరకు వచ్చిన దండిస్వామిని శ్రీపాదులవారు ఉగ్ర స్వరంతో హెచ్చరించి, హిమాలయాలకు పోయి నిస్సంగుడవై తపస్సు చేసుకొమ్మని హితబోధ చేసారు.

శంకరభట్టు, గురుచరణులకు మాంచాల గ్రామదేవత దర్శనం ఇచ్చి, ప్రహ్లాదుడికి బోధచేసిన దత్తాత్రేయులే... నేడు శ్రీపాద శ్రీవల్లభ రూపంలో ఉన్నారనీ... ప్రహ్లాదుడు గురు

సార్వభౌముడుగా అవతరిస్తాడనీ... ఆ ప్రదేశం మంత్రాలయంగా ప్రసిద్ధి చెందుతుందనీ తెలిపింది. కృష్ణదాసు అనే మాలదాసరితో కలసి ముగ్గురూ కురుంగడ్డకు ప్రయాణమయ్యారు.

# అధ్యాయం - 22

## గురుదత్తభట్టు వృత్తాంతం

**శం**కరభట్టు, గురుచరణుడు, కృష్ణదాసులు శ్రీపాదులవారి దగ్గర ఉన్నప్పుడు గురుదత్తభట్టు అనే కన్నడ జ్యోతిష పండితుడు వచ్చాడు. పూర్వం గురుదత్తభట్టు పీఠికాపురానికి పోయినప్పుడు, స్వయంభూదత్తుడిని దర్శించి, ధ్యానంలో ఉండగా, అతడికి తాను చనిపోయినట్టు అంతర్వాణి వినిపించింది. నాడి కొట్టుకోవడం లేదు. గుండె పనిచేయడం లేదు. వెంటనే గురుదత్తభట్టు శ్రీపాదులవారి దర్శనానికి వెళ్ళాడు. అప్పటికి శ్రీపాదులవారి వయస్సు **పది సంవత్సరాలు.** శ్రీపాదులవారు తానే దత్తాత్రేయుడిననీ... అఘోరీగా శవాలను కాల్చుకు తినే జన్మ అతనికి రాబోతుందనీ చెప్పి, చద్ది అన్నాన్ని భట్టుకు ఇస్తారు. దానిని తిన్న తనకు అఘోరీగా జన్మనెత్తే దురవస్థ తొలగిపోయింది... అని గురుదత్తభట్టు వారికి చెప్పాడు.



గ్రహాలు మానవుల పైన మిత్రత్వ, శత్రుత్వాలను కలిగి ఉండవనీ... వాటి కిరణాలు జన్మకాల గ్రహస్థితిని, ఆ గ్రహగమనాన్ని బట్టి శుభ అశుభ ఫలితాలను ఇస్తాయనీ... భౌతిక కాలం, భౌతిక దేశం, మానసిక కాలం, మానసిక దేశం, యోగకాలం, యోగదేశాలు ఉంటాయనీ... జ్యోతిష్య ఫలితాలు భౌతిక దేశకాలాలలోనే జరగాల్సిన పనిలేదు... యోగదేశం, యోగకాలాలలో కూడా జరుగవచ్చును అనీ... శ్రీపాదులవారు అనుగ్రహిస్తే ప్రారబ్ధకర్మను, మరణాన్ని కూడా తప్పించగలరు అనీ... అతడు వారికి వివరించాడు. ఒకసారి శ్రేష్ఠిగారికి మరణయోగం ఉన్నప్పుడు, ఆ దేశకాలాలను కొబ్బరికాయకు ఆవహింపజేసి, శ్రీపాదులవారు దానిని కొట్టగా, అది ముక్కలు చెక్కలై రక్తం ప్రవహించింది. ఈ విధంగా శ్రేష్ఠిగారిని శ్రీపాదులవారు మరణగండం నుండి రక్షించారు... అని గురుదత్తభట్టు తెలిపాడు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 32 9/13/2011, 3:27 PM

## అధ్యాయం - 23

### శివపూజారహస్య వివరణ

**శం**కరభట్టు కృష్ణకు ఇవతలి ఒడ్డు నుంచి కురుంగడ్డకు ప్రయాణమయ్యే సమయంలో వెంకటప్పయ్యశ్రేష్ఠిగారి బంధువు అయిన ధర్మగుప్తుడు అనే సద్వైశ్యుడు కలిశాడు. వారు శ్రీపాదులవారి **పదకొండవ సంవత్సరంలో,** చూడడానికి పిచ్చివాడిలాగా ఉండి, కరతల భిక్ష చేసే, దేహస్పృహ లేని శివయోగి అనే అవధూత పీఠికాపురానికి వచ్చాడనీ... శ్రీపాదులవారు శివయోగికి శివశక్తి స్వరూపంగా దర్శనమిస్తే, అతడు మూడు రోజులపాటు సమాధిస్థితిలో ఉన్నాడనీ... తరువాత శ్రీపాదులవారు సూర్యచంద్రుల గతుల వల్ల ఋతువులు ఏర్పడటం... స్వర్గం, భూమి, సప్త పాతాళాల, అష్ట వస్తువుల, సప్తసముద్రాల వివరాలు... శివలింగం అంటే ఆత్మలలో వెలిగే జ్యోతి స్వరూపం మరి స్థూల శరీరంలోని లింగ శరీరమేననీ... శివుడు కాలస్వరూపమనీ... శివతత్త్వాన్నీ, అర్ధనారీశ్వర తత్త్వాన్నీ, ఏకాదశ రుద్రుల వివరాలను... శివస్వరూపంలోని ప్రతి అంశానికి సంబంధించిన ఎన్నో విషయాలను శివయోగికి స్వయంగా బోధించారు... అని ధర్మగుప్తులవారు శంకరభట్టుకు తెలిపారు.



## అధ్యాయం - 24

### అర్ధనారీశ్వర తత్త్వ వివరణ

**ధ**ర్మగుప్తులవారు శంకరభట్టుకు శివుడి ఆయుధమైన త్రిశూలానికీ, దానికి కట్టిన డమరుకానికీ గల సాంకేతిక అర్థాన్ని చెప్పారు. శివుడి వివిధ ఆభరణాలు, అలంకారాలైన నాగాభరణం, విభూతి, వ్యాఘ్ర చర్మ ధారణ, చంద్రవంక, గంగ, నందీశ్వరుడు, మన్మథుడు



Sripada_Bk_13Sep11_PAP.pmd 33 9/13/2011, 3:27 PM



మొదలైన వాటి గురించి తెలిపారు. కాలచక్రం ద్వారా అర్ధనారీశ్వర తత్త్వాన్నీ... పంచభూతాలకు ప్రతీకలుగా పార్థివ, జల, అగ్ని, వాయు, ఆకాశ లింగాలు... వృషభ, మిధున రాశుల ప్రాధాన్యతలను చెప్పి; యోగ సాధన ద్వారా కాలజ్ఞానాన్నీ, కాలచక్రాన్నీ శ్వాస ద్వారానే సిద్ధింపజేసుకుని, నిజతత్వాన్ని ధ్యానించే యోగి హృదయాకాశంలోనే సమస్త సృష్టినీ దర్శించవచ్చుననీ వివరించారు.

కురుంగడ్డయే అరుణాచలం, శ్రీపాద శ్రీవల్లభులే అరుణాచలేశ్వరుడు, శివశక్తి స్వరూపంగా, శ్రీపద్మావతి వేంకటేశ్వరులుగా, వాణీ హిరణ్యగర్భులుగా, ధర్మశాస్తగా ఏకకాలంలో ఉండే అనంత చైతన్య స్వరూపమే శ్రీపాద శ్రీవల్లభులు అనీ... శ్రీపాద శ్రీవల్లభులే శ్రీవెంకటేశ్వరుడుగా, బాలాత్రిపురసుందరిగా, శివుడిగా, సుబ్రహ్మణ్యుడుగా, మహావిష్ణువుగా ఆరాధించబడ్డారనీ... బౌద్ధులచేత మహాశూన్యంగా భావించబడేది కూడా సాక్షాత్తు దత్తప్రభువే అనీ... ఎవరు ఏరకంగా పిలిచినా బదులిచ్చి రక్షించే దైవం వారేననీ ధర్మగుప్తులవారు శంకరభట్టుకు వివరించారు.

## అధ్యాయం - 25

## రుద్రాక్ష మహాత్మ్యం

**త**రువాత ధర్మగుప్తులవారు శంకరభట్టుకు శివారాధన పద్ధతులను వివరించారు. పంచాక్షరీ స్వరూపం, పంచాక్షరిని చేసే విధానాలు, పంచ ఉపచారాలు, పంచ సాధనలూ ఏకాదశ రుద్రాభిషేకం చేసే విధానం, మహన్యాసంలోని శివుడి రూపాలు, 33 కోట్ల రుద్ర గణాలు, రుద్రాక్షల జాతుల వివరాలు, రుద్రాక్ష ముఖాల సంఖ్యను అనుసరించి వాటి స్వరూపాలు చెప్పిన తరువాత వశిష్ఠ, అగస్త్య జననానికి సంబంధించిన విషయాన్ని కూడా వివరించారు.





Sripada_Bk_13Sep11_PAP.pmd 34 9/13/2011, 3:27 PM

# అధ్యాయం - 26

## శ్రీ కన్యకా పరమేశ్వరీ జన్మ వృత్తాంతం

శ్రీపాదులవారు ధర్మగుప్తులవారికీ, శంకరభట్టుకూ తెలియజేసిన విశేషాలు : కాలం మానవుడికి రాత్రి, పగలుగా... పితృదేవతలకు కృష్ణ, శుక్ల పక్షాలుగా... సంవత్సర పురుషుడికి ఉత్తరాయన, దక్షిణాయనాలుగా లెక్కించబడుతుంది. సూర్యుడు కాలాత్మకుడు. సూర్యుడు ధనిష్ఠ నుంచి ప్రారంభించి, తిరిగి ధనిష్ఠ నక్షత్రాన్ని చేరడానికి పట్టే కాలం బ్రహ్మకల్పం. దీనిలో సగభాగం సృష్టి కల్పం, మిగిలింది ప్రళయ కల్పం. తారకరాజ యోగంలో శరీరం బ్రహ్మాండం, శిరస్సులోని ఆలోచనాస్థానం బ్రహ్మలోకం, నాభి విష్ణు లోకం, హృదయం రుద్ర లోకం. గత కర్మలను అనుభవింపజేసే జన్య దేవతలు వీర్య కణాలలో ఉంటారు. జన్య దేవతలే చనిపోయినవారికి పెట్టే శ్రాద్ధ ఫలాలను స్వీకరించి, వారికి ఉత్తమ గతులు కలిగించే పితృదేవతలు. వీరికి జన్మ ఉండదు. తారక రాజయోగి తనలోని ఆరు చక్రాల వలన సంవత్సరంలోని ఆరు ఋతువులను దర్శిస్తాడు.

ద్వాపర యుగం అంతమవడానికి 2800 సంవత్సరాలకు ముందు, కలి పురుషుడు... తన యుగ ధర్మాలను వ్యాపింప చేయడానికి... పశ్చిమ సముద్రంలోని ద్వీపంలో ఘోర తపస్సు చేశాడు. ఆదాముడు, హవ్యవతి అనే తోబుట్టువులతో అక్రమ కామాన్ని ప్రేరేపించడానికి, నీలాచలం దగ్గర కలి సర్పంలాగా ప్రవేశించి, వాళ్ళు అక్రమ సంతానం కనేటట్టు చేశాడు. వారే మ్లేచ్ఛ జాతికి చెందిన అనాచారవంతులు, నానా భక్షకులు, కలిధర్మానికి మూలమైనవాళ్ళు. కలియుగాంతమప్పుడు నదులు పొంగి అపార నష్టాన్ని కలిగిస్తాయి. భూకంపాలు, తోకచుక్కలు, సూర్యుడు కనపడకపోవడం మొదలైనవి సంభవిస్తాయి.



తర్వాత శ్రీపాదులవారు స్కాందపురాణాంతర్గత సనత్సుజాత సంహితలోని శ్రీమత్ కన్యకాపురాణాన్ని చెప్పసాగారు: బృహత్‌శిలానగరాన్ని (పెనుగొండ) రాజధానిగా చేసుకుని కుసుమశ్రేష్ఠి అనే వైశ్యరాజు పాలిస్తుండేవాడు. అతడు



Sripada_Bk_13Sep11_PAP.pmd 35 9/13/2011, 3:27 PM

శ్రీకృష్ణపరమాత్మ సమకాలికుడైన అగ్రసేన మహారాజు యొక్క వంశీకుడు. భాస్కరాచార్యులవారు వారికి గురువులు. ఈ రాజ్యానికి తూర్పున, ఉత్తరాన గోదావరి నది... పశ్చిమాన గోస్తనీ నది... దక్షిణాన అంతర్వేది ఎల్లలు. ఈ రాజ్యంలో ఉన్న 18 నగరాలలో 714 గోత్రాల వైశ్యులు ఉన్నారు. వారిలో 102 గోత్రాలవారు ముఖ్యమైన వాళ్ళు. వీళ్ళు ఆర్యా మహాదేవిని ఆరాధించడం వల్ల వీళ్ళని ఆర్యవైశ్యులు అనేవారు. విపరీతభక్తి వల్ల తమ సంతానాన్ని పరమేశ్వరికి అర్పించేవారు. వారిని గౌర బాలికలు, గౌర నగరులు అనేవారు. వీరికి చైతన్య క్రియా యోగ దీక్షను ఇచ్చి యోగులుగా తయారుచేసి వివాహం చేసేవారు. వీరికి జన్మించిన సంతానం యోగ్యంగా ఉంటుందని భాస్కరాచార్యుల భావన.



పుత్రకామేష్టి యాగఫలంగా కుసుమశ్రేష్ఠి దంపతులకు వైశాఖ శుద్ధ దశమి, శుక్రవారం, పునర్వసు నక్షత్రంలో వాసవీ కన్యక జన్మించింది. ఆమెకు కవల సోదరుడిగా నందీశ్వరుడి అంశతో విరూపాక్షుడు జన్మించాడు. ఇతడే పూర్వం శిలలను ఆహారంగా గ్రహించిన శిలాదుడు అనే మహర్షి. ఇతడు అంబిక పరమేశ్వరుని కోసం తపస్సు చేసిన శిలను జేష్టశైలానికి (పెనుగొండ) చేర్చాడు. దానిని భూగర్భంలో వేసి కుసుమశ్రేష్ఠి కోటను నిర్మించాడు. కలియుగాంతంలో శ్రీపాద శ్రీవల్లభులు కల్కి అవతారంలో శంబలలోనూ, పద్మావతీదేవి సింహళంలోనూ జన్మించి, వివాహం తరువాత బృహత్‌శిలానగరానికి వస్తారు. వాసవీ కన్యక శ్రీపాదులకు రక్షా బంధనం కడుతుంది. శ్రీపాదులు వాసవీ కన్యకకూ, శ్రీనగరేశ్వరుడికీ వివాహం జరిపిస్తారు. ఆ తర్వాత నవదంపతులు పీఠికాపురానికి వస్తారు. కల్కి తన పూర్వపు అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ రూపంలో అందరి సమక్షంలో దర్శనమిస్తారు.

ఇంతవరకు వినిపించిన తరువాత శ్రీపాదులవారు మరునాడు కన్యకా చరిత్రను పూర్తిగా వినిపిస్తాననీ... ఇకనుంచి పంచదేవపర్వత ప్రాంతంలో తాను దర్బారు చేస్తాననీ... అందుకు అక్కడ రెల్లుగడ్డితో చిన్న గృహాన్ని నిర్మించమనీ శంకరభట్టు, ధర్మగుప్తులకు ఆదేశించారు. రాబోయే శతాబ్దాలలో భారతదేశం మ్లేచ్ఛుల (ముస్లింల), శ్వేత జాతీయుల



Sripada_Bk_13Sep11_PAP.pmd 36 9/13/2011, 3:27 PM

(ఆంగ్లేయుల) ఆధీనంలోకి పోతుందనీ... దత్తుడిని మరువనంతవరకు దత్తుడు మరువడనీ... మరుపు మరణతుల్యం, స్మరణ నూతన జన్మదాయకం అనీ తెలిపారు.

## అధ్యాయం - 27

## పంచదేవపహాడ్ ప్రాంతంలో విరూపాక్ష సందర్శనం

శ్రీపాదులవారి ఆజ్ఞ ప్రకారం, పంచదేవపహాడ్ ప్రాంతంలో రెల్లుగడ్డితో గృహాన్ని నిర్మించడానికి, గురువారం మధ్యాహ్నానికి ధర్మగుప్తులవారు, శంకరభట్టు కృష్ణకు ఇవతలి ఒడ్డుకు చేరతారు. ఆ ప్రాంతం వారికి పరిచయమైంది కాదు. గృహాన్ని నిర్మించడానికి స్థలం కావాలి. అది కూడ ఒక్కరోజులో చెయ్యమన్నారు. వారు దిశా నిర్దేశంలేని బాటసారులలాగా అటు ఇటు తిరుగుతారు.

విరూపాక్షుడు అనే ఒక పంటకాపు తన పశువుల కోసం పశువుల శాల, అందులో యజమాని కోసం ఎత్తైన గద్దె నిర్మిస్తున్నాడు. అతడు వారికి భోజనాన్ని పెట్టి, వాళ్ళను పశువుల దొంగలుగా భావించి, చెట్టుకు కట్టి, ధర్మగుప్తులవారి ధనాన్ని లాక్కున్నాడు. అక్కడికి కొంతమంది మైలారులు, గంగకావిళ్ళవాళ్ళు, వీరముష్టులు కూడా వచ్చారు. అందరికీ విరూపాక్షుడు అనే ఆ పంటకాపు భోజనాలను పెట్టి, గోశాల నిర్మాణంలో పనిచేయమని ధర్మగుప్తులవారిని, శంకరభట్టులను విడిపించారు. పని అయిన తరువాత రాత్రి భోజనం కూడా పెట్టి, అక్కడి గోవులను కాపలా కాయమని చెప్పి, వారందరూ వెళ్ళిపోయారు. తెల్లవారేసరికి గోవులు లేవు. ప్రక్క పొలాలవాళ్ళు ఈ పొలాన్ని ఎంతకు కొన్నారని వీళ్ళను ప్రశ్నిస్తారు. ఒక ఆగంతకుడు అభ్యంతరకరంగా మాట్లాడతాడు.

ధర్మగుప్తులు, శంకరభట్టు కురుంగడ్డకు పోదామని పడవ ఎక్కితే, పడవవాడు వీళ్ళ దగ్గర ధనం లేకపోవడం వల్ల ధర్మగుప్తులవారి ఉంగరాన్ని తీసుకొని కృష్ణలో విసిరేస్తాడు. వీళ్ళు కురుంగడ్డకు చేరి, జరిగిన విషయాన్ని శ్రీపాదులవారికి వివరిస్తారు. దానికి శ్రీపాదులవారు ఆ పంటకాపు శ్రీ వాసవీ కన్యక సోదరుడు విరూపాక్షుడు అనీ... గో సంపద అంతా ఆనాటి కుసుమ శ్రేష్ఠి గోవులే అనీ... మైలారులు, వీరముష్టులూ అంతా అచ్చంగా ఆనాటి వారే



Sripada_Bk_13Sep11_PAP.pmd 37 9/13/2011, 3:27 PM

అనీ... తానే ఆగంతకుడిగానూ, పడవవాడిగానూ వచ్చాననీ... తన దర్బారు నిర్మాణంలో పనిచేయడం కేవలం శంకరభట్టు, ధర్మగుప్తుల అదృష్టం అనీ సెలవిస్తారు.

## అధ్యాయం - 28

## శ్రీ వాసవీ నగరేశ్వరుల వృత్తాంతం

ఆరోజు శుక్రవారం. శ్రీవాసవి కన్యకాదేవి జయంతి ఉత్సవ శుభ సమయం. శ్రీపాదులవారు కృష్ణ నీటిపై నడుచుకుంటూ అవతలి ఒడ్డుకు చేరి, గోశాలలో ధ్యానస్థులు అయ్యారు. వారి శరీరం కాంతివంతమై పెద్దది అవుతూ... సూర్యుడిలో కలిసిపోయింది. సూర్యబింబంలో నుంచి దివ్య తేజోమయ శిశువులాగా వారు భూమిపై అడుగుపెట్టారు. సూర్యబింబంలో నుండి ముద్దులు మూటకట్టే స్త్రీ దివ్య శిశువు చిరునవ్వులతో భూమిపైకి వచ్చింది. శ్రీపాదులవారు 16 సంవత్సరాలవారుగా ఉండి, మూడు సంవత్సరాల వయస్సులో ఉన్న ఆ దివ్య శిశువును ఎత్తుకున్నారు. ఆమె శ్రీపాదులవారిని పోలి ఉంది. ఇద్దరూ గోశాలలోకి ప్రవేశించారు.

శ్రీపాదులవారు తమ దివ్య ప్రకృతిని వివరించారు : వారు ఏది సంకల్పిస్తే దానికి అనుగుణంగా బ్రహ్మ సృష్టి చేస్తాడు. సృష్టించబడింది స్థితిలో ఉంచడానికి విష్ణువుకు ప్రేరణనిచ్చే మహావిష్ణు స్వరూపం కూడా వారే. సరస్వతి సృష్టికి సంబంధించిన జ్ఞాన స్వరూపం. ఆ సరస్వతికి ప్రేరణను, శక్తిని ఇచ్చేది అనఘా స్వరూపమైన మహా సరస్వతి. మహాలక్ష్మి అనేది... వస్తు సమృద్ధిని ఇచ్చే లక్ష్మీ స్వరూపానికి ప్రేరణ అయిన... అనఘా స్వరూపం. మహాకాళి అనేది... సృష్టిలోని శక్తి అయిన కాళికి ప్రేరణను, శక్తిని ఇచ్చే... అనఘా స్వరూపం. మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి స్వరూపాలను తాదాత్మ్య స్థితిలో ధరించి, వాటికి ఆధారభూతమైన, మరియు దానికి అతీతమైన దివ్యశక్తే అనఘాలక్ష్మి స్వరూపం. బ్రహ్మ, విష్ణు, రుద్రులను తాదాత్మ్యస్థితిలో ధరించి, మూడింటికీ ఆధారంగానూ, అతీతంగానూ ఉన్నది శ్రీపాదులవారి అనఘా స్వరూపం. అనఘాలక్ష్మిని శ్రీపాదులవారు తమ వామభాగంలో ధరించి, కుడిభాగంలో తన అనఘా స్వరూపంతో



Sripada_Bk_13Sep11_PAP.pmd 38 9/13/2011, 3:27 PM

ఉంటారు. శ్రీపద్మావతీదేవి రూపంలో మహాలక్ష్మిలాగా ఉండి, త్రిమాతల చైతన్యాన్ని



తనలో కలిగి, త్రిశక్తులకూ ఆధారంగానూ, వాటికి అతీతంగానూ ఉండే పరాశక్తి స్వరూపం. త్రిమూర్తులను తన చైతన్యంలో ధరించి ఉండేది శ్రీవెంకటేశ్వర రూపం. శ్రీపాదులవారిలో శ్రీ పద్మావతీ వెంకటేశ్వరులు అర్ధనారీశ్వర రూపంలో ఉంటారు.

అప్పుడు అందరూ చూస్తూండగానే పంచదేవ్ పహాడ్‌లో గోశాల మాయమై కుసుమశ్రేష్ఠి రాజ ప్రాసాదం, యువరాజు విరూపాక్షుడు, శ్రీ పద్మావతీ, శ్రీ వేంకటేశ్వరుడు; శ్రీ వాసవీదేవి, శ్రీ నగరేశ్వరుడు, 101 గోత్రాల అగ్ని ప్రవేశ వైశ్య దంపతులూ ఆవిర్భవించారు. సుమతీ మహారాణి, అప్పలరాజు శర్మ, వెంకట సుబ్బమాంబ, వెంకటప్పయ్య శ్రేష్ఠి అందరూ సూక్ష్మశరీరాలతో దివ్య విమానంలో అక్కడకు వచ్చారు. శ్రీవాసవీ, శ్రీ నగరేశ్వరులకు మంగళ స్నానాలు చేయించి, నిశ్చయ తాంబూలాలు నిర్ణయించడానికి చర్చ జరిగింది.

శ్రీ వాసవీ కన్యక గౌర బాలిక కనుక బాల నగరుడికే ఇచ్చి వివాహం చేయాలి. శ్రీ నగరేశ్వరులు కుల గోత్రాలు లేనివారు కనుక సమస్యను పరిష్కరించమని గణపతిని ప్రార్థిస్తారు. అతడు ప్రత్యక్షమై, తన కుమారుడు లాభాద మహర్షి కనుక... తనది లాభాద గోత్రం... తన తండ్రి అయిన శంకరుడు కూడా లాభాద గోత్రికుడు అవుతాడు... 102 గోత్రాలలో లాభాద గోత్రం ఉంది కనుక... వివాహం జరుపవచ్చని సెలవిస్తారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరిగేటప్పుడు, భౌతిక జగత్తులో గణపతి ఆవిర్భావం జరగక పోయినా, ప్రతి మానవుడి మూలాధారంలో గణపతి ఉంటాడు కనుక... శంకరుడి కుండలినిలో ఉన్న గణపతి సమ్మతి ప్రకారమే వారి వివాహం జరిగింది కనుక... ఆనాటి పార్వతీపరమేశ్వరుల వివాహం కూడా ధర్మ సమ్మతమే... అన్న నిర్ణయం జరిగింది.

అంతేకాకుండా శనిప్రదోష సమయంలో శివారాధన, ఈశ్వరాభిషేకాలు చేసేవాళ్ళకు లక్ష్మీ కటాక్షం కలుగుతుందని గణపతి వరమిచ్చాడు. అదే విధంగా వైశ్యులందరూ లాభాద మహర్షిని గుర్తుంచుకుంటారనీ... తనను నగరేశ్వరుడినీ కలిపి సేవిస్తారనీ... వాసవీమాత



Sripada_Bk_13Sep11_PAP.pmd 39 9/13/2011, 3:27 PM

తెలిపింది. తిరుమలలోని విగ్రహాన్ని మొదట బాలాత్రిపురసుందరిగా తననూ, తరువాత ఈశ్వరుడిగా నగరేశ్వరుడినీ, ప్రస్తుతం మహా విష్ణువుగా తన సోదరుడు దత్త ప్రభువునూ ఆరాధిస్తున్నారనీ తెలిపింది. శ్రీపాదులవారు పీఠికాపుర సంస్థానంలో అంబికను ఉండమని కోరగా, దానికి ముందు బృహత్‌శిలానగరంలో ఉన్న కన్యకా పరమేశ్వరీ సంస్థానానికి శ్రీవేంకటేశ్వరుడి రూపంలో శ్రీపాదులవారు రావాలని శ్రీవాసవాంబిక చెప్పింది. ఇది అంతా జరిగిన తర్వాత మరునాటికి అక్కడ మామూలుగా గోశాల మాత్రమే ఉన్నది.

## అధ్యాయం - 29

## అగ్నిప్రవేశ దంపతుల వివరణ

మరునాడు శంకరభట్టు, ధర్మగుప్తులవారికి శ్రీపాదులవారు తమ దివ్య ప్రకృతిని ఇంకా ఇలా వివరించారు : దేశ కాలాలు వారి చేతిలోని ఆట బంతులలాగా శాసించబడతాయి. వారు దేనినైనా, ఏ సంఘటననైనా, ఏ కాలానికైనా మార్చగలరు. వారినే శరణుకోరి, వారి ఆదేశం ప్రకారం కర్మలను ఆచరిస్తే, వారే సర్వ భారాలను వహించి ఒడ్డుకు చేర్చగలరు. ప్రహ్లాదుని వంటి భక్తులను రక్షించడానికి నరసింహ సరస్వతి అవతారాన్ని గంధర్వపురంలో ధరిస్తానని తెలిపారు.

తరువాత శ్రీపాదులవారు వాసవీమాతను గురించి ఇలా చెప్పసాగారు : సమాధి అనే జగన్మాత భక్తుడు కుసుమశ్రేష్ఠిగా జన్మించాడు. జగన్మాత వాసవి అనే పేరుతో అతనికి కుమార్తెగా జన్మించింది. రావణుడు ఆత్మ లింగాన్ని కోరినప్పుడు, కోరరాని కోరికను కోరగా, పార్వతి కాళీ రూపంలో అతనిని అనుసరించింది. ఆపైన ఆత్మలింగం కూడా గోకర్ణంలో భూస్థాపితమయ్యింది. కలియుగంలో రావణాసురుడి అంశతో విష్ణువర్ధన విమలాదిత్య మహారాజు వాసవిని కోరాడు. ఆత్మ గౌరవాన్ని కాపాడుకోడానికి, అగ్ని గుండాలలో దూకాలని 102 గోత్రాల ఆర్యవైశ్యులు నిశ్చయించుకున్నారు. తల్లిదండ్రులకూ, గోత్రీకులకూ వాసవి ఆర్యామహాదేవిగా దర్శనం ఇచ్చి, వారిని దీవించింది. విమలాదిత్యుని శిరస్సు వెయ్యి



Sripada_Bk_13Sep11_PAP.pmd 40 9/13/2011, 3:27 PM


చెక్కలైపోతుందని శపించింది. తర్వాత శ్రీపాదులవారు 102 గోత్రాల పేర్లు, అగ్ని ప్రవేశం చేసిన దంపతులను గురించి చెప్పి, తాము ధ్యానస్థులయ్యారు.



## అధ్యాయం - 30

## శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం ఏర్పడుతుందని స్వయంగా శ్రీపాదులవారే శెలవిచ్చిన వృత్తాంతం

శ్రీపాదులవారు ధ్యానం నుండి ప్రకృతిస్థులయిన (బైటకు వచ్చిన) తర్వాత తిరిగి చెప్పసాగారు : **జీవుడు దివ్యాత్మగా మారి తీరాలన్నది విశ్వమానసం యొక్క అనుల్లంఘనీయమైన శాసనం.** జీవులకు ఉన్న 64 చైతన్యస్థాయిలను బట్టి... వారు ఆచరించే యోగ పద్ధతులు, మంత్ర జపాలు మొదలైన వాటి వలన... వారి ఆత్మజ్యోతి ప్రకాశం ఆధారపడి ఉంటుంది. దీనికి నాథ సాంప్రదాయంవారు 64 శాబర తంత్రాల సహాయాన్ని పొందుతారు. నాథ సాంప్రదాయానికి ఆది గురువైన ఆనాటి దత్తుడే... ఈనాటి శ్రీపాద శ్రీవల్లభులు. శ్రీమహావిష్ణువు శ్రీమహాలక్ష్మితో చదరంగం ఆడడం అనేది... 64 రకాల చైతన్యస్థాయిలలో ఉన్న జీవుల యొక్క జీవన వికాస పరిణామ క్రియలను సాక్షీ భూతంగా దర్శిస్తూ... దివ్య వినోదంలో ఉన్నారని అర్థం.



**శరీరంలోని 72 వేల నాడులనూ, అనేక లక్షల ఉపనాడులనూ** పవిత్రీకరించుకుని... పరిణామాన్ని సాధించి... తనలోని శక్తిని క్రమంగా వ్యక్తీకరించుకొని... మహాప్రభువుతో అభిన్నంగా సాయుజ్యస్థితిలో ఉండడమే... అగ్ని విద్య అనే



Sripada_Bk_13Sep11_PAP.pmd 41 9/13/2011, 3:28 PM

కఠినమైన యోగవిద్య. 102 గోత్రాలలోని అగ్నిప్రవేశ దంపతులు జ్యోతి స్వరూపంగా మారిపోయింది అగ్ని యోగాన్ని అనుసరించే... అని శ్రీపాదులు చెప్పారు.

శ్రీపాద శ్రీవల్లభ చరితామృతంలోని విషయాలకు ప్రమాణంగా... శ్రీపాద శ్రీవల్లభులే శ్రీపద్మావతీ వేంకటేశ్వరులనడానికి ప్రమాణంగా... వాసవీ కన్యక ఆర్యా మహాదేవియొక్క అవతారం అని ధృవీకరించడానికి... చరితామృతం ఇంకా వెల్లడికాకముందే... బృహత్‌శిలానగరంలో శ్రీవేంకటేశ్వరుడి రూపంలో శ్రీపాదులు అవతరిస్తారు. వశిష్ఠుడి అంశతో జన్మించిన ఒక మహా సాధకుడు శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో పూజారిగా వస్తాడు. శ్రీ పీఠికాపురం (పిఠాపురం), శ్యామలాంబపురం (సామర్లకోట), వాయసపుర అగ్రహారం (కాకినాడ) కలిసి మహాపట్టణం అవుతుంది.



కలియుగంలో కలి అంతరదశ తరువాతి యుగసంధి దాటిన తరువాత, శ్రీపాదులవారు స్వస్వరూపంతో తిరుమలకు, కొన్ని దివ్య స్థలాలకు, పీఠికాపురంలోని మహాసంస్థానానికీ వస్తారు. ఏలానదిలో స్నానం చేసి, కుక్కుటేశ్వరుడిని సందర్శిస్తారు. విరూపాక్షుడు వైశ్యకులంలో తిరిగి జన్మించి, పీఠికాపురంలో శ్రీపాదులవారిని దర్శించిన తర్వాత, పూర్వజన్మ జ్ఞానం పొంది, భారతదేశ చక్రవర్తి అవుతాడు. కుబేరుడికి ఐశ్వర్యాన్ని ఇచ్చింది... అంటే ముష్టిని ఇచ్చింది శ్రీపాదులవారే. సోదరి వాసవి వివాహం చేయడానికి... కుబేరుడి వంశస్థులైన వైశ్యులకు అనేక లీలలు చూపించి, వారి కష్టాలు పోగొట్టి, తనవంతు కప్పాన్ని వసూలు చేస్తూ, వారి నుంచి ముష్టి పుచ్చుకొంటున్నారు కనుక... ముష్టిలో ముష్టిని, దర్జాగా ముష్టినెత్తడాన్ని వీరముష్టి అంటారని శ్రీపాదులవారు తెలవిచ్చారు.





Sripada_Bk_13Sep11_PAP.pmd 42 9/13/2011, 3:28 PM

## అధ్యాయం - 31

# దశమహావిద్యల వర్ణన

**శం**కరభట్టు, ధర్మగుప్తులు ప్రతి రోజూ సాయంకాలం కృష్ణ ఇవతలి గట్టుకు వచ్చి, మర్నాడు ఉదయం తిరిగి కురుంగడ్డకు చేరి, శ్రీమహాగురువుల నుండి దివ్యయోగ రహస్యాలను వింటూండేవారు. దశమహావిద్యల గురించి శ్రీపాదులు ఇలా వివరించారు :



అగస్త్యుడి తపశ్శక్తి మూలంగా విదర్భ రాజుకు లోపాముద్ర జన్మించింది. అగస్త్యుడు ఆమెను వివాహమాడాడు. అతడు హయగ్రీవుడి వలన తాను నేర్చిన శ్రీవిద్యను లోపాముద్రకు బోధించాడు. లోపాముద్ర లలితాదేవిని ఉపాసించి, తాను స్వయంగా లలితా స్వరూపిణిగా మారి శ్రీవిద్య యొక్క అంతరార్థాలను అగస్త్యుడికి బోధించింది. ఆ విధంగా అగస్త్యుడికి లోపాముద్ర, లోపాముద్రకు అగస్త్యుడు గురువులు అవడం విచిత్రం. అగస్త్యుడు వాతాపి అనే రాక్షసుడిని జీర్ణం చేసుకుని, లోకానికి వాతాపి, ఇల్వలుడు అనే రాక్షస సోదరుల బాధ తప్పించాడు. అతడే సప్త సముద్రాల నీటిని తన కమండలంలోకి ఆకర్షించి త్రాగివేసాడు. వింధ్యాచలం గర్వాన్ని అణిచాడు, అరవ భాషను కనుగొన్నాడు. నేటికి కూడా వారు దక్షిణ దేశంలో మహాసిద్ధ రూపంలో ఉన్నారు. శ్రీపాదులవారు కల్కి భగవానుడి అవతారానికి వచ్చినప్పుడు, పరశురాముడి లాగానే, అగస్త్యుడు కూడా వారికి ఒక గురువుగా ఉంటాడు.



దశమహా విద్యలలో ప్రథమ రూపం కాళి, రెండవది తార, మూడు ఛిన్నమస్త, తరువాత వరుసగా షోడశీ మహేశ్వరి, భువనేశ్వరీ దేవి, త్రిపుర భైరవి, ధూమావతి,



Sripada_Bk_13Sep11_PAP.pmd 43 9/13/2011, 3:28 PM

భగళాముఖి, మాతంగి, కమలాలయ అనేవి. దశమహావిద్యల స్వరూపిణి అనఘాదేవి. శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం సజీవమైన మహా చైతన్య ప్రవంతి. పారాయణ చేసేటప్పుడు శ్రీపాదులవారి భావనా చైతన్యంతో సంపర్కం కలిగి, ధర్మబద్ధమైన కోరికలు తీరుతూ ఉంటాయి. పారాయణ తరువాత వచ్చే అష్టమినాడు, అనఘాష్టమి వ్రతం చేసుకుని 11 మందికి భోజనాలు పెడితే వెంటనే ఫలితాలు పొందుతారు. దరిద్ర బాధ నివారణ కోసం ఈ గ్రంథాన్ని శ్రద్ధాభక్తులతో పఠించాలి అని శ్రీపాదులవారు వివరించారు.

## అధ్యాయం - 32

## నవనాథుల వర్ణన

నవనాథులను గురించి శ్రీపాదులవారు ఇలా వివరించసాగారు : ఋషభ చక్రవర్తికి ఉన్న వంద మంది కుమారులలో నారాయణాంశ సంభూతులైన తొమ్మిదిమందిని నవనారాయణులని అంటారు. వారు అవధూత స్థితిలో ఉండే సిద్ధ పురుషులు. కృష్ణావతారం చివరలో, కలియుగంలో ధర్మ సంస్థాపన కోసం భూమి మీద అవతరించమని కవి, హరి, అంతరిక్షుడు, ప్రబుద్ధుడు, పిప్పలాయనుడు, ఆవిర్హోత్రుడు, ద్రుమీళుడు, చమసుడు, కరభాజనుడు అనే తొమ్మిది మంది నవనారాయణులను శ్రీకృష్ణుడు కోరాడు.



శ్రీకృష్ణులవారి ఆదేశానుసారం, వారు మందర పర్వతంలో తమ స్థూల శరీరాలను భద్రపరచి, నవనాథులుగా జన్మించారు. కవి – మత్స్యేంద్ర నాధుడుగా, హరి – గోరక్షక నాధుడిగా, అంతరిక్షుడు – జాలంధర నాధుడిగా, ప్రబుద్ధుడు – కర్ణకానిఫా నాధుడిగా, పిప్పలాయనుడు – చర్పట నాధుడుగా, ఆవిర్హోత్రుడు – నాగేశ నాధుడుగా, ద్రుమీళుడు – భర్తరీ నాధుడిగా, చమసుడు – రేవణ నాధుడుగా, కరభాజనుడు – గహనీ నాధుడుగా జన్మించారు. వీరి స్మరణ వల్ల శుభ ఫలాలు, దత్త ప్రభువుల కరుణాకటాక్షాలు సిద్ధిస్తాయి.



Sripada_Bk_13Sep11_PAP.pmd 44 9/13/2011, 3:28 PM

భవిష్యత్తులో సాయిబాబా అనే సమర్ధ సద్గురు రూపం... శ్రీపాదులవారిలో సాయుజ్యస్థితిలో ఉండి... ధీశిలానగరాన్ని (షిర్డీని) కార్యస్థానంగా చేసుకుని... భక్త సంరక్షణ చేస్తుందని శ్రీపాదులవారు తెలవిచ్చారు.

వైశ్యకులం అంతరించిపోయే బీజాలు అవ్యక్తంలో ఉండడాన్ని, సమాధి అనే వైశ్యుడు కనుగొంటాడు. విష్ణువర్ధన విమలాదిత్యుడి వంటి రాజులు, అందచందాలు ఉన్న వారిని వివాహం చేసుకుని, ఉంపుడుగత్తెలుగా మార్చి, భ్రష్టత్వాన్ని కలిగిస్తారు. ఆర్యా మహాదేవి కుసుమశ్రేష్టికి ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి, వాసవి అనే అంశావతారంగా జన్మించి, తన కులస్థుల యొక్క దౌర్భాగ్యాన్ని కలిగించే స్పందనలను, 18 సంవత్సరాల వయస్సు నుంచే తన యోగాగ్నిలో దగ్ధం చేసేది. సౌశీల్యానికే ప్రమాదం వాటిల్లినప్పుడు... తన గోత్రం వాళ్ళందరి దౌర్భాగ్యాన్ని తనపై ఆకర్షించుకుని... తను దగ్ధమై... సాహసించిన అగ్నిప్రవేశ దంపతుల యొక్క గోత్రాలకు అన్న వస్త్రాలకు లోటు లేకుండా... భోగ భాగ్యాలను, ఆశీస్సులను ఇచ్చింది. వాసవిని పోలిన రూపంతో మృత్యుదేవత విష్ణువర్ధన విమాలాదిత్యుడిలో లీనమై, అతని శిరస్సును వెయ్యి ముక్కలు చేసిందని ఆనాడు జరిగిన యదార్ధ సంఘటనను శ్రీపాదులవారు శంకరభట్టు, ధర్మగుప్తులకు వివరించారు.

## అధ్యాయం - 33

## శ్రీపాదులవారే స్వయంగా రమణి, నరసింహరాయల వివాహం జరిపించడం

శ్రీపాదులవారు శంకరభట్టు, ధర్మగుప్తులను పీఠికాపురానికి వెళ్ళిరమ్మని ఆశీర్వదించారు. ఇద్దరూ బయలుదేరి కృష్ణకు ఇవతలి ఒడ్డుకు చేరి, శ్రీపాదులవారు సూర్యనమస్కారాలు చేసే బండమీద వారి పాదముద్రలను చూసి, పంచదేవపహాడ్‌లోని జొన్నచేను గుండా పోతూ ఉంటే, ఆ చేను యజమాని నరసింహరాయుడు, వీరికి తన ఇంటిలో ఆతిధ్యాన్ని ఇచ్చి తన కథను చెప్పసాగాడు :

నరసింహరాయుడి తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించడం వల్ల మేనమామ ఇంటిలో పెరిగాడు. నరసింహరాయుడు చాలా బలహీనుడు, పిరికివాడు ; మేనమామ

భార్యకు ఎదురు చెప్పలేని అసమర్థుడు ; మేనత్త పరమ గయ్యాళి ; మేనత్త కూతురు రమణి సౌందర్యవతి, నరసింహరాయుడు భర్తగా కావాలని శ్రీకృష్ణుడిని ప్రార్థిస్తూ ఉండేది. ఇంతలో ఆ ఊరికి కాళీమాతను పూజించే ఒక దొంగ సాధువు వచ్చాడు. అతడు వీని మేనత్తను నిధి నిక్షేపాలు లభిస్తాయని, వారి ఇంటిలో కాళీపూజ చేయడానికి ఒప్పించాడు. రమణి పూజించే కృష్ణ విగ్రహాన్ని బైట పారవేయించాడు. బలులు కూడా ఇవ్వసాగాడు. ఇల్లంతా స్మశాన సంబంధ సామగ్రితో, రక్తంతో నానా భీభత్సం చేశాడు. రమణి సౌశీల్యాన్ని అపహరించాలని కూడా అతడు ప్రయత్నించాడు.




పూర్వం శుంభ నిశుంభులను వధించడానికి పార్వతీదేవి దేహం నుంచి, కాటుక వంటి నల్లటి రంగుతో, కాళీమాత ఉద్భవించింది. కాళీమాత బలానికీ, శక్తికీ ప్రతినిధి. ప్రతి అవరోధాన్నీ చిన్నాభిన్నం చేసి, సాధించడానికి కావలసిన భావతీవ్రత ఈమె ఇస్తుంది. ఆమెకు ప్రేమ, శాంతి, దయ, మొదలైన శుభలక్షణాలు ఉంటాయి. అంతేగాని ఆమె కోళ్ళు, మేకలు వంటి బలులను కోరదు. నిజానికి కాళీమాత ధ్వంసం చేసేది సాధకుడిలోని కామ, క్రోధాది రాక్షస శక్తులను. క్షుద్రమాంత్రికులు ఉపాసించేది... ప్రాణమయ జగత్తులోని రాక్షసశక్తులు ధరించే కాళీ రూపాన్ని మాత్రమే.

మరునాడు ఒక బీద బ్రాహ్మణ యువకుడు యాచనకు వచ్చాడు. ఇంటిలోఉన్న భూత, ప్రేత, పిశాచాలనూ, అస్తవ్యస్త పరిస్థితులనూ, దరిద్రాన్నీ స్వీకరించమని రమణి, మేనమామ, మేనత్తలు పలికారు. నరసింహరాయుడు తన వెండి తాయెత్తును భిక్షగా ఇచ్చాడు. అప్పుడే స్మశానం నుండి తాను తెచ్చిన కపాలాలను తీసుకొమ్మని దొంగసాధువు చెప్పగా ఆ యాచకుడు సరే అన్నాడు. ఆ వచ్చిన బ్రాహ్మణుడు అదృశ్యమై దివ్య ప్రకాశం వచ్చి రమణి ఆరోగ్యవంతురాలైంది... నరసింహరాయుడికి ధైర్యం, బలం కలిగాయి... మేనమామకు వణుకు పుట్టింది... మేనత్తకు పక్షవాతం వచ్చి మాట పడిపోయింది... మాంత్రికుడికి ఒళ్ళంతా మంటలు, నోటి నుండి రక్తం కారి, అతని సర్వశక్తులూ ఉడిగిపోయాయి. ఆ దివ్య ప్రకాశం **పన్నెండు సంవత్సరాల** శ్రీపాద శ్రీవల్లభ రూపం



Sripada_Bk_13Sep11_PAP.pmd 46 9/13/2011, 3:28 PM

దాల్చింది. వారు పంచదేవపహాడ్‌లో రమణితో నరసింహరాయుడి వివాహంచేసి దివ్య అక్షతలను ప్రసాదించి, కాలాంతరంలో ధర్మగుప్తుడు, శంకరభట్టు వచ్చినప్పుడు వారికి కూడా కొన్ని అక్షతలను ఇమ్మని చెప్పారని నరసింహరాయుడు చెప్పి, అలాగే చేసాడు.

## అధ్యాయం - 34

## శరభేశ్వర వృత్తాంతం

**శం**కరభట్టు, ధర్మగుప్తులవారు ప్రయాణిస్తూ ఒక గ్రామాన్ని చేరారు. అక్కడ ఋణాన్ని తీర్చలేని ఒక బీద బ్రాహ్మణుని గృహాన్ని ఋణదాత జప్తు చేస్తుండగా చూసి, శంకరభట్టు అప్రయత్నంగా హామీ పడి, రెండు పక్షాల వ్యవధి అడగగా ఋణదాత ఒప్పుకుంటాడు. ఆ బీద బ్రాహ్మణుడి ఇంటిలో శంకరభట్టు, ధర్మగుప్తులవారు, బీద బ్రాహ్మణ కుటుంబం... శ్రీపాదులవారి భజన చేస్తూ ఉండగా... వేరే కొందరు కూడా అక్కడికి చేరి సంకీర్తనలో పాలుపంచుకుంటారు.

శంకరభట్టు హామీపడడం చూసిన ఆ ఊరి పంటకాపులు, అతడు జ్యోతిష్కుడనీ... ఒక మహాపురుషుడి శిష్యుడనీ భావించి... అతడు బాకీ తీరుస్తాడా?, లేదా? అని పందాలు కాయసాగారు. ఆ ఊరిలో ఉన్న శరభేశ్వర శాస్త్రి అనే పండితుడిని ప్రశ్న అడుగగా, అతడు శంకరభట్టు బ్రాహ్మణుడి అప్పు తీర్చలేడని జోస్యం చెప్పాడు. పంటకాపులు శంకరభట్టు గొప్పవాడా?, శరభేశ్వరశాస్త్రి గొప్పవాడా? అని మళ్ళీ పందాలు కాయసాగారు.

శరభేశ్వరశాస్త్రి చెల్లెలుకు తన భర్త చంపబడ్డాడని కల వచ్చింది. ఆమె తన అన్నను ప్రశ్నిస్తే, అతడు అది నిజమేననీ... ఆమె భర్తను దొంగలు చంపారనీ చెబుతాడు. ఆమె విలపిస్తూ ఉంటే, పందెగాళ్ళు ఆమెకు శంకరభట్టును ఆశ్రయించమని సలహా చెప్పారు. ఆమె తన మాంగల్యాన్ని కాపాడమని శంకరభట్టును ప్రార్థిస్తుంది. అతడు నరసింహరాయుడు తనకిచ్చిన శ్రీపాదులవారి మంత్రాక్షతలను ఆమెకు ఇచ్చి, ఆమె భర్త తిరిగి వస్తాడని చెప్పగా, మూడు రోజుల తరువాత అలాగే జరిగింది. శంకరభట్టు జోస్యం నిజమైనందుకు శరభేశ్వరశాస్త్రి బీద బ్రాహ్మణుడి బాకీని తాను తీర్చి, శంకరభట్టు, ధర్మగుప్తులకు ఆతిధ్యమిచ్చి, తన కధను ఇలా చెప్పాడు :



Sripada_Bk_13Sep11_PAP.pmd 47 9/13/2011, 3:28 PM

అతడు దశమహావిద్యలలో ఒకటైన ధూమావతీ దేవిని ఆరాధించేవాడు. జీవుల దైన్యావస్థలైన క్షుత్పిపాసలు, కలహాలు, దరిద్రాలకు ఈమె కర్త. ఈమె అనుగ్రహం ఉంటే రోగ, శోక, విపత్తులు నశించి, సంపదలు లభిస్తాయి. ఉచ్చాటన, మారణాదులను ఈతల్లి నివారిస్తుంది. చేతబడి మొదలైన వాటినుండి రక్షించడానికి ఈమె ఉపాసన చేస్తారు. శరభేశ్వరశాస్త్రి ఈమెను ఆరాధించి, ఆమె అనుగ్రహాన్ని పొంది, తరువాత ధనకాంక్ష కలిగి, విశేషంగా ధనాన్ని స్వీకరించడం ఆమెకు నచ్చలేదు. ఇంతలో ప్రాణమయ జగత్తులో ఉండే ప్రేతాత్మ సహాయంతో అతడు ప్రశ్నలను చెప్పడం ప్రారంభించాడు. ఇతడు స్వార్ధపరుడైనందువల్ల, ఆ ప్రేతాత్మ తప్పుడు జోస్యాన్ని చెప్పి, అతడిని అవమానాలపాలు చేసింది. కనుక ఇప్పటి నుంచి శంకరభట్టునే తన గురువుగా భావిస్తానని శరభేశ్వరుడు చెప్పగా, శ్రీపాద శ్రీవల్లభులు గాక వేరెవ్వరూ గురువులు కారనీ, శ్రీపాదులవారి నిర్ణయం ప్రకారమే దశమహావిద్యలలో ధూమావతి గురించి శరభేశ్వరుడి ద్వారా తమకు తెలియపరచబడిందని శంకరభట్టు చెప్పాడు.



ll Shri Dhumavati Maa ll



ll Shri Tara Maa ll

## అధ్యాయం - 35

### ఉగ్రతారాదేవి వివరణ

**శం**కరభట్టు, ధర్మగుప్తులు శరభేశ్వరశాస్త్రి నుండి సెలవు తీసుకుని ప్రయాణం చేస్తూ సిద్ధుడనే మహర్షి ఆశ్రమంలో ఆతిధ్యాన్ని పొందారు. ఆ సిద్ధుడు అతని కధను ఇలా చెప్పసాగాడు : అతడు తారాదేవి ఉపాసకుడు. మోక్షాన్ని ప్రసాదించి తరింపచేసేది కాబట్టి ఈ తల్లిని తారాదేవి అంటారు. భయంకరమైన విపత్తులనుండి రక్షించేది కాబట్టి, ఈమెను యోగులు ఉగ్రతారా రూపంలో కూడా ఆరాధిస్తారు. హయగ్రీవుడనే రాక్షసుడిని వధించడానికి, నీల విగ్రహరూపిణి అవడంచేత ఆమెను నీలసరస్వతి అని కూడా అంటారు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 48 9/13/2011, 3:28 PM

చైత్ర శుద్ధ నవమి రాత్రిని తారారాత్రి అంటారు. వాస్తవానికి ఈ దేవి నీలవర్ణంలో, త్రినేత్రాలతో, వ్యాఘ్రచర్మం, ముండమాలను ధరించి... చేతిలో కత్తెర, కపాలం, కమలం, ఖడ్గాలతో... శవరూపంలో ఉన్న శివుడి మీద ప్రత్యాలీఢముద్రతో ఆశీనురాలై ఉంటుంది.

మొట్ట మొదట తారోపాసన చేసినవాడు వశిష్టుడు. అతడు సిద్ధిని పొందిన మిథిల దేశంలోని మహిషి గ్రామంలో, ఉగ్రతారా పీఠాన్ని దర్శించి, బైటకు వచ్చిన సిద్ధుడు... ముద్దులు మూటగట్టే **పన్నెండు, పదమూడు సంవత్సరాల** బాలికను చూశాడు. ఆమె అందెల రవళి వినసొంపుగా ఉంది. ఇంతలో ఆమె బాలుడి రూపాన్ని పొంది, తన కాలి అందెలు బిగుతుగా ఉన్నాయి, వాటిని విప్పి అతని వద్దనే ఉంచుకోమనీ... అవి జీవశక్తి కలిగినవనీ... అతడు ఎక్కడికి వెళ్ళాలో అవే నిర్ణయిస్తాయనీ చెప్పి అంతర్ధానం అయ్యాడు.

అతడు పూరీ, సింహాచలమూ దర్శించి, పీఠికాపురాన్ని చేరి కుక్కుటేశ్వరుడినీ, స్వయంభూదత్తుడినీ దర్శించాడు. స్వయంభూదత్తుని విగ్రహం ఉన్న చోట పుట్టలోని దేవతా సర్పం దర్శనమిచ్చింది. వెంటనే అతని కుండలిని విజృంభించి, పిచ్చివాడి లాగా తారామాత నామోచ్చారణ చేస్తూ, నరసింహవర్మగారి ఇంటి దగ్గరకు రాగా, మహిషి గ్రామంలో దర్శనమిచ్చిన బాలుడు కనిపించి, జట్కాబండి ఎక్కి, తన నౌకరును కూడా ఎక్కించి, దానిని లాగమని సిద్ధుడిని ఆదేశించాడు. అతడు నానా అవస్థలు పడి లాగుతూ ఉంటే, ఆ బాలుడు ఎడ్లను తోలే కర్రతో గట్టిగా బాదుతూ, కర్కశంగా ప్రవర్తించసాగాడు. అతని శరీరం మీద రక్తం కారుతూ ఉంటే, బాలుడు వారి తాతగారి ఇంటికి చేరి, మిరపకారం తెచ్చి రక్తంపై అద్దాడు.



ఆ దివ్య బాలకుడి అమ్మమ్మ, పుణ్యరూపిణి అయిన, రాజమాంబను చూసిన వెంటనే సిద్ధుడి శరీరంలో మంటలు చల్లారాయి. నౌకరు జరిగింది వారి తాతగారు బాపనార్యులకు చెప్పగా శ్రీపాదులవారు " అవి రక్తం కాదు, చెమట " అనీ, " మిరపకారం కాదు, చందనపు పొడి " అనీ అనగానే అలాగే అయ్యింది. అప్పుడు శ్రీపాదులవారు ఇతడు గురు అనుమతితో కాకుండా, తనకు తోచిన విధంగా సన్న్యసించి, తల్లిదండ్రులకు పిండ ప్రదానం చేయలేదనీ...



Sripada_Bk_13Sep11_PAP.pmd 49 9/13/2011, 3:28 PM

అతని తల్లితండ్రులు నరసింహవర్మగారి నౌకరు దంపతులుగా జన్మించారనీ... 9 రోజులు వారికి సేవలు చేసి పితృదేవతల శాపాన్ని తొలగించుకోమనీ శెలవిచ్చారు. అలాగే చేసి, సిద్ధుడు ఉగ్రతారాసిద్ధి పొంది, జనులకు వ్యాధులను నయం చేసేవాడు. శ్రీపాదులవారి ఆదేశం ప్రకారం అతడు తన దగ్గర ఉన్న శ్రీపాదులవారి కాలి అందెలను శంకరభట్టు, ధర్మగుప్తులకు బహుమతిగా ఇచ్చాడు.

## అధ్యాయం - 36

## వేదాంతశర్మ వృత్తాంతం

**శం**కరభట్టు, ధర్మగుప్తులవారు శ్రీపాదులవారి కాలి అందెలను తీసుకుని ప్రయాణం సాగించారు. అందులోనుండి వినిపిస్తున్న సంగీతం వల్ల అనాహతం నుంచి ఇతర చక్రాలకు శక్తి ప్రసారం జరుగసాగింది. పంట భూములలో ఉన్న ఒక ఆశ్రమం నుండి 60 సంవత్సరాల వేదాంతశర్మ అనే మహర్షి, 30 సంవత్సరాల బంగారమ్మ అనే యోగిని వచ్చి వీరిని సాదరంగా లోపలికి తీసుకుపోయి ఆతిధ్యం ఇచ్చి, తమ కథను వివరించసాగారు.

వేదాంతశర్మ జన్మతః బ్రాహ్మణుడు, పీఠికాపుర నివాసి. మూడు వివాహాలు చేసుకున్నా గానీ ముగ్గురు భార్యలూ గతించారు. బంగారమ్మ, బంగారయ్య అనే వాళ్ళు చర్మకార దంపతులు. వాళ్ళకి శ్రీపాదులవారికి చర్మ పాదుకలను సమర్పించాలనే కోరిక ఉండేది. ఉన్నట్టుండి **పద్నాలుగేళ్ళ** శ్రీపాదులవారు వారి ఇంటిలో ప్రత్యక్షం కాగా, వారి పాదాల కొలతలు తీసుకున్నారు. వేదాంతశర్మ ఇంటిలో ఆవు చనిపోతే, దాని చర్మాన్ని బంగారమ్మ, బంగారయ్య దంపతులు శుద్ధి చేసి, శ్రీపాదులవారికి చర్మపాదుకలను తయారుచేశారు.

బ్రాహ్మణ పరిషత్తు కొన్ని ధర్మ నిర్ణయాల కోసం సమావేశమైంది. అప్పలరాజుశర్మ, బాపనార్యుల కుటుంబాలను తరిమివేసి, బ్రాహ్మణ పరిషత్తుకు వేదాంతశర్మ అధ్యక్షుడు కావాలన్నది అసలు కోరిక. బ్రాహ్మణ పరిషత్తులో ఆదిశంకరులను గురించి చర్చ ప్రారంభమైంది. అప్పుడు శ్రీపాదులవారు... ఆత్మ ఒకే సమయంలో మూడు నాలుగు శరీరాలలో ఉండి, మూడు నాలుగు జన్మల కర్మ ఫలాలను రహితం చేసుకోవడం గురించి తెలుపుతూ...

పంచపాండవులుగా దేవేంద్రుడు, ద్రౌపదిగా శచీదేవి అవతరించడాన్ని ఉదహరించారు. అప్పుడు వేదాంతశర్మ స్త్రీకి ఎక్కువమంది పురుషులను వివాహమాడే హక్కు లేదన్నాడు. దానికి శ్రీపాదులవారు మండోదరి తమోగుణ వాలికీ, రజోగుణ రావణుడికీ, సత్త్వగుణ విభీషణుడికీ భార్యగా ఉన్నప్పుడు తదనుగుణంగా వ్యవహరించడాన్ని ఉదహరించారు.

తరువాత వేదాంతశర్మ గురించి ఇలా చెప్పసాగారు : వేదాంతశర్మ ఆత్మ వేదాంతశర్మ అనే బ్రాహ్మణుడుగానూ, బంగారయ్య అనే చర్మకారుడిగానూ ఏక కాలంలో జన్మించాడు అనీ... అతని యొక్క స్త్రీ శక్తి అతని ముగ్గురు భార్యలు గానూ, ఆవు గానూ, బంగారమ్మ గానూ ఏక కాలంలో జన్మించింది అనీ... గతించిన అతని భార్యల యొక్క, ఆవు యొక్క చైతన్యం బంగారమ్మలో పూర్వమే కలిసిపోయింది అనీ తెలిపారు. అప్పుడు అందరూ చూస్తూండగానే బంగారయ్య ఆత్మజ్యోతి వేదాంతశర్మలో కలిసిపోయింది. అప్పుడు శ్రీపాదులవారు వేదాంతశర్మ ‘ బ్రాహ్మణుడా? ’, ‘ ఛండాలుడా? ’ తేల్చమన్నారు. బంగారమ్మ నుండి శరీర సౌఖ్యాన్ని పొందకుండా సంసారాన్ని చేయమనీ, ఇక నుంచి అతడు బంగారయ్య పేరునే పొందుతాడనీ తెలిపారు. అతడు ఆమెను తీసుకుని ఇక్కడకు వచ్చి జీవిస్తున్నాడు. మరుజన్మలో వారి సంతానమే కురుంగడ్డలో అర్చకులు అవుతారని శ్రీపాదులవారు వారిని అనుగ్రహించారు.

వారు దశమహావిద్యలలోని మాతంగిదేవిని అర్చించేవారు. మతంగముని ఆశ్రమంలో దేవతలకు అంబిక మతంగవనితా రూపంలో దర్శనం ఇచ్చినందువల్ల ఈమెను మాతంగి అంటారు. ఈమెను ఆరాధిస్తే గృహస్థజీవితం సుఖవంతమై పురుషార్థాలు సిద్ధిస్తాయి. ఆమెను రాజమాతంగి, కర్ణమాతంగి అని కూడా పిలుస్తారు. వేదాలలోని సరస్వతీదేవి, ఉపనిషత్తులలోని ఉద్గీత అయిన ఈమె, వైఖరీ వాక్కుకు సంబంధించింది. శ్రీపాదులవారు వారి ఆశ్రమంలో భౌతికంగా రాజమాతంగి రూపంలో దర్శనం ఇచ్చి వారిని అనుగ్రహించారు. వారు ఆరాధిస్తున్న మాతంగి విగ్రహం శ్రీపాదులవారి సంస్థానంలో ఔదుంబర వృక్షం



క్రింద, సిద్ధ పురుషులచేత అర్చించబడుతుందని కూడా తెలిపారు. బంగారయ్య, బంగారమ్మ దంపతులు శంకరభట్టు, ధర్మగుప్తులకు సదా సిద్ధ మంగళ స్తోత్రాన్ని చేయమని చెప్పి, వారి దగ్గర ఉన్న శ్రీపాదుల వారి కాలి అందెలను తీసుకొని, వారికి తమవద్ద ఉన్న చర్మ పాదుకలను ఇచ్చి పంపారు.

## అధ్యాయం - 37

## ఛిన్నమస్తాదేవి వర్ణన

**శం**కరభట్టు, ధర్మగుప్తులు శ్రీపాదులవారి చర్మపాదుకలతో అరణ్యం గుండా ప్రయాణం సాగిస్తూ, ఒక మర్రిచెట్టు నీడన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఛిన్నమస్తాదేవిని పూజించే కొంతమంది యోగినులు అక్కడకు వచ్చి, అది దేవభూమి అనీ, మగవారికి ప్రవేశం లేదనీ తెలిపి, వారు ధరించడానికి చీరలు, రవికెలను ఇచ్చారు. వారి శరీరాలలో మార్పులు వచ్చి స్త్రీలుగా మారిపోయారు. వారికి తినడానికి మాంసం, త్రాగడానికి మద్యం ఇచ్చి కాగడాలను వెలిగించి, భయంకరమైన నృత్యాలు చేయసాగారు.

శంకరభట్టు, ధర్మగుప్తులను బలి ఇచ్చి యోగినిలు రక్తపానం చేశారు. వీరి శరీరాలు విపరీతమైన మంటగా ఉండి మత్తు ఆవహించ సాగింది. ఇంతలో తెల్లవారగానే యోగినిలు గాలిలో కలిసిపోయాయి. వారి శిరస్సులు, మొండాలు తిరిగి అతికించబడి, స్త్రీ లక్షణాలు నశించి, పురుష దుస్తులు లభించాయి.


ఒక బాటసారి వారితో రాత్రి జరిగింది అంతా రహస్యమైన ఒక యోగప్రక్రియ అనీ, వారి శరీరాలలోని స్త్రీ తత్త్వం శుద్ధిచేయబడి, సుషుమ్నామార్గం తెరవబడిందనీ, చర్మదేహ చైతన్యం నుండి విడుదలై, దివ్యత్వంతో అనుసంధానమైందనీ, శ్రీపాదులవారి చర్మ పాదుకలు వారి దగ్గర ఉండడమే దానికి కారణమనీ చెప్పాడు.

ఒకసారి పార్వతీదేవి తన చెలికత్తెలతో మందాకినీ నదికి స్నానానికి వెళ్ళి, వారి ఆకలి తీర్చడానికి ఆమె తన శిరస్సును ఖండించుకుంటే, ఆమె కబంధం నుండి మూడు



Sripada_Bk_13Sep11_PAP.pmd 52 9/13/2011, 3:28 PM

రక్తధారలు ఎగసిపడతాయి. రెండింటిని ఆమె చెలికత్తెలు త్రాగగా, ఒక దానిని ఆమె స్వయంగా త్రాగుతుంది. ఖండించబడ్డ శిరస్సు ఆమె ఎడమచేతిలో పడుతుంది. ఆమెనే ' ఛిన్నమస్తాదేవి ' అంటారు. ఆమె నాభిలో యోని చక్రం ఉంటుంది. కృష్ణ (తమస్సు), రక్త (రజస్సు) గుణాలు ఆమె చెలికత్తెలు. శిరస్సును ఖండించి కూడా సజీవంగా ఉండడం యోగపరిభాషలో పరిపూర్ణ అంతర్ముఖత్వానికి ప్రతీక. శత్రువులను స్థంభింపజేయడానికి, వాళ్లపై విజయానికి, రాజ్య ప్రాప్తికి, దుర్లభమైన మోక్షప్రాప్తికి అర్ధరాత్రులలో ఈమెను ఉపాసిస్తారు. అగ్నిస్థానం అయిన మణిపూరకంలో ఈమెను ధ్యానిస్తారు. హిరణ్యకశిపుడు ఆరాధించినది ఈమెనే.



పరివర్తనశీల అయిన జగత్తులో, వృద్ధిక్షయాలు ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. క్షీణత్వం ఎక్కువై, వృద్ధి తగ్గినప్పుడు ఛిన్నమస్తాదేవి ప్రాధాన్యం వహిస్తుంది. క్షీణత్వం తగ్గి, వికాసం స్థాయి వృద్ధిచెందినప్పుడు ' భువనేశ్వరిదేవి ' ప్రకటించబడుతుంది. దశమహావిద్యల దశ విధ రూపాలనుండీ కూడా అవ్యక్త భువనేశ్వరిదేవి వ్యక్తమై, బ్రహ్మాండరూపాన్ని ధరిస్తుంది. కాళి నుండి కమల వరకూ వ్యక్త జగత్తులో ఉన్న శక్తులు... ప్రళయకాలంలో కమల నుండి క్రమంగా కాళీరూపంలో లయమైపోయి, మూలప్రకృతిగా మారిపోతుంది. అందుకని ఈమెను కాలుని జన్మదాత్రి అనికూడా అంటారు.






Sripada_Bk_13Sep11_PAP.pmd 53 9/13/2011, 3:28 PM

# అధ్యాయం - 38

## భగళాముఖీ ఆరాధన వివరణ

**శం**కరభట్టు, ధర్మగుప్తులు ప్రయాణిస్తూ ఒక బైరాగిని కలిసారు. అతడు వారి వద్ద ఉన్న శ్రీపాదుల చర్మపాదుకలను తనకు ఇచ్చి, తన వద్ద ఉన్న కాలనాగు మణిని స్వీకరించమని చెప్పాడు. అతడు బంగాళ దేశస్థుడు. దశమహావిద్యలలో ఒకటైన భగళాముఖి ఉపాసకుడు.

ఐహిక, పారలౌకిక, దేశ, సమాజాలయొక్క దుఃఖ, అరిష్ట, శత్రు నివారణలకోసం



ఈమెను ఆరాధిస్తారు. సత్యయుగంలో వచ్చిన భయంకరమైన తుఫానును స్థంభింప చేయడానికి చతుర్దశీ, మంగళవారం, అర్థరాత్రి సమయంలో శ్రీవిద్యామహాదేవి భగళాముఖిగా ఆవిర్భవించింది. ఆమెనే వైష్ణవీదేవి, బడబాముఖీ, జాతవేదముఖి, ఉల్కాముఖి, బృహద్భానుముఖి అని కూడా అంటారు. ఈమె పరమేశ్వరుని యొక్క సంహార శక్తి. దుష్ట శక్తులను, అంధ శక్తులను స్తంభింపచేసే స్తంభన శక్తి రూపిణి. సాధకుని పురోగతికి అడ్డుపడే శక్తులను స్థంభింపచేసి, వారి పురోగతికి తోడ్పడుతుంది. బ్రహ్మ, విష్ణు, పరశురాములు ఈ దేవిని ఉపాసించారు. బ్రహ్మ ఈ విద్యను సనకాది ఋషులకు ఉపదేశించాడు. ఈ దేవి ఆరాధన వలన వాక్శుద్ధి కలుగుతుంది. తిరుపతిలోని మూర్తిని బ్రహ్మ... భగళాముఖిగా బాలా రూపంలో అర్చించి... వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టాడు.

ఆ బైరాగి శ్రీపాదులవారు కాలాన్ని శాసించే ఆదిభైరవి, ఆదిభైరవుల సంయుక్త స్వరూపమనీ, జీవుల వికాస క్రమం వారి అధీనమనీ తెలిపాడు. శ్రీపాదులవారి చరితామృతాన్ని అధ్యయనం చేసేవారికి ఒక క్రమపద్ధతిలో వికాస కార్యక్రమం జరుగుతుంది కనుకనే... వారి జీవితంలో ఒక్కొక్క సంవత్సరంలోని ఒకటి, రెండు లీలలు మాత్రమే శంకరభట్టుకు చెప్పేవారు... అతని ప్రయాణంలో అతనికి తటస్థపడుతున్నారని కూడా



Sripada_Bk_13Sep11_PAP.pmd 54 9/13/2011, 3:28 PM

తెలిపాడు. బైరాగి పూర్వం తీర్థ యాత్రలు చేస్తూ, పీఠికాపురం వచ్చి, ముద్దులు మూటగట్టే బాలకుడి రూపంలోఉన్న శ్రీపాదులవారిని దత్తప్రభువులుగా తెలుసుకుని, తన ఇష్టదేవత అయిన భగళాముఖిగా దర్శించాడు. దానితో ఎనిమిది రోజులు... సమాధిస్థితిలో బ్రహ్మానందాన్ని అనుభవిస్తూ... పడివున్నాడు. బైరాగి సమాధి నుంచి బైటకు వచ్చిన తరువాత, శ్రీపాదులవారు అతనికి హస్తమస్తక సంయోగం చేసి, గొల్లల ఇంటిలో భిక్ష ఏర్పాటు చేస్తారు. బైరాగి గొల్ల వనిత లక్ష్మి, పురాణ పండితుడిని శ్రీపాదులవారు అనుగ్రహించిన విషయాన్ని చెప్పి, తన దగ్గర ఉన్న కాలనాగుమణిని వారికి ఇచ్చి, తాను శ్రీపాదులవారి చర్మపాదుకలను తీసుకున్నాడు.

## అధ్యాయం - 39

## నాగేంద్రశాస్త్రితో సమాగమం

**శం**కరభట్టు, ధర్మగుప్తులు ప్రయాణాన్ని సాగిస్తూ నాగేంద్రశాస్త్రి అనే నాగోపాసకుడి ఇంటిలో ఆతిధ్యాన్ని స్వీకరించి అతని కథను తెలుసుకున్నారు. అతడు శ్రీపాదులవారు **పదిహేను సంవత్సరాల** బాలుడుగా ఉన్నప్పుడు పీఠికాపురానికి పోయి, స్వయంభూదత్తుని మెడలో, మణి ఉన్న కాలనాగును చూశాడు. కాలాన్ని శాసించే కాలనాగులకు మణి ఉంటుంది. అవి నిరంతరం యోగధ్యానంలో ఉండి మానవులకు కనపడవు. కాలనాగుమణి అంగారకగ్రహ అశుభస్పందనలు నివారించి శుభాలను కలిగిస్తుంది. అతనికి మణిని పొందాలన్న ఆశ కలిగింది.

అతడు నరసింహవర్మగారి ఇంటి ప్రాంతం నుంచి పోతూంటే, శ్రీపాదులవారు అతడిని పిలిచి, అప్పుడే అక్కడ భూమిలో వర్మగారికి దొరికిన తామ్రపాదుకలను అతనికి ఇచ్చి, నాగేంద్రుని పీఠాన్ని స్థాపించి, ఈ పాదుకలను పూజ చేస్తూ, నాగదోష నివారణ కోసం, ఆదివ్యాధి పీడితులకు ఆ తీర్థాన్ని యిస్తే అవి నివారింపబడతాయని సెలవిచ్చారు.

పూర్వం శుంభ నిశుంభుల సంహార సమయంలో కాళీరూపంలో సంహారకారిణిగా ఉన్న దేవికి క్రోధ, ఆవేశాలు కలగడానికి కారణం... కాలాన్ని శాసించే కాలనాగులే.



Sripada_Bk_13Sep11_PAP.pmd 55 9/13/2011, 3:28 PM

ఆసమయంలో ఆమె శరీరం నుండి జాషోడశీ, దానినుండి త్రిపురభైరవి రూపాలు ఉద్భవించాయి. తాము శ్రీ మహావిష్ణువుగా ఆమెకు అన్న కనుక శివుని త్రిశూలాన్ని సంయోగపరచి, నాగమణులను సృష్టించి, అవి కాలనాగులచేత ధరింపబడే వరాన్నీ మరియు శివపార్వతుల ఆభరణాలుగా కాలనాగులు ఉండే వరాన్నీ ఇచ్చాననీ... పుట్టింటివారి సొమ్ము కలవందే నాగదోష నివారణ కాదనే నిబంధనను ఏర్పరిచాననీ తెలిపారు. ఇంకా అనేక బ్రహ్మాండాలు పుట్టి, స్థితిలో ఉండి, చివరకు లయించడం అంతా కాలాధీనంగా జరుగుతుందనీ... అటువంటి కాలమే తమ అధీనం అనీ... తమను ఆరాధించేవాళ్ళకు కాలపురుషుడు ఎల్లప్పుడూ అనుకూలిస్తాడనీ చెప్పారు. శంకరభట్టు, ధర్మగుప్తులు వచ్చినప్పుడు వారికి పాదుకలనిచ్చి, వారివద్ద నుండి మణిని గ్రహించమని శ్రీపాదులవారు అతనికి తెలిపారు అని నాగేంద్రశాస్త్రి శంకరభట్టు, ధర్మగుప్తులకు తెలిపి, అలాగే చేశాడు.

## అధ్యాయం - 40

### భాస్కరశాస్త్రితో సమాగమం

**శం**కరభట్టు, ధర్మగుప్తులవారు శ్రీపాదులవారి దివ్య పాదుకలతో ప్రయాణం చేస్తూ, శ్రీపాదులవారే స్వయంగా వారితో కలిసి ప్రయాణం చేస్తున్న అనుభూతులను పొందసాగారు. వారు త్రిపురాంతకం చేరి అక్కడి అర్చకస్వామి అయిన భాస్కరశాస్త్రి ఇంటిలో ఆతిథ్యాన్ని పొందారు. శ్రీపాదులవారి దివ్యపాదుకలను అతని పూజమందిరంలో పెట్టగానే, వాటి నుండి వెలువడిన



వాణి... భాస్కరశాస్త్రి మంత్రోపాసనా బలం వల్ల అవి స్వర్ణ పాదుకలుగా మారుతాయనీ... శ్రీపాదులవారు వాటిని ధరించి, కారణలోకంలోని దివ్యాత్మలను, హిరణ్యలోకంలోని మహా పురుషులను ఆశీర్వదించి, భూమికి 360 నిలువుల లోతున ప్రతిష్ఠించబడిన దర్బారులో కొలువు చేస్తారనీ... దానికి భూ ఉపరి భాగంలో ప్రాకృత పీఠికాపురంలో మహా సంస్థానంలో పాదుకలు ప్రతిష్ఠించబడతాయనీ... తెలిపింది.



Sripada_Bk_13Sep11_PAP.pmd 56 9/13/2011, 3:28 PM

భాస్కరశాస్త్రి పీఠికాపుర వాస్తవ్యుడే. షోడశీ రాజరాజేశ్వరీదేవి ఇతనికి స్వప్నంలోనే మంత్రదీక్షను ఇచ్చింది. ఆమె యొక్క చైతన్యం మన మనస్సుకూ, ఇచ్ఛకూ పైన ఆసీనురాలై ఉంటుంది. ఆమె వివేకానికి ప్రతీక. ఆలోచించే మనస్సు మేధాశక్తిగా మారకుండా వివేకంగా మారడానికీ... దివ్య జ్ఞానం, విశాల భావాలు కలగడానికీ ఆమె సహకరిస్తుంది. ఆమె అసంగత్వాన్ని కలిగి, సర్వ జీవులను అపారమైన కరుణతో ముందుకు నడిపిస్తుంది. ఆమె శక్తికి జ్ఞానమే కేంద్రం. శ్రీరాజరాజేశ్వరి శక్తిని పెంపొందించుకున్న సాధకులు తమ వివేక బలంతో విరోధశక్తులను నిర్మూలించుకోగలరు. మనం కర్తవ్య దీక్షనూ, సత్య శోధననూ ఎడతెగకుండా అవలంబిస్తే, ఆమె అనుగ్రహం కలిగి మనకు సత్య జ్ఞానబోధ అవుతుంది. శ్రీపాదులవారు భాస్కరశాస్త్రికి రాజరాజేశ్వరిగా దర్శనాన్ని ఇచ్చి, ప్రసాదాన్ని కూడా స్వీకరిస్తారు అని భాస్కరశాస్త్రి వారితో చెప్పాడు.


II Shri Shodashi Maa II

## అధ్యాయం - 41

## కుహనా పరివ్రాజక వృత్తాంతం

శ్రీపాద శ్రీవల్లభులలోఉన్న దేవీతత్త్వం గురించి చెపుతూ వారు మహాసరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి, రాజరాజేశ్వరి స్వరూపులనీ చెప్పి... పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ వాక్కులను వివరించారు భాస్కరశాస్త్రి. త్రిగుణాలు, త్రిలోకాలు, త్రిమూర్తులు మొదలయినవి త్రయములు. త్రయాలకు అధీశ్వరి త్రిపుర భైరవి. కాలుని విశేష అవస్థలవల్ల కలిగిన పరిస్థితులను శాంతింపచేయగల శక్తినే త్రిపురభైరవి అంటారు. త్రిపుటిని పురత్రయంగా చేసుకుని ఆమె ముల్లోకాలను పాలిస్తుంది. మనకు భౌతికమయ, ప్రాణమయ, మానసికమైన అస్తిత్వ స్థితులు, వాటికి అనుగుణంగానే ఆయాలోకాలు ఉన్నాయి.


II Shri Tripur Bharavi Maa II



Sripada_Bk_13Sep11_PAP.pmd 57 9/13/2011, 3:28 PM

ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందితే, మనం భౌతిక ప్రపంచంలో ఎలా జీవిస్తున్నామో... అలాగే ఆయా లోకాలలో కూడా జీవించగలం... అని వివరించిన తర్వాత, శ్రీపాదులవారు తానే దత్తుడనని ప్రకటించి పీఠికాపురాన్ని విడిచిపోవటం ఎట్లా జరిగిందో భాస్కరశాస్త్రి చెప్పసాగారు.

శ్రీపాదులవారికి **పదహారు సంవత్సరాలప్పుడు** పీఠికాపురానికి ఒక సన్యాసి వచ్చి, మండల దత్త దీక్షలను ఇచ్చి, భారీగా దక్షిణలు స్వీకరించసాగాడు. శ్రీపాదులవారు వెంకయ్య అనే పంటకాపు ఇంటికి వెళ్ళి, తాను దత్త దీక్షలను ఇస్తాననీ... ఏకరాత్రి దీక్ష చాలుననీ... యధాశక్తి దక్షిణను ఇవ్వవచ్చుననీ ప్రకటించగానే, అష్టాదశ వర్ణాలవారు దీక్షలను తీసుకున్నారు. ఆనాడే శ్రీపాదులవారు బాహాటంగా తానే దత్తుడనని ప్రకటించింది.

తరువాత వారు నరసింహవర్మ గారింటికీ, వెంకటప్పయ్య శ్రేష్ఠిగారి ఇంటికీ, బాపనార్యులవారి ఇంటికీ వెళ్ళి, మంగళ స్నానాలు చేసి, తల్లిదండ్రుల దగ్గరకు వచ్చారు.



వారు శ్రీపాదుల వివాహ ప్రస్తావన తేగా, అవధూతగా వచ్చిననాడే వివాహ ప్రస్తావన వస్తే ఇల్లు విడిచి పోతానని చెప్పాననీ, తమ యొక్క అనఘాలక్ష్మి సమేత దివ్య మంగళ దర్శనాన్ని ఇచ్చారు. అన్నలిద్దరినీ స్పృశించి వారి అంగవైకల్యాన్ని పోగొట్టారు. వారు శ్రేష్ఠిగారి, వర్మగారి, మల్లాదివారి మూడు వంశాల వారినీ, ఘండికోటవారినీ మరువనని మాట ఇచ్చారు. శ్రీధరరాజశర్మ సమర్థ రామదాసుగా జన్మించి, శివాజీగా జన్మించే నరసింహవర్మకు గురువు అవుతాడనీ... రామరాజశర్మ భవిష్యత్తులో శ్రీధర నామంతో గొప్ప యోగి అవుతాడనీ తెలిపారు.

శ్రీపాద శ్రీవల్లభరూపం కేవలం మాయాస్వరూపమేననీ... తాను సాక్షాత్తు దత్తుడనేననీ... బాధాసర్పదష్టులనూ, ఆదివ్యాధిపీడితులనూ తమ దివ్యలీలల ద్వారా ఉద్ధరించవలసి ఉందనీ చెప్పి, సావిత్రిపన్నం వేదపఠనం జరుగుతూండగా... వారు అందరూ చూస్తూండగానే



Sripada_Bk_13Sep11_PAP.pmd 58 9/13/2011, 3:28 PM

అంతర్ధానమై పోయారు. ఈ విధంగా శ్రీపాదులవారు పీఠికాపురాన్ని విడిచిపోవడం తటస్థించింది అని భాస్కరశాస్త్రి శంకరభట్టు, ధర్మగుప్తులకు వివరించారు.

## అధ్యాయం - 42

**మొట్టమొదటిసారిగా పీఠికాపురవాసులచేత "దత్త దిగంబర ! దత్త దిగంబర ! శ్రీపాద వల్లభ దత్త దిగంబర !" అనే నామస్మరణ ప్రారంభించబడి, విశ్వమంతా విఖ్యాతమవడం**

**భా**స్కరశర్మ ఇంకా ఇలా చెప్పసాగారు : శ్రీపాదులవారు ఏకరాత్రి దత్త దీక్షలను శూద్ర గృహంలో ఇవ్వడం, అంతర్ధానం అవడం, పీఠికాపురంలో చర్చనీయాంశమయ్యింది. కొందరు బ్రాహ్మణులు పైకి సానుభూతి ప్రకటిస్తూ, బాపనార్యులవారి, శ్రీపాదులవారి, శ్రేష్ఠిగారి, వర్మగారి ఇళ్ళకు వెళ్ళి, ప్రతిచోటా అందరూ మహదానందంతో ఉండడం, ఇంకా శ్రీపాదులు తమతో నిరంతరం స్థూల దేహంతో వారి వద్దనే ఉన్నారని చెప్పడంతో, పరిస్థితులు ఊహించిన దానికి భిన్నంగా ఉన్నాయని భావించారు. దత్త దీక్షలను ఇచ్చిన సన్యాసికి ఇది అంతా గుండెలలో గుబులు పుట్టించసాగింది.

ఇంతలో సన్యాసి దగ్గరకు మహారాష్ట్ర దేశం నుంచి నరసింహఖాన్ అనే వృద్ధ బ్రాహ్మణుడు వచ్చి, తన దగ్గర ఉన్న వరహాలను దక్షిణగా సమర్పించి, దత్త దీక్షను కోరాడు. సన్యాసి దీక్షను ఇవ్వడానికి అతని చేతిలో నీటిని పోయగానే ఒక తేలు కూడా వచ్చింది. వృద్ధ బ్రాహ్మణుడు సన్యాసితో... అతని తపఃఫలాన్ని అతడు తనకు ధారపోశాడు, తాను దానిని పీఠికాపురానికే ధారపోస్తున్నాననీ చెప్పి... అదృశ్యుడయ్యాడు. ఇంతలో ఒక బ్రాహ్మణుడు తేలు కుట్టిందని అరిచాడు. తేలు మంత్రం వేసినా, అభిషేకాలు చేసినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా బాధ తగ్గలేదు. అతని నోటిలో నుండి నురగలు వచ్చి, కుట్టింది తేలు కాదు పాము అనుకున్నారు. రకరకాల వదంతులు మొదలైనాయి. చివరకు దయ్యం అన్నారు. ఆ దెయ్యం నుంచి తప్పించుకోడానికి ప్రతి ఇంటి ముందు " ఓ దెయ్యమా ! రేపు రా ! " అని వ్రాసారు. వెంకయ్య అనే పంటకాపు... శ్రీపాదులవారు ఇచ్చిన



Sripada_Bk_13Sep11_PAP.pmd 59 9/13/2011, 3:28 PM



మంత్రాక్షతలను తేలు కరిచిన వాడికి ఇవ్వగానే... అతడు బాగయ్యాడు. దీనితో అందరికీ ఆ సన్యాసి మీద నమ్మకం పోయి, అతని దగ్గర ఉన్న దక్షిణ అంతా తీసుకొని పంపించేశారు. ఆ ధనంతో అష్టాదశ వర్ణాల వారికి కుక్కుటేశ్వర ఆలయానికి ఎదురుగా, అన్న సంతర్పణ జరిగింది. మొట్టమొదటిసారిగా జనులందరు **"దత్త దిగంబర! దత్త దిగంబర! శ్రీపాద వల్లభ దత్త దిగంబర!"** అనే దివ్య నామాన్ని జపించారు.

## అధ్యాయం - 43

## శ్రీ అనఘాలక్ష్మి వర్ణన

శ్రీ భాస్కర పండితులు శ్రీపాదులవారి దివ్యతత్త్వాన్ని ఇంకా ఇలా వివరించసాగారు: శ్రీపాదులవారు సృష్టిలోని సకల జీవరాసులలోని చైతన్యంతోనూ తాదాత్మ్యస్థితిలో ఉన్నారు. కానీ వారి స్పర్శ ఏ స్థాయి జీవరాసులలోనూ ఉండదు. వారు ఏఏ రూపాలుగా వ్యక్తపరచ బడుతున్నారో ఆ చైతన్యమే తామై, ఆయా రూపాలతో తాదాత్మ్యస్థితిలో ఉంటారు. శ్రీపాద శ్రీవల్లభ రూపం యతీశ్వర రూపం. వారు తమ తపః ఫలితాన్ని సృష్టికి ధారపోస్తారు. శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం మహా పవిత్ర అక్షర సత్యగ్రంథం. ప్రతి అక్షరంలోనూ యోగశక్తి, బీజాక్షర శక్తి నిండి, పారాయణ వలన భౌతిక స్థాయిలోని వాళ్ళకు శుభాలు, ఇహపర సుఖాలనూ, మహాయోగులూ, మహా పురుషులకు యోగ విభూతులనూ ఇస్తుంది అని వివరించారు.

అతీత స్థాయి, విశ్వ స్థాయి, వ్యక్తి స్థాయి అని మూడు స్థాయిలలో పరాశక్తి ఉంటుంది. సృష్టికి ముందు ఆమె అతీత స్థాయిలో ఉంటుంది. జీవులను సృష్టించి, స్థిరపరచి, విశ్వ స్థాయిలో ఉంటుంది. మానవ వ్యక్తిత్వానికీ, దివ్యప్రకృతికీ మధ్యవర్తిగా ఆమె వ్యక్తి స్థాయిలో పనిచేస్తుంది.

కాళి అనేది అజ్ఞానంలో, అంధ సంఘర్షణలో, ప్రతిదానినీ ఛిన్నాభిన్నం చేస్తూ పోయే విధ్వంసక శక్తి ... మహాకాళి అనేది ఉన్నత భూమికకు చెందిన బలానికీ, శక్తికీ ప్రతినిధి.



Sripada_Bk_13Sep11_PAP.pmd 60 9/13/2011, 3:28 PM

లక్ష్మి అనేది భౌతిక వస్తు సంచయానికి ప్రతీక... మహాలక్ష్మి అనేది భౌతిక జీవనాన్ని సౌందర్యభరితమైన దివ్యానంద దివ్యజీవనంగా మార్చగలిగే ఘనీభూతమైన మహాశక్తి.




వాక్కులలో, పనులలో నేర్పులకు సరస్వతి ప్రతీక... దివ్యజ్ఞానం, ఆత్మచైతన్య కర్మలను నిర్వహించే దివ్య నైపుణ్యానికి, స్పందనశీలమైన నాదస్వరూపానికి, మహాసరస్వతి ప్రతీక.

ఏ చైతన్యమైతే మహాలక్ష్మి, మహాసరస్వతి, మహాకాళీ రూపాలుగా వ్యక్తం అయ్యిందో... ఆ చైతన్యమే శ్రీపాద శ్రీవల్లభుల అనఘాలక్ష్మి స్వరూపం. త్రిమూర్తులను కలిగినది అనఘుని రూపం. అనఘాలక్ష్మి సమేత అనఘుడే శ్రీపాద శ్రీవల్లభులు. దత్తుడు సర్వదేవతా స్వరూపుడూ... అవతార సమాప్తి లేని చతుర్యుగ అవతారుడూ అయినందువల్ల... దశమహావిద్యల ఆరాధనా ఫలితం... శ్రీపాద శ్రీవల్లభ రూపంలోని దత్తారాధనవల్ల సిద్ధిస్తుందని శ్రీ భాస్కరశాస్త్రి చెప్పారు.

## అధ్యాయం- 44

## స్వర్ణపీఠికాపుర వర్ణన

శ్రీ భాస్కర పండితులు తిరిగి వివరించసాగారు : శ్రీపాదులవారు పీఠికాపురాన్నీ, తాము సంచరించిన ప్రాంతాలనూ జాగృతపరచి, భూచైతన్యాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి... పృథ్వీతత్త్వ యజ్ఞం ప్రారంభించారు. దీనివలన అక్కడి భూమి జాగృతమై ప్రజలు అక్కడకు ఆకర్షింపబడతారు. అంతేకాకుండా వారిలో గల శబ్ద, స్పర్శ, రూప, రస, గంధమైన భూతత్త్వం కూడా శుద్ధి చేయబడుతుంది.

భౌతిక పీఠికాపురం, భౌతిక కాశీ ఎలా ఉన్నాయో... అలాగే స్వర్ణ పీఠికాపురం, స్వర్ణ కాశీ అనేవి... చైతన్యంతో నిర్మించబడి ఉంటాయి. సాధకుడిలో ఆ చైతన్యానికి సంబంధించిన పదార్థం నిర్మించబడినప్పుడు... అతడు స్వర్ణపీఠికాపురవాసి, స్వర్ణకాశీవాసి



Sripada_Bk_13Sep11_PAP.pmd 61 9/13/2011, 3:30 PM

అవుతాడు. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలు పంచకోశాలు. మన చైతన్యం ఈ పంచకోశాల యాత్రను చేయడమే " పంచకోశయాత్ర " అవుతుంది. శ్రీపాదులవారి అనుగ్రహంతో సాధకుడికి పంచకోశయాత్ర చేయగలిగే శక్తి లభిస్తుంది. అందువల్లనే వారు పంచమహా యజ్ఞాలనూ వారి యోగశక్తితో నిర్వహించడానికి ప్రతీకగా, కురుంగడ్డ సమీపంలోని పంచదేవపహాడ్‌లో దర్బారు నిర్వహించారు. పుణ్య



నదులన్నీ పాపులైన మానవుల వల్ల అపవిత్రం అయినప్పుడు, మహాపురుషులు స్నానం చేయడం వల్ల తిరిగి పుణ్యవంతం అవుతాయి. అంతేకాకుండా మానవులలో రస స్వరూపంలో ఉన్న జలతత్త్వం శుద్ధి చేయడానికి జల యజ్ఞాన్ని చేయాలని సంకల్పించి, ప్రతిరోజూ గంగానదిలో స్నానం చేయుదలిచారు. వారి అవతారం యొక్క ముఖ్య ఉద్దేశ్యం... మహా యోగులనూ, సిద్ధులను అనుగ్రహించి, వారిద్వారా ధర్మాన్ని ఉద్ధరించడం.

శ్రీపాదులవారు చిన్న పిల్లవాడుగా ఉన్నప్పుడు ఒక సన్యాసి కుక్కుటేశ్వరాలయంలో ధ్యానంలో ఉండగా, అతనిని తీక్షణంగా చూసి అతడు అంతర్ముఖుడు అయ్యేటట్లు చేశారు. అప్పుడు అతడు తన రక్తంలో కూడా చిన్న చిన్న చేపలను పోలిన కణాలు ఉన్నట్లు, మూలాధారం దగ్గర ఉన్న వాసనలను గ్రహించే కణాలు కూడా చేప ఆకారంలోనే ఉన్నట్లు తెలుసుకుని... మత్స్యావతార ప్రక్రియ యొక్క అంతరార్థాన్ని గ్రహించాడు. మూలాధారం దగ్గర ఉన్న కణాలను గురించి జ్ఞానం కలిగితే సర్వ వాసనలను నియంత్రించగలిగే శక్తి కలుగుతుంది. పరాశర మహర్షి, మత్స్య గంధిని యోజన గంధిగా మార్చిన యోగ ప్రక్రియ కూడా ఇదేనని గ్రహించాడు. శరీరంలోని అనుభూతులన్నీ సువాసనా భరితంగా మారినట్లైతే, భౌతికంగా కూడా సువాసనలు వెదజల్లబడతాయి. ఆ రకంగానే పతివ్రతలు సువాసినులు అవుతారని తెలుసుకున్నాడు. అలాగే కూర్మం తన డిప్పలో శిరస్సును దాచుకున్నట్టు, మహాయోగి అంతర్ముఖుడై, యోగాభ్యాసం చేసి, కర్మ బంధం నుండి విడుదల పొందుతాడని కూర్మావతారాన్ని గురించి కూడా శ్రీపాదులవారు ఆ సన్యాసికి తెలియజేశారు అని భాస్కరపండితులు వివరించారు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 62 9/13/2011, 3:30 PM

## అధ్యాయం - 45

# శ్రీ హనుమంతులవారిని భూమిమీద అవతరించమని ఆదేశించడం

శ్రీ భాస్కర పండితులు తిరిగి కొనసాగించారు : శ్రీపాదులవారు మహాపుణ్యక్షేత్రం, సిద్ధులకు నెలవు అయిన కాశీలో గంగా స్నానానికి ప్రతి రోజూ యోగ మార్గంలో వస్తారు. తమ తరువాతి నరసింగ సరస్వతి అవతారంలో అక్కడే సన్యాస దీక్షను స్వీకరిస్తారు. గృహస్థులకు క్రియా యోగాన్ని బోధించడానికి శ్యామాచరణుడు ఇక్కడ జన్మిస్తాడు. హనుమంతుడిని అతని దగ్గరకు పంపి క్రియాయోగ దీక్షను ఇప్పిస్తానని అక్కడ ఉన్న ఋషులతో చెప్పారు. బదరికావనంలో నరనారాయణ గుహాలో అనేకమందికి క్రియాయోగ దీక్షను ఇచ్చి... ఊర్వశీ కుండంలో, ఋషి గంగలో స్నానంచేసి... సర్వేశ్వరానంద యోగిని ఆశీర్వదించి... నేపాళ దేశంలో హనుమంతులవారికి సీతా, రామ, లక్ష్మణ, భరత, శతృఘ్న సమేతంగా దర్శనాన్ని ఇచ్చి... అతడు అగ్ని బీజమైన 'రాం' మంత్రజపంతో కాలాత్మకుడు, కాలాతీతుడు అయినాడని... "శాయీ" అనే నామంతో అవతారాన్ని ధరించమనీ తెలిపారు.



హనుమ శివాంశ సంభూతుడు అయినా రామభక్తుడు. అరబ్బీ భాషలో ' అల్ ' అంటే శక్తి అనీ ... ' అహ్ ' అంటే శక్తిని ధరించినవాడు ' శాక్త ' అనీ అర్థం. కనుక అల్లా అంటే శివశక్తులని అర్థం. అందువలన మ్లేచ్ఛులకు ఆమోదయోగ్యమైన ' అల్లా ' నామాన్ని జపిస్తూ, హనుమ సాయి నామంతో శ్రీపాదులను శివశక్తిగా ఆరాధిస్తాడు. ' అల్లా మాలిక్ ' అంటే అల్లాయే యజమాని అని అర్థం. తన యొక్క భరద్వాజ గోత్రంలోనే హనుమ అవతరిస్తాడనీ... స్వామి సమర్థులుగా తాము దేహం విడిచే సమయంలో, సాయి తన అవతారం అని స్పష్టంగా తెలుపుతాననీ... కాలాతీతుడు అయినందువల్ల సాయుజ్యాన్నీ,



Sripada_Bk_13Sep11_PAP.pmd 63 9/13/2011, 3:30 PM

' నాధ ' శబ్దాన్నీ ఇచ్చి, ' సాయినాధుడి ' గా పిలవబడతాడు అనీ... ఆ రోజు దత్త జయంతిగా నిర్ణయించి, హనుమలోని చైతన్యాన్ని దత్త చైతన్యంగా మార్చేశారు.

అతనికి మ్లేచ్ఛ గురువుగా తనలో లీనమైన "మహబూబ్ సుభానీ" అనే జ్ఞాని "వారిష్ ఆలీషా" గా జన్మిస్తాడనీ... శ్యామాచరణుడు క్రియా యోగాన్ని బోధిస్తాడు అనీ... వెంకూసాగా పిలవబడే గోపాలరావు వైష్ణవ గురువు అవుతాడనీ తెలిపారు. జానకీమాత ఇచ్చిన మాణిక్య హారాన్ని హనుమ పారవేస్తే... దానిని తాము భద్రం చేసి ఉంచామనీ... ఆ మాణిక్య హారమే గురు స్వరూపమై మాణిక్య ప్రభువు అని పిలవబడతాడనీ శ్రీపాదులవారు తెలిపారు.

ఇక్కడ నుండి ద్రోణగిరి అనే సంజీవని పర్వతం దగ్గరకు, అక్కడ నుండి మహా యోగులకు కూడా దర్శించడానికి వీలుకాని, కల్కి ప్రభువు జన్మించే శంబల గ్రామానికి వెళ్ళి, అక్కడ ఉన్న స్ఫటిక పర్వతంలోని శుద్ధ జలాన్ని త్రాగినందువల్ల **16 సంవత్సరాల వయస్సులోనే వారి శరీరం నిలిచిపోయింది.** తరువాత గోకర్ణ క్షేత్రంలో మూడు సంవత్సరాలు అనేక దివ్య లీలలను చూపించి... శ్రీశైలానికి వెళ్ళి... యోగ మార్గంలో సశరీరంతో సూర్యమండలానికీ, ధృవ నక్షత్రానికీ, సప్తర్షి మండలానికీ, ఆర్ద్రా నక్షత్రానికీ వెళ్ళి... తిరిగి శ్రీశైలానికి 4 నెలల తరువాత వచ్చారు. ఆర్ద్రా నక్షత్రం నుంచి దివ్యజ్ఞాన యోగం అనే నూతన యోగాన్ని, శ్రీశైలంలోని సిద్ధ పురుషులకు బోధించారు. తరువాత కురుంగడ్డ అనే దివ్య స్థలాన్ని చేరారు అని భాస్కరపండితులు శంకరభట్టు, ధర్మగుప్తులవారికి శ్రీపాదులవారు పీఠికాపురాన్ని విడచి, కురువపురాన్ని చేరేవరకూ జరిగింది వివరించారు.







Sripada_Bk_13Sep11_PAP.pmd 64 9/13/2011, 3:30 PM

# అధ్యాయం - 46

## ధనగుప్తులవారింటికి వెళ్ళడం

శ్రీపాదులవారి పాదుకలపై మంత్రాక్షతలు వృద్ధి చెందాయి. భాస్కర పండితులు కొన్ని మంత్రాక్షతలను వారికి ఇచ్చారు. శంకరభట్టు, ధర్మగుప్తులవారు భాస్కర పండితుల దగ్గర సెలవు తీసుకుని ప్రయాణమయ్యారు. వారికి కొండవీడుకు వెళుతున్న ధనగుప్తులు అనేవారి పెళ్ళి బృందం కలిసింది. వారు ధనగుప్తులకు కొన్ని మంత్రాక్షతలను ఇచ్చారు. అప్పుడు ధనగుప్తులవారు, తాను మునుపు పీఠికాపురం పోయినప్పుడు శ్రీపాదులవారిని కలిసాననీ... వారు తనకు మంత్రాక్షతలు ఇచ్చిన బీద బ్రాహ్మణుడికి 11 వరహాలు దక్షిణ ఇమ్మనీ, అతనితోఉన్న వైశ్యప్రముఖుడి కుమారుడికి తన కుమార్తెనిచ్చి వివాహం చేయడానికి, నూరు వరహాలను ఇచ్చి నిశ్చయ తాంబూలాలను జరిపించమని చెప్పారనీ వారికి తెలిపారు.

కొండవీడులో ధనగుప్తుల కుమారుడి వివాహం జరిగింది. ఆ వివాహానికి ధర్మగుప్తులవారి కుటుంబం వచ్చింది. అక్కడే ధర్మగుప్తులవారి కుమారుడికీ, ధనగుప్తులవారి కుమార్తెకు నిశ్చయ తాంబూలాలు జరిగాయి. ధర్మగుప్తులకు నూరు వరహాలు, శంకరభట్టుకు 11 వరహాలు ధనగుప్తులవారు ఇచ్చారు. ధర్మగుప్తులవారు వ్యాపార నిమిత్తం కొండవీడులో కొంతకాలం ఉండదలిచారు. కనుక శంకరభట్టు విజయవాటిక (విజయవాడ) లోని ధనగుప్తులవారి బంధువుల ఇంటిలో బసచేసి, కృష్ణలో స్నానం చేసి, శ్రీకనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించాడు. అక్కడ ఒక సన్యాసి అతనికి కలిసాడు. ఇద్దరూ రాణ్మహేంద్రవరం (రాజమండ్రి) చేరి, గోదావరిలో స్నానం చేసి మార్కండేశ్వరుడినీ, కోటిలింగేశ్వరుడినీ దర్శించారు. మధ్యమధ్యలోని ఆలయాలను దర్శిస్తూ, వారు కొద్ది రోజులలో పీఠికాపురాన్ని చేరారు. వారికి బాపనార్యుల ఇంటిలో వసతి, భోజనం ఏర్పాటు చేయబడింది.



నరసింహవర్మగారు, వెంకటప్పయ్యశ్రేష్ఠిగారు, బాపనార్యులవారు, అప్పలరాజుశర్మ గారు అందరూ కలసి, శ్రీపాదులవారిని భౌతికంగా చూడాలని, 18 గుర్రపు బండ్లలో



Sripada_Bk_13Sep11_PAP.pmd 65 9/13/2011, 3:30 PM

పీఠికాపురం నుండి ఉదయమే కురుంగడ్డకు బయలుదేరారు. అందరికీ ఏదో తెలియని మత్తు ఆవహించింది. గుర్రాలు ఆకాశంలో పరుగెత్తుతున్నట్లు ఉంది. మధ్యాహ్న సమయానికి అందరూ పంచదేవపహాడ్ చేరారు. కలో, నిజమో తెలియని భ్రాంతికి లోనయ్యారు. అక్కడ శ్రీపాదులవారు దర్బారు చేస్తున్నారు. శ్రీపాదులవారిని వారి కన్నతల్లి సుమతీ మహారాణి కౌగలించుకుని ఏడ్చింది. శ్రీపాదులవారు తమ దివ్య హస్తంతో ఆమె కన్నీరు తుడిచారు.

## అధ్యాయం - 47

## శ్రీపీఠికాపురం నుండి పంచదేవపహాడ్‌కు విచిత్రంగా తన తల్లిదండ్రులనూ, ఆశ్రితులను రప్పించడం

శ్రీపాద శ్రీవల్లభుల దర్బారులో సమృద్ధిగా భోజనం పెట్టబడుతుంది. మిగిలిన ఆహారాన్ని జలచరాలకు కృష్ణానదిలో పోయించారు. వారందరినీ ఆవిధంగా రప్పించడం... తానే దత్తుడు అని తెలియ పరచడానికే... అని తెలిపారు. నరసింహవర్మగారిని శివాజీ మహారాజుగా సనాతన ధర్మాన్ని రక్షించవలసిందిగా ఆజ్ఞాపించారు.

వారి అమ్మమ్మలు వారి కళ్యాణాన్ని చూడాలన్న కోరికను వెలిబుచ్చగా, తాము కల్కిగా శంబలలో జన్మించి, సింహళంలో పద్మావతిగా జన్మించిన అనఘాలక్ష్మిని వివాహమాడినప్పుడు ఆ ముచ్చట తీరుస్తానని సెలవిచ్చారు. 18 గుర్రపుబళ్ళను ఒంటరిగా ఈడ్చుకొని వచ్చాననీ, ఆ కారణంగా చేతులు బొబ్బలెక్కాయని చూపిస్తే, వారి చేతులకు వెన్న రాసి వేడినీళ్ళు కాపడం పెట్టారు. అమ్మమ్మ తెచ్చిన హల్వాను తాను తిని, తమ అన్నలకు, చెల్లెళ్ళకు, భర్తలకు తినిపించి, వెంకయ్యను మిగిలిన అందరికీ పెట్టమనీ, వెండిగిన్నెను అతనిని తీసుకొమ్మనీ చెప్పారు.

వెంకావధానులు గారినీ, వారి ధర్మపత్నినీ, తన తల్లిగారినీ ఓదార్చారు. పసిపాపగా మారి సుమతీ మహారాణి పాలను త్రాగారు. వాసవి కూడా నెలల పాపగా పాలు త్రాగింది. ఆ విధంగా తల్లి దుఃఖాన్ని పటాపంచలు చేశారు. వెంకన్నతో ఈ దర్బారు ప్రదేశం భవనంగా మారుతుందనీ, అందులో గోవులు కూడా ఉంటాయనీ తెలిపారు. అక్కడ ఉన్న అందరికీ



Sripada_Bk_13Sep11_PAP.pmd 66 9/13/2011, 3:30 PM

మత్తు ఆవహించింది. లేచేసరికి శ్రీపాదులవారు, శంకరభట్టు, సన్యాసి తప్ప మిగిలిన అందరినీ క్షేమంగా పీఠికాపురానికి చేర్చారు.

# అధ్యాయం - 48

## పంచదేవ పహాడ్‌లో దర్బారు వివరణ

శ్రీపాదులవారు వారి దర్బారును పంచదేవపహాడ్‌లో గాని, కురుంగడ్డలో గాని, వారి ఇష్టాన్ని అనుసరించి నిర్వహించేవారు. పంచదేవపహాడ్‌లో నిర్వహించడానికి కృష్ణానదిలో నీటి మీద నడిచి వెళ్ళేవారు. వారు అడుగువేసేచోట పద్మం ఉదయించేది. తనకంటే పెద్దవారిని తల్లిలాగానూ, తండ్రిలాగానూ... చిన్నవారిని చెల్లిలాగానూ... ముసలివారిని తాతలాగానూ, అమ్మమ్మగానూ ఆప్యాయంగా పిలిచేవారు.



వారు ఆదివారంనాడు - యోగ విద్యనూ... సోమవారం నాడు - పురాణ గాధలనూ... మంగళవారం నాడు - ఉపనిషత్తుల గురించీ... బుధవారం నాడు - వేదార్ధాలనూ... గురువారం నాడు - గురుతత్త్వాన్నీ... శుక్రవారంనాడు - శ్రీవిద్యనూ... శనివారం నాడు - శివారాధనా మహాత్మ్యాన్నీ వివరించేవారు. ఆ తరువాత వచ్చినవాళ్ళ యోగక్షేమాలు విచారించి, ఆదివ్యాధులను నివారించడం, స్త్రీలకు పసుపు కొమ్ములను ఇవ్వడం చేసేవారు. ప్రతి రోజూ అన్న సంతర్పణ జరిగేది. గురువారం ప్రత్యేకంగా తీపి పదార్థం కూడా చేయించేవారు. కొంతమంది అదృష్టవంతులకు తామే వడ్డించడం, తినిపించడం చేసేవారు. ప్రతివారినీ విధిగా ప్రసాదాన్ని తీసుకోమని శాసించేవారు. భోజన పదార్థాలు చాలవనిపిస్తే తమ కమండలంలోని నీటిని వాటిపై చల్లితే, అవి అక్షయంగా అయ్యేవి. శంకరభట్టు వంటచేయడం, పాత్రలు తోమడం, భక్తుల సౌకర్యాన్ని చూడడం చేసేవాడు.

శంకరభట్టుతో వచ్చిన సన్యాసిని కాశీకి పోయి అక్కడే దేహం చాలించమని చెప్పారు. శంకరభట్టును రాత్రి కురుంగడ్డలోనే ఉండిపొమ్మనేవారు. రాత్రులలో దేవతలు



Sripada_Bk_13Sep11_PAP.pmd 67 9/13/2011, 3:30 PM

విమానాలలోనూ... హిమాలయ యోగులు కాంతిమయ శరీరాలతో కృష్ణపై నడచి వచ్చి... శ్రీపాదులవారిని సేవించేవారు. వారికి శ్రీపాదులవారే స్వయంగా భోజనం పెట్టేవారు.



ఏ యుగంలోనైనా ప్రపంచంలో లక్షా పాతిక వేల మంది సిద్ధ పురుషులు ఉంటారనీ... వారందరూ తన అంశలే అనీ... ఎవరిని ఆశ్రయించినా తన అనుగ్రహమే లభిస్తుందనీ... ఏ గురువుకు నమస్కరించినా అది ఆదిగురువైన తనకే చెందుతుందనీ... ఎవరిని ద్వేషించినా చివరకు అదీ తనకే చేరుతుంది కనుక ఎవ్వరినీ ద్వేషించవద్దనీ బోధించేవారు. కురుంగడ్డ విశేష మహిమాన్విత క్షేత్రమనీ... ఇక్కడున్న ఈశ్వరుడు జాగృతమూర్తి అనీ... దేవతలు, మహర్షులు జనుల కంటికి కనపడకుండా ఇక్కడ ఉంటారనీ... హృదయంలో భగవంతుడిని నిలుపుకొని, ధర్మ సమ్మతమైన కర్మలనే సదా ఆచరించమనీ తెలిపేవారు.

## అధ్యాయం - 49

## శ్రీపాదులవారు కర్మవిధ్వంసం చేసే విధానం

ప్రతి రోజూ గాడి పొయ్యి వెలిగించి, వంట చేసి, భక్తులకు ప్రసాదాన్ని వడ్డించడం అనే క్రియ ద్వారా అగ్ని యజ్ఞాన్ని ప్రారంభించారు. ఇంతకు ముందే పృథ్వీ యజ్ఞం, జల యజ్ఞం ప్రారంభించారు. ఈ అగ్ని యజ్ఞాన్ని ఇంకొక 9 సంవత్సరాలు... అంటే శ్రీపాదులవారికి 30 సంవత్సరాలు వచ్చే వరకూ... జరుపుతానని తెలిపారు. దీని ద్వారా కర్మలను స్థూల రూపానికి రానిచ్చి, దగ్ధం చేయడం జరుగుతుంది. ఆ తరువాత 3 సంవత్సరాలు వారు తేజోమయ రూపంలో ఉంటారు. అప్పుడు భక్తులు ఎవరి వంటను వారే చేసుకొంటారు. తనకు 33 సంవత్సరాల తరువాత అగ్ని యజ్ఞం అవసరం ఉండదనీ... భక్తుల సూక్ష్మ, కారణ శరీరాలను అంటి ఉన్న కర్మలను... తాము తమ యొక్క యోగాగ్ని చేతనే దగ్ధం కావిస్తామనీ... శ్రీపాదులవారు చెప్పారు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 68 9/13/2011, 3:30 PM

వారు భక్తుల కర్మలను కట్టెలకు ఆకర్షించి, వాటిని దగ్ధం చేయడం ద్వారానూ... ప్రత్యేకమయిన పదార్థాలను, కాయ గూరలను, పప్పులను వారిచే తెప్పించి, ఆ పదార్థాలతో రుచికరమైన వంటలను చేయించి, భక్తులచే తినిపించి, వారి కర్మ దోషాలను తొలగించే వారు. ఆవు నేతితో దీపాలు వెలిగించీ, దర్బారులోని వంటకాలకు నేతిని ఉపయోగించీ, గృహాలలో అఖండ దీపాలను వెలిగించీ, ఇంకా అనేక పద్ధతుల ద్వారా కూడా కర్మ పరిహారం చేసేవారు. ఒక నూతన దంపతులు దర్బారుకు వచ్చినప్పుడు భర్త మరణిస్తే, భార్య మంగళసూత్రాన్ని అమ్మి, ఆ సొమ్ముతో భర్త బరువు కట్టెలను వంటకు వినియోగించి, ఆమె భర్తను సజీవుడిగా చేశారు. ఒక బీద బ్రాహ్మణుడు దరిద్ర బాధకు తాళలేక ఆత్మహత్య



చేసుకోదలిచాడు. అతడు శ్రీపాదుల దర్శనానికి వస్తే, వారు మండుతున్న కొరివితో కాల్చడం ద్వారా బ్రాహ్మణుని ఆత్మహత్య ఆలోచనలను పోగొట్టి, ఆ కొరివిని భద్రపరచుకొమ్మని చెప్పారు. అతడు అలాగే చెయ్యగా అది బంగారంగా మారి అతని దారిద్ర్య బాధ తీరింది.

## అధ్యాయం - 50

## నామస్మరణ మహిమ

**మా**నవుడు ఒక వాక్కును ఉచ్చరించేటప్పుడు ప్రకృతిలోని కొన్ని గుణాలు రెచ్చగొట్టబడి, పంచభూతాల మీద దుష్ప్రభావాన్ని చూపి, వాయు మండలం కలుషితమై, తద్వారా మనిషి పాప కర్ముడు అవుతూంటాడు. వీటి నుంచి విముక్తుడు కావాలంటే మనోవాక్కాయ కర్మలలో త్రికరణశుద్ధి కలిగి ఉండాలి. మనస్సులో తలచిందే వాక్కులో రావాలి. వాక్కులో వచ్చిందే కర్మలో ఉండాలి. భగవంతుడి నామ స్మరణ చేస్తూంటే వాక్కులు పవిత్రమవుతాయి. భగవంతుడి మీద మనస్సు లగ్నమైతే మనస్సు పవిత్రమవుతుంది. మనస్సూ, వాక్కూ పవిత్రమైతే, పవిత్ర కర్మ చెయ్యడానికి ప్రేరణ కలుగుతుంది. నామ స్మరణ వల్ల వాయుమండలం అంతా పవిత్రం, పరిశుద్ధం కావించబడుతుంది. కనుక



Sripada_Bk_13Sep11_PAP.pmd 69 9/13/2011, 3:30 PM

శ్రీపాదులవారు వాయుయజ్ఞాన్ని ప్రారంభించి " దిగంబరా ! దిగంబరా ! శ్రీపాద వల్లభ దత్త దిగంబర ! " అనే నామస్మరణను మూడు రాత్రుళ్ళు, మూడు పగళ్ళు కురుంగడ్డలో చేయించారు. అప్పుడు మాత్రమే రాత్రిపూట కురుంగడ్డలో నివశించడానికి ప్రజలకు అనుమతి ఇచ్చారు.

జనులు వాగ్బాణాలతో ఇతరులను నొప్పిస్తే వ్యాధి పీడితులవుతారు. వారికి నామ పారాయణను మించిన మందు లేదు. భౌతికంగా అనేక సంవత్సరాలు బాధలు పడవలసిన దుష్కర్మ యోగాన్ని కూడా... శ్రీపాదులవారు మానసికంగా కలలలో అనుభవింపచేసి... కర్మ విముక్తులను కావిస్తుండేవారు.

## అధ్యాయం - 51

## గ్రంధపారాయణ మహిమ

**ఆ**శ్వయుజ కృష్ణ ద్వాదశి, హస్తా నక్షత్రం నాడు, శ్రీపాదులవారు శంకరభట్టుతో తాము గుప్త రూపంలో ఉండే సమయం ఆసన్నమైందనీ... కురవపురంలో తాము గుప్త రూపంలో తిరుగుతుంటామనీ... చెప్పారు. అతడు వారికి ఎంతో సేవ చేసినందువల్ల తమ చెక్క పాదుకలను బహుమతిగా ఇచ్చారు. మూడు సంవత్సరాల వరకూ ఇక్కడే ఉండమని చెప్పి, తాము తేజోమయ రూపంలో దర్శనమిస్తూ, యోగ రహస్యాలను వివరిస్తామని చెప్పారు.

అతడు రచిస్తున్న " శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం " అనే మహా పవిత్ర గ్రంధం అక్షర సత్యగ్రంధమై, భక్తులపాలిట కల్పతరువు కాగలదనీ... దీనిని పారాయణ చేయడం ద్వారా మనోమయ ప్రపంచం సరిచేయబడుతుందనీ... అతని సంస్కృత ప్రతి పీఠికాపురంలోని శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలోని ఔదుంబరవృక్షం క్రింద, అనేక నిలువుల లోతున, శబ్దరూపంగా నిలిచి ఉంటుందనీ... దీని యొక్క తెలుగు అనువాదం బాపనార్యులవారి 33వ తరంలో వెలుగులోకి వస్తుందనీ... ఏ భాషలో దీనిని చదివినా దివ్యానుభవాలు, రక్షణ ఒకే విధంగా ఉంటుందనీ తెలిపారు. మూడు సంవత్సరాల తరువాత



Sripada_Bk_13Sep11_PAP.pmd 70 9/13/2011, 3:30 PM

వచ్చే ఆశ్వయుజ కృష్ణ ద్వాదశినాడు అతడు రచించిన శ్రీపాద శ్రీవల్లభ చరితామృతాన్ని తన పాదుకల వద్ద చదివి వినిపించమనీ, ఆ రోజు దర్శనానికి వచ్చేవారందరూ ధన్యులనీ తెలిపారు.



అనంతరం అందరికీ మంగళమయ ఆశీర్వాదాలను అందించి, శ్రీపాద శ్రీవల్లభ మహా ప్రభువులు కృష్ణానదిలోకి దిగి అంతర్ధానమయ్యారు. వారి చెక్క పాదుకలను శంకరభట్టు గుండెలకు హత్తుకుని, తల్లిని కోల్పోయిన పసిబిడ్డలాగా, వెక్కివెక్కి ఏడ్చి సొమ్మసిల్లి పోయాడు. మెలకువ వచ్చిన తరువాత కృష్ణలో స్నానం చేసి ధ్యానం చెయ్యగా, శ్రీపాద శ్రీవల్లభులు తేజోమయ రూపంలో దర్శనం ఇచ్చారు.

## అధ్యాయం - 52

## శంకరభట్టు యోగానుభవ నిరూపణ

**శం**కరభట్టు మూడు సంవత్సరాలపాటు, ప్రతి రోజూ అర్ధరాత్రి సమయంలో, శ్రీపాద శ్రీవల్లభులవారి దివ్య తేజోమయ దర్శనాన్ని పొందేవాడు. అతడు తన యోగానుభవాలను ప్రత్యేకంగా ఒక పుస్తకంగా వ్రాసాడు. దానిని హిమాలయాలలో ఉండే యోగి ఒకరు తీసుకుని పోయారు. శ్రీపాద శ్రీవల్లభులవారి ఆజ్ఞ మేరకు మాత్రమే ఆవిధంగా జరిగింది.

## అధ్యాయం - 53

## శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం పీఠికాపురాన్ని చేరే విధానం

**శం**కరభట్టు వ్రాసిన సంస్కృత " శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం " శ్రీపాదులవారి మేనమామల వంశంలో కొంతకాలం ఉంటుంది. తరువాత దీనికి తెలుగు అనువాదం చేయబడుతుంది. తరువాత శంకరభట్టు వ్రాసిన సంస్కృత ప్రతిని, గంధర్వులు శ్రీపాదులవారి జన్మ స్థలంలో, కొన్ని నిలువుల లోతున ఉంచుతారు. అక్కడ దానిని సిద్ధయోగులు పఠిస్తారు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 71 9/13/2011, 3:30 PM

బాపనార్యుల 33వ తరంలో తెలుగు ప్రతి వెలుగులోకి రావడానికి ముందు, దానికి నియమించ బడిన వ్యక్తి దానిని (పాత ప్రతిని) విజయవాటిక (విజయవాడ) లోని కృష్ణానదిలో నిమజ్జనం చెయ్యాలి. తరువాత పీఠికాపురంలో శ్రీపాదులవారి మహాసంస్థానం ఏర్పడిన పవిత్ర ప్రదేశంలో " శ్రీపాద శ్రీవల్లభ చరితామృతం " తెలుగు ప్రతిని పారాయణ చేసి, శ్రీచరణాలకు సమర్పించాలి. పారాయణ మధ్యలో వారికి గాణగాపురం నుంచి ప్రసాదం అయాచితంగా అందజేయబడుతుంది. ఇది అంతా శ్రీపాద శ్రీవల్లభులవారు శంకరభట్టుకు తేజోమయరూపంలో దర్శనమిచ్చి తెలిపిన దివ్య వచనం.

## శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం

## సమాప్తం

స్వస్తి ః ప్రజాభ్య ః పరి పాలయంతామ్ న్యాయేన మార్గేణ మహీం మహీశా ।
గోబ్రాహ్మణేభ్య ః శుభమస్తు నిత్యమ్ లోకా సమస్తా ః సుఖినోభవంతు ॥

అసతోమా సద్గమయ । తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ ॥

సర్వేషాం స్వస్తిర్భవతు । సర్వేషాం శాంతిర్భవతు
సర్వేషాం పూర్ణం భవతు । సర్వేషాం మంగళం భవతు ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః



శ్రీపాద శ్రీవల్లభులు

# అనుబంధం

## శ్రీపాద శ్రీవల్లభ చరితామృతంలో చెప్పబడిన పౌరాణిక, ఐతిహాసిక, ఆధ్యాత్మిక విశేషాలు, ఆనాపానసతి ధ్యానం

# సిద్ధమంగళ స్తోత్రం

శ్రీమదనంత శ్రీవిభూషిత అప్పలలక్ష్మీనరసింహరాజా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

శ్రీవిద్యాధరి రాధ సురేఖా శ్రీరాఖీధర శ్రీపాదా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

మాతాసుమతీ వాత్సల్యామృత పరిపోషిత జయ శ్రీపాదా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

సత్యఋషీశ్వర దుహితానందన బాపనార్యనుత శ్రీచరణా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

సవితృకాఠకచయన పుణ్యఫల భరద్వాజ ఋషి గోత్రసంభవా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

దో చౌపాతీ దేవ్ లక్ష్మీ ఘన సంఖ్యాబోధిత శ్రీచరణా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

పుణ్యరూపిణీ రాజమాంబసుత గర్భపుణ్యఫల సంజాతా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

సుమతీనందన నరహరినందన దత్తదేవ ప్రభు శ్రీపాదా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥

పీఠికాపుర నిత్యవిహారా మధుమతి దత్తా మంగళరూపా ।
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీమదఖండ శ్రీవిజయీభవ ॥



Sripada_Bk_13Sep11_PAP.pmd 74 9/13/2011, 3:30 PM

## శ్రీపాదులు భక్తులకు తెలిపిన ద్వాదశ అభయవాక్యాలు

1) నా చరిత్ర పారాయణ చేసే ప్రతిచోట నేను సూక్ష్మరూపంలో ఉంటాను.

2) మనోవాక్కాయకర్మలతో నాకు అంకితమైన వారిని నేను కంటికి రెప్పలాగా కాపాడుతూంటాను.

3) శ్రీ పీఠికాపురంలో నేను ప్రతినిత్యం మధ్యాహ్నం భిక్ష స్వీకరిస్తాను. నా రాక దైవరహస్యం.

4) సదా నన్ను ధ్యానించేవారి కర్మలను ... అవి ఎన్ని జన్మజన్మాంతరాల నుండి ఉన్నవి అయినా ... అన్నింటినీ భస్మీపటలం కావిస్తాను.

5) 'అన్నమో రామచంద్రా ' అని అలమటించేవారికి అన్నం పెడితే నేను ప్రసన్నమౌతాను.

6) నేను శ్రీపాద శ్రీవల్లభుడను ! నా భక్తుల యింటిలో మహాలక్ష్మి తన సంపూర్ణకళలతో ప్రకాశిస్తుంది.

7) నువ్వు శుద్ధ అంతఃకరణం కలవాడివి అయితే నా కటాక్షం సదా నీ మీద ఉంటుంది.

8) నువ్వు ఏ దేవతాస్వరూపాన్ని ఆరాధించినా, ఏ సద్గురువును ఆలంబనంగా చేసుకున్నా నాకు సమ్మతమే !

9) నువ్వు చేసే ప్రార్థనలన్నీ నాకే చేరతాయి. నువ్వు ఆరాధించే దేవతాస్వరూపం ద్వారానూ, నీ సద్గురువు ద్వారానూ, నా అనుగ్రహం నీకు అందచేయబడుతుంది.

10) శ్రీపాద శ్రీవల్లభుడంటే పరిమితమయిన యీ నామరూపాలు మాత్రమే కాదు. సకలదేవతా స్వరూపాలనూ, సమస్తశక్తులనూ అంశలుగా కలిగిన నా విరాట్‌స్వరూపాన్ని అనుష్ఠానం ద్వారా మాత్రమే నువ్వు తెలుసుకోగలవు.

11) నాది యోగ సంపూర్ణ అవతారం. మహాయోగులు, మహాసిద్ధపురుషులు సదా నన్ను ధ్యానిస్తారు. వారందరూ నాయొక్క అంశలే.

12) నువ్వు నన్ను ఆలంబనగా చేసుకుంటే నేను నీకు ధర్మమార్గాన్నీ, కర్మమార్గాన్నీ బోధిస్తాను ... నువ్వు పతితుడివి కాకుండా సదా నేను కాపాడతాను.

## 1. శ్రీమహావిష్ణువు - పరమేశ్వరి

పూర్వం శర్వాణి గర్భం ధరించినప్పుడు కోరిన కోరిక ప్రకారం, పరమేశ్వరుడు ఆమెకు పురుష అనుభవాన్ని అనుగ్రహించగా, ఆమె శ్రీమహావిష్ణువుగా మారింది. గర్భస్థ శిశువు బ్రహ్మగా, శ్రీమహావిష్ణువు నాభికమలం నుంచి ఉద్భవించాడు. తర్వాత శ్రీమహావిష్ణువు తన శరీరం నుంచి శర్వాణిని తిరిగి సృష్టించినందువల్ల వాళ్ళు అన్నాచెల్లెళ్ళు అయ్యారు.

( అధ్యాయం - 1 )

## 2. ధర్మశాస్త - అయ్యప్ప



శ్రావణ పూర్ణిమనాడు పార్వతీదేవి శ్రీమహావిష్ణువుకు రక్షాబంధనం చేసి, పతి క్షేమాన్ని కోరినందువల్ల, భస్మాసురుడి నుంచి పరమేశ్వరుడిని రక్షించడానికి శ్రీమహావిష్ణువు మోహిని అవతారాన్ని ధరించాడు. మోహినీ శంకరుల సంతానమే ధర్మశాస్త. ఇతడే కలియుగంలో అయ్యప్పగా అవతరించాడు. ధర్మశాస్త సాక్షాత్తు శ్రీమహావిష్ణువే. ధర్మశాస్త జన్మించిన తరవాత మోహిని అదృశ్యమై, మహావిష్ణు రూపంలో బ్రహ్మ, రుద్రులు లీనమవడంచేత అది దత్త రూపంగా కూడా అయింది. అంతేకాక ధర్మశాస్త రూపంలో గణపతి, షణ్ముఖుడు విలీనమైనందువల్ల కూడా అది దత్తరూపమే.

( అధ్యాయం - 1 )

## 3. మీనాక్షి - సుందరేశ్వరులు



పూర్వం పాండ్యదేశంలోని కదంబవనంలో ఉన్న మహిమాన్వితమైన శివలింగం వలన దేవేంద్రుడి పాప ప్రక్షాళన కాగా, అతడు ఆ స్వయంభూ శివలింగానికి ఆలయాన్ని నిర్మించాడు. ధనంజయుడు అనే ఒక వ్యాపారి ఆ ఆలయాన్ని గురించి, రాజైన కులశేఖర పాండ్యుడికి తెలియజేస్తే, ఆ రాజు అక్కడ మధురా నగరాన్ని నిర్మించాడు. శివజటాజూటం నుంచి ఆవిర్భవించిన వేగవతీ నది ఆ నగరాన్ని మరింత పవిత్రపరుస్తున్నది. కులశేఖర పాండ్యుడి కుమారుడైన మలయధ్వజుడికి పుత్రకామేష్టి యజ్ఞ గుండం నుంచి మూడేళ్ళ బాలికగా మీనాక్షీదేవి



Sripada_Bk_13Sep11_PAP.pmd 76 9/13/2011, 3:30 PM

ఆవిర్భవించి, మహావిష్ణువు కన్యాదానం చెయ్యగా, సుందరేశ్వరుడిని వివాహమాడింది.

( అధ్యాయం - 1, 2 )

## 4. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పురాణం

ధనంజయుడనే వ్యాపారి ఇంద్రప్రతిష్ఠతమైన శివలింగాన్ని గురించి వర్తమానాన్ని కులశేఖర పాండ్యుడికి తెలియచేసి మహా పుణ్యాన్ని పొంది, దాని ఫలితంగా బృహత్ శిలా నగరానికి (పెనుగొండ) రాజైన కుసుమశ్రేష్ఠిగా జన్మించాడు. ఇతడే పూర్వం జగన్మాత భక్తుడు అయిన సమాధి అనే తపస్వి కూడా. కుసుమశ్రేష్ఠి శ్రీకృష్ణ పరమాత్మ సమకాలికుడైన అగ్రసేన మహారాజు యొక్క వంశీకుడు.



వీరికి రాజగురువు బ్రహ్మదేవుడి అంశతో జన్మించిన భాస్కరాచార్యులవారు. వీరు పూర్వకాలంలోని లాభాది మహర్షులు మరియు శ్రీకృష్ణుని పెంచిన నందులు. భాస్కరాచార్యులు తరువాత శ్రీపాదులవారి తాతగారైన మల్లాది బాపనావధానులుగా జన్మించారు.

పుత్రకామేష్ఠి యాగ ఫలితంగా కుసుమశ్రేష్ఠి, కౌసుంబి దంపతులకు జగన్మాత వాసవి పేరుతో వైశాఖ శుద్ధ దశమి, శుక్రవారం, పునర్వసు నక్షత్రంలో జన్మించింది. ఈమెకు కవల సోదరుడుగా నందీశ్వరుడి అంశతో విరూపాక్షుడు జన్మించాడు. ఇతడు పూర్వం



శిలలను ఆహారంగా తీసుకున్న శిలాదుడు అనే మహర్షి. విరూపాక్షుడిలో శ్రీపాదులవారు తమ ఒక అంశను నిక్షిప్తం చేసారు. జగన్మాత పూర్వం పరమేశ్వరుడి కోసం తపస్సు చేసిన శిల మీదనే జేష్ఠశిలానగరంలో (బృహత్‌శిలానగరం, పెనుగొండలో) కుసుమశ్రేష్ఠి కోటను నిర్మించాడు.

పూర్వం రావణుడు ఆత్మలింగం కోసం ప్రార్థించినప్పుడు కోరరాని కోరిక కోరగా, అంబిక కాళి రూపంలో అతనిని అనుసరించింది. ఆపైన ఆత్మలింగం కూడా గోకర్ణంలో భూస్థాపితం అయ్యింది. కలియుగంలో రావణుడి అంశతో విష్ణువర్ధన విమలాదిత్యుడు అనే మహారాజు జన్మించి, కామ మదోన్మత్తుడై వాసవాంబికను కోరగా, 102 గోత్రాల



Sripada_Bk_13Sep11_PAP.pmd 77 9/13/2011, 3:30 PM

దంపతులతో సహా, అంబిక తన వారందరి యొక్క దౌర్భాగ్యాన్ని తనపై ఆకర్షించుకుని, అగ్నిప్రవేశం చేసింది. విష్ణువర్ధన విమలాదిత్యుని తల వెయ్యి ముక్కలు అయింది.

( అధ్యాయం - 1, 2, 4, 26, 28, 29, 32 )

## 5. ధృవుడు - ఏసు ప్రభువు

తండ్రి అంకపీఠాన్ని ఎక్కాలన్న (ఒడిలో కూర్చోవాలన్న) కోరికతో శ్రీమన్నారాయణుడి గురించి ధృవుడు తపస్సు చేశాడు. పితృ ప్రేమకు పరితపించిన ఆ పసివాడికి జగత్ప్రభువు తన పితృ ప్రేమను, అంక పీఠికను (ఒడిని) యిచ్చి అనుగ్రహించినందువల్ల... దైవాన్నే



అతడు తన తండ్రి అని నమ్మాడు. కలియుగంలో ధృవుడే క్రీస్తు ప్రభువుగా జన్మించాడు. మరియ అనే కన్యకు శ్రీవాసవాంబిక తన శక్తిని ఇవ్వగా, ఆమె కన్యగానే క్రీస్తుకు జన్మను ఇచ్చింది. క్రైస్తవులు పూజించే నిరాకారుడైన యహోవా అంటే 'నేను ఉన్నాను' అని అర్థం. అదే పరబ్రహ్మ స్వరూపం. విశ్వంలోని చైతన్యం అంతా దైవ కుమారుడైన క్రీస్తు చైతన్యం. ప్రేమ, శాంతి, సౌఖ్యాలను ఇచ్చే దివ్య చైతన్యమే పవిత్రాత్మ. ఈ మూడు రూపాలూ తనవే అని శ్రీపాదులవారు చెప్పారు.



( అధ్యాయం - 4, 19 )

## 6. అల్లా - మహామతి

మహామతి అనే నిరాకారుడైన మఖ్లేశ్వరుడి భక్తుడు దైవాన్ని అల్లాగా భావించేవాడు.



అతడు అల్లాను చూడాలని సప్త స్వర్గాలను దర్శిస్తాడు. అక్కడ అతనికి తన ప్రతిబింబమే కనిపించింది. అరబ్బీ భాషలో 'అల్' అంటే శక్తి అనీ... 'అహ్' - అంటే శక్తిని ధరించినవాడు, శాక్త అని అర్థం. కనుక అల్లా అంటే శివ శక్తుల సంయుక్త రూపం అని అర్థం. యవన (ముస్లిం/తురుష్క) ధర్మం కూడా దత్త ధర్మంలోని అంతర్భాగమే అనీ, సమస్త ధర్మాలలోనూ, మతాలలోనూ వెలుగొందేది తామేననీ శ్రీపాదులు వెల్లడించారు.

( అధ్యాయం - 4, 19 )



Sripada_Bk_13Sep11_PAP.pmd 78 9/13/2011, 3:30 PM

# 7. ' 2498 ' సంఖ్య నిగూఢార్థం

2498 సంఖ్య యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా శ్రీపాదులవారు " దో చపాతీ దేవ్ లక్ష్మి " అని అడగడానికి బదులు "దో చౌపాతీ దేవ్ లక్ష్మి" అనేవారు.

ఇందులో ' దో ' అనేది సృష్టిలోని సమస్త ద్వంద్వాలకూ ప్రతీక అయిన 2ను సూచిస్తుంది.

' చౌ ' అనేది స్థూల, సూక్ష్మ, కారణ, మహాకారణ శరీరాలకు ప్రతీక అయిన **4** ను సూచిస్తుంది. ఈ రెండింటినీ కలిపిన **24** సంఖ్య గాయత్రీమాతకు ప్రతీక. గాయత్రీ మంత్రంలోని 24 అక్షరాలనూ, మానవ శరీరంలోని 24 గ్రంథులలోని 24 రకాల శక్తులనూ, ఇంకా 24 తత్వాలతో కుండలినీ శక్తి జగత్తును సృష్టించడాన్ని కూడా సూచిస్తుంది.

' పతిదేవ్ ' అనేది జగత్పతి అయిన పరమాత్మను సూచించే **9** సంఖ్యకు ప్రతీక. 9ని ఏ సంఖ్యతో గుణించినా వచ్చే సంఖ్యలో ఉన్న అంకెలను కలిపితే తొమ్మిదే వస్తుంది. కనుక మార్పులేని పరబ్రహ్మ తత్వాన్ని 9 సూచిస్తుంది.

' లక్ష్మి ' అనేది మనసు, బుద్ధి, అహంకారం, పంచతన్మాత్రలు కలిసిన జడ ప్రకృతినీ, మాయాశక్తినీ సూచించే **8** సంఖ్యకు ప్రతీక. 8ని ఏ సంఖ్యతో గుణించినా వచ్చిన సంఖ్యలో ఉన్న అంకెలను కలిపితే 8 కంటే తక్కువ వస్తుంది. కనుక సృష్టిలోని సమస్త జీవరాసులలోని శక్తిని హరించి... ఎంత గొప్పవాడినైనా తక్కువచేసి చూపించే మాయాశక్తిని... అనఘాలక్ష్మిని 8 సంఖ్య సూచిస్తుంది.

కనుక శ్రీపాదులవారు తాను గాయత్రీ స్వరూపాన్నీ, పరమాత్మనూ, పరాశక్తినీ కూడా అనీ... శివశక్తులను కలిగిన తాను జీవులను ధర్మమార్గంలో పెట్టడానికి వచ్చాననీ... చెప్పడానికి 2498 సంఖ్యను సూచిస్తూ " దో చౌపాతీ దేవ్ లక్ష్మి " అంటూ ఉండేవారు.

( అధ్యాయం- 3, 13, 19, 21 )



Sripada_Bk_13Sep11_PAP.pmd 79 9/13/2011, 3:30 PM

# 8. సృష్టిలోని లోకాల వర్ణన

ఈ సృష్టిలో భూలోకం, భువర్లోకం, సువర్లోకం, మహర్లోకం, జనలోకం, తపోలోకం, సత్యలోకం, అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళ లోకాలు అనే లోకాలు ఉన్నాయి.

వీటిలో భూలోకం, భువర్లోకాలను కలిపి మర్త్యలోకాలు అంటారు. ఇవి చావు, పుట్టుకలు ఉండే లోకాలు. సువర్లోకం, మహర్లోకం, జనలోకం, తపోలోకం, సత్యలోకాలను కలిపి స్వర్గలోకాలు అంటారు. ఇవి స్వతః సిద్ధమైన కాంతి కలవి. స్వర్గంలో 88వేల బీజభూతులైన, పునరావృత్తి ధర్మం గల గృహస్థ మునులు ఉన్నారు. భూలోకం నుంచి స్వర్గలోకాలు ఊర్ధ్వలోకాలు. అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళాలను కలిపి పాతాళలోకాలు అంటారు. భూలోకం నుంచి పాతాళలోకాలు అధోలోకాలు. భూలోక, పాతాళాలు సూర్యకాంతితో శోభించడంవల్ల వీటికి పృశ్నులు అనీ, వీటి అధిదేవతలకు వసువులు అనీ పేరు వచ్చింది. వసువులు 8మందినీ అష్ట వసువులు అంటారు. ఈ 8 గోళాలకు మధ్యనున్న వాయు స్కంధాలనే సప్త సముద్రాలు అంటారు.

భూలోకం అంటే భూగోళం, మహాభూమిలు కలసినది. మనం నివసించేది భూగోళం.

**మహాభూమి :** ఈ భూగోళానికి క్రింద, దక్షిణంగా 5 కోట్ల బ్రహ్మాండ యోజనాల దూరంలో, 50 కోట్ల యోజనాల విస్తీర్ణంలో, గుండ్రంగా, మధ్యభాగం మిట్రుగా, తాబేటి పెంకులాగా ఉంటుంది మహాభూమి. దీనినే ధాత్రి, విధాత్రి అని కూడా అంటారు. ఇక్కడ రాత్రి, పగలు తేడా లేక, నీరెండ వంటి ప్రకాశం ఉంటుంది. మహాభూమిలోని సమ మధ్య ప్రదేశంలో మేరువు పకాశిస్తూ ఉంటుంది. దీనిని చుట్టుకొని ఒక్కొక్కటీ అనేక లక్షల యోజనాల విస్తీర్ణం ఉన్న సప్త సముద్రాలు, సప్త ద్వీపాలు ఉన్నాయి. అవి లవణ సముద్రం, ఇక్షుర సముద్రం, సురా సముద్రం, సర్పి సముద్రం, దధి సముద్రం, క్షీర సముద్రం, శుద్ధ సముద్రాలు ; జంబూ ద్వీపం, ప్లక్ష ద్వీపం, కుశ ద్వీపం, క్రౌంచ ద్వీపం, శాక ద్వీపం, శాల్మలీ ద్వీపం, పుష్కర ద్వీపాలు అనేవి. ఇవి కాకుండా చలాచల పర్వతం, చక్రవాళ పర్వతం, లోకాలోక పర్వతం అనేవి అనేక లక్షల యోజనాల విస్తీర్ణంతో సూర్యరశ్మిని చొరనీయని పర్వతాలు. అందుకని మహాభూమిలోని 1250 యోజనాల తమభూమి ఎల్లప్పుడూ చీకటిగా ఉంటుంది.



Sripada_Bk_13Sep11_PAP.pmd 80 9/13/2011, 3:30 PM

మహాభూమి అనేది జీవులను పరిపాలించే మనువుల నివాసస్థానం. ఇది స్థూల శరీరంతో పొందలేనిదీ... పుణ్యఫల అనుభవంతో మాత్రమే పొందబడేది. జంబూ ద్వీపానికి స్వాయంభువ మనువు ప్రథమ చక్రవర్తి. ఇతని ఏడుగురు కుమారులు సప్తద్వీపాలకూ అధిపతులయ్యారు. జంబూద్వీపం 9 ఖండాలుగా ఉంది. ఇందులో భరతఖండంలో ఉన్న భరతపురంలో వైవస్వతమనువు భూఋషులతోనూ, మానవులతోనూ కొలువుతీరి ఉంటాడు. భరతఖండంలో మాత్రమే మానవులు ఉంటారు. దైవఖండంలో దేవతలు, గభస్త్యఖండంలో భూతాలు, పురుషఖండంలో కిన్నెరులు, శరభఖండంలో సిద్ధులు, గంధర్వఖండంలో గంధర్వులు, తామ్రఖండంలో రాక్షసులు, శేరుఖండంలో యక్షులు, ఇందుఖండంలో పన్నగులు ఉంటారు.

**భూగోళం :** సృష్టికి పూర్వం సమస్తమూ నీటితో నిండి ఉండేది. ప్రజాపతి సృష్టి చేయ దలచినప్పుడు నీటి మీద పుష్కరపర్ణం తేలింది. ప్రజాపతి వరాహరూపంతో నీటిలో మునిగి, మహాభూమిని చేరి, తన కోరలతో దాని మట్టిని తెచ్చి, పుష్కరపర్ణం మీద ఉంచాడు. అప్పుడు మనం నివసిస్తూన్న... నిమ్మపండు ఆకారంలోని... భూగోళం తయారైంది. దీనిని భూమి, మహి, ఉర్వి, పృథ్వి, క్షితి అని కూడా పిలుస్తారు. ఇందులో పరిపాలించబడే జీవులు ఉంటాయి. ఇది జీవులు స్థూల శరీరంతో పుణ్యం సంపాదించుకొనే కర్మభూమి. దీని ఉత్తరార్ధగోళం దేవభాగం, దక్షిణార్ధగోళం అసురభాగం. భూగోళంలో కూడా జంబూద్వీపం ఉంది. ఇది భరతవర్షం, కింపురుషవర్షం, హరివర్షం, కేతుమాలవర్షం, ఇలావృతవర్షం, భద్రాశ్వవర్షం, రమ్యకవర్షం, హిరణ్యకవర్షం, కురువర్షం అని 9 వర్షములుగా విభజించబడింది.

**ఊర్ధ్వ లోకాలు :** భూగోళానికి ఊర్ధ్వ ఉపరి ప్రదేశంలో వివిధ లక్షల బ్రహ్మాండ యోజనాల దూరాలలో, వివిధ గ్రహాధిదేవతలు ఉండే సూర్యలోకం, చంద్రలోకం, అంగారకలోకం, బుధలోకం, గురులోకం, శుక్రలోకం, శనిలోకాలూ, రాశ్యధిదేవతాలోకం, నక్షత్రదేవతాలోకం, సప్తర్షిలోకం, ఊర్ధ్వధృవలోలూ ఉన్నాయి. ఇదే విధంగా భూమధ్యబిందువు నుంచి వివిధ దూరాలలో, ఊర్ధ్వలోకాలైన సువర్లోకం, మహర్లోకం, జనలోకం, తపోలోకం, సత్యలోకాలు ఉన్నాయి.



Sripada_Bk_13Sep11_PAP.pmd 81 9/13/2011, 3:31 PM

**స్వర్గ లోకాలు :** ఖగోళానికి సంబంధించిన గ్రహ నక్షత్రాదులు ఉన్న భువర్లోకంలోని రథంతరపురంలో విశ్వకర్మ అనే దేవశిల్పి ఉంటాడు. సువర్లోకంలోని అమరావతిలో ఇంద్రుడు, ఇతర దేవతలు ఉంటారు. మహర్లోకంలోని జ్యోతిష్మతీపురంలో సిద్ధులు, జనలోకంలోని అంబావతీపురంలో సనకసనందనాది ఋషులు, తపోలోకంలోని అంజనావతీపురంలో సాధ్యులు ఉంటారు.

సత్యలోకంలోని త్రిఖండసోపానంలో వసురుద్రాదిత్యులు అనే పితృదేవతలు నిరామయస్థాన రక్షకులుగా ఉంటారు. పురాణపురం అనేది విద్యాధరులకు స్థానం. కారణబ్రహ్మలోకం అనేది బ్రహ్మ నివసించేది. వీటన్నింటికీ పైన ఆదివిద్యాస్థానమూ, మూలప్రకృతిస్థానమూ అయిన శ్రీనగరమూ, దాని పైన మహాకైలాసం, ఆ పైన కారణ వైకుంఠమూ ఉన్నాయి.

**ప్రళయంలో :** భూలోక (భూగోళం, మహాభూమి), భువర్లోక (ఖగోళ, గ్రహ, నక్షత్రాదులు), సువర్లోకాలు ప్రళయకాలంలో నశిస్తాయి. ఆ పైన ఉన్న మహర్లోకంలో కొంత నశించి, కొంత మిగులుతుంది. ఇంకా పైన ఉండే జన, తపో, సత్యలోకాలు బ్రహ్మ జీవితాంతం వరకు ఉంటాయి. భూగోళం మీద మను ప్రళయాలే కాక యుగ ప్రళయాలు కూడా సంభవిస్తుంటాయి.


**పాతాళ లోకాలు :** మహాభూమికి క్రింద 7 అథోలోకాలు (సప్తపాతాళాలు) ఉన్నాయి. ఇందులో అతలంలో పిశాచాలు ఉంటాయి. వితలంలో గుహ్యకులు ఉంటారు. ఇక్కడ అలకాపురిలో కుబేరుడు, యోగినీపురంలో రాక్షస శిల్పి మయుడు ఉంటారు. సుతలంలో రాక్షసులతో కలిసి బలి చక్రవర్తి నివశిస్తాడు. ఇక్కడి వైవస్వతపురంలో యమధర్మరాజు నరకం ఉంది. రసాతలం భూతాల నివాసం. ఇక్కడ పుణ్యనగరంలో నిఋతి నివసిస్తాడు. తలాతలంలో యక్షులు ఉంటారు. ఇక్కడ ధనిష్ఠానపురంలో బేతాళుడు, కైలాసపురంలో రుద్రుడు నివసిస్తారు. మహాతలంలో పితృదేవతలు, పాతాళంలో పన్నగులు ఉంటారు. పాతాళంలో ఉన్న శ్వేతద్వీపగత కార్యవైకుంఠం అయిన వైకుంఠనగరంలో శ్రీమన్నారాయణుడు శేషశాయియై ఉంటాడు. మేరువును అంటిపెట్టుకుని పాతాళంలో అథోభాగంలోని త్రిఖండసోపానంలో అనంగజీవులు, ప్రేతగణాలు, యాతనాదేహులు ; నిరాలంబ సూచ్యగ్రస్థానంలో మహాపాతకులు ఉంటారు. ( అధ్యాయం - 7, 23 )



Sripada_Bk_13Sep11_PAP.pmd 82 9/13/2011, 3:31 PM

## 9. సాయిబాబా

సాయి అంటే ఇంద్రియ ప్రవృత్తులను శాంతింపజేసే సమర్థుడు అని అర్థం – "దేతే విశ్రామ్యతి యితి శాయి." శ్రీపాదులవారు హనుమను శాయి పేరుతో అవతారానికి రమ్మని కోరి, అతడు కాలాతీతుడైనందువల్ల నాధ శబ్దాన్ని యిచ్చి, సాయినాధుడుగా తన మూల తత్త్వంలోని శక్తి సంపదను అంతా అనుగ్రహించి, మ్లేచ్ఛ (ముస్లిం), సనాతన ధర్మాలను సమన్వయం చేయమన్నారు. కనుక సాయిబాబా ముస్లింలకు అంగీకారమైన అల్లా స్మరణ చేస్తూ, " అల్లా మాలిక్ " అంటూ,



తాను నానక్ పంథీ ముసల్మానుననీ... మరియూ సద్బ్రాహ్మణుడననీ కూడా... చెప్పేవారు. ' అల్లా మాలిక్ ' అంటే ' అల్లాయే యజమాని ' అని అర్థం.

సాయిబాబా భరద్వాజ గోత్రంలో బ్రాహ్మణ కులంలో జన్మించి, చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి, ' వారిష్ ఆలీషా ' అనే ముస్లిం ఫకీరు పెంపకంలో ముస్లిం ధర్మాలనూ, యోగ రహస్యాలనూ తెలుసుకున్నాడు. ' వెంకూసా 'గా పిలువబడే గోపాలరావు అనే వైష్ణవ గురువు ద్వారా హిందూ ధర్మాలను తెలుసుకున్నాడు. కాశీలో 'శ్యామాచరణుడి' దగ్గర క్రియాయోగదీక్షను కూడా పొందాడు. తరువాత అతడు ధీశిలానగరానికి (షిర్డీ) వచ్చాడు.

పూర్వం ఆ ప్రాంతం అరణ్యంగా ఉన్నప్పుడు ఒక శిలపై కూర్చుని శ్రీపాద శ్రీవల్లభులు ధ్యానం చేశారు. సాయిబాబాకు 4 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, అక్కడ ఉన్న వేప చెట్టు క్రింద భూగృహంలో, 4 నందా దీపాల మధ్య కూర్చుని, శ్రీపాదులవారు గుప్తరూపంలో 12 సంవత్సరాలు తపస్సు చేసి, 12 వేల సంవత్సరాల తపః ఫలితాన్ని పొంది, అప్పటికి 16 సంవత్సరాల వయస్సు ఉన్న బాల సన్యాసి సాయిబాబాకు ఆ తపః ఫలితాన్ని ధారపోసి, అతడిని తమంతవాడుగా చేశారు.

వంగదేశంలోని ' గదాధరుడు ' అనే మహాత్ముడు మోక్షం కోరినప్పుడు, జగన్మాత అతని ఆశ్రితులను అనుగ్రహించడానికి తిరిగి జన్మించమని కోరగా, అతడు అంగీకరించలేదు. అప్పుడు మాత, ధీశిలానగరంలోని ముస్లిం ఫకీరు సాయిబాబాను, మూడురోజుల పాటు సూక్ష్మ



Sripada_Bk_13Sep11_PAP.pmd 83 9/13/2011, 3:31 PM

దేహంతో తన దగ్గరకు పిలిపించుకొని, గదాధరుడి ఆశ్రితుల భారాన్ని అతనికి అప్పగించి, తన అంశలను అతనిలో నిక్షిప్తం చేసింది. సాయి 3 రోజుల తరువాత తిరిగి తన శరీరంలోకి వచ్చాడు. అందువల్ల సాయి తాను నివసించే మసీదు పట్ల మాతృభావాన్నీ, తన భక్తుల పట్ల మాతృవాత్సల్యాన్నీ ప్రదర్శించేవారు. ( అధ్యాయం - 4, 32, 45 )

## 10. పంచ కన్యలు

అహల్య, ద్రౌపది, సీత, తార, మండోదరిలను పంచ కన్యలు అంటారు.

**I) అహల్య :-** దేవేంద్రుడు మోహించి, మోసంతో అహల్యను పొందాలని, కోడి రూపంలో కూయగా, ఆమె భర్త గౌతముడు వేకువజాముగా భ్రమపడి, అనుష్ఠానం కోసం వెళతాడు. అహల్యపైన వ్యామోహంతో ఉన్న దేవేంద్రుడి తీవ్ర మనశ్శక్తి వల్ల, మాయా అహల్యరూపం ఆవిర్భవించగా, దేవేంద్రుడు ఆ రూపంతో సంగమించాడు. ఇది గ్రహించని గౌతముడు ఆమెను శిల కమ్మని శపించాడు. జరిగిన దానికి అహల్య దిగ్భ్రాంతికి లోనై, మనశ్శక్తి జడత్వం పొందినందువల్ల, మనస్సు శిలా చైతన్యం పొంది, పాషాణంలాగా అయ్యింది. అందువల్ల అహల్య పరమ పవిత్రురాలు.

**II) ద్రౌపది :-** శాపవశంచేత దేవేంద్రుడు పంచపాండవులుగా జన్మించాడు. అయిదు రూపాలూ, అయిదు మనస్సులూ ఉన్నా... ఆత్మ ఒక్కటే. శచీదేవి ద్రౌపదిగా అగ్ని కుండంలో, అయోనిజగా అవతరించింది. ద్రౌపది రూపంలో లక్ష్మీదేవిని పోలిన సౌందర్యవతి. ద్రౌపది ధర్మరాజుకు రాజ్యమంత్రాంగంలో మంత్రిలాగా చక్కటి సలహాలు ఇచ్చేది. భీముడు తిండిపోతు, బద్ధకస్తుడు. కనుక దాసిలాగా అతనికి పనులలో సహాయం చేసేది. అర్జునుడికి రంభలాగా శయ్యా సుఖాన్ని ఇచ్చేది. నకులుడు, రెండు వాన చినుకుల మధ్య కత్తి తడవకుండా యుద్ధం చేయగల... సునిశిత యుద్ధ విద్యా నైపుణ్యం కలవాడు. అతనికి ఆ సాధనలో ఆకలి అధికం కనుక తల్లిలాగా అనుకూలమైన ఆహారాన్ని చేసేది. సహదేవుడికి భవిష్యత్తు అంతా తెలియడం వల్ల మిక్కిలి విసుగు చెందేవాడు. కనుక అతనితో ఆమె అత్యంత సహనంతో భూమాతలాగా వ్యవహరించేది. ధర్మపత్నికి ఉండవలసిన ఈ ఆరు లక్షణాలనూ కలిగినందువల్ల ద్రౌపది మహా పతివ్రత.



Sripada_Bk_13Sep11_PAP.pmd 84 9/13/2011, 3:31 PM

**III) సీత :-** అసలయిన సీతను అగ్నిదేవుడు తన దగ్గర దాచాడు. మాయా సీతను రావణుడు లంకకు తీసుకుపోయాడు. సీత అగ్నిప్రవేశం చేసినప్పుడు ఇద్దరు సీతలు వెలుపలికి వచ్చారు. కనుక సీత మహా పతివ్రత.

**IV) తార :-** 27 నక్షత్రాల యొక్క అభిమాన దేవత ' తార '. నిండు యవ్వనంలోఉన్న ఆమెను వృద్ధుడైన బృహస్పతి మోహించి వివాహం చేసుకున్నాడు. ఆమె మనస్సులో అతనిపట్ల భర్తృ భావన లేదు. ఆమె హృదయం చంద్రుడి ఆధీనమైంది. చంద్రుడికి అధీనమైన ఆమె శరీరంలోని జీవాణువులు... ఆమె మనః ప్రవృత్తికి అనుగుణంగా అనేక మార్పులు చెంది... పూర్వం బృహస్పతిని వివాహమాడిన తారాదేవి ఎంతమాత్రం కాదు. ఈ ధర్మ సూక్ష్మాన్ని అనుసరించి తారాదేవి మహా పతివ్రత.

**V) మండోదరి :-** మండోదరి యొక్క ఒకానొక పురుష జన్మలో చంచల స్వభావంగల, దుష్టప్రవృత్తిగల, మృదుస్వభావంగల ముగ్గురు భార్యలు ఉండేవారు. మండోదరిగా జన్మించినప్పుడు చంచల స్వభావంగల భార్య వాలిగా, దుష్టస్వభావంగల భార్య రావణుడిగా, మృదుస్వభావంగల భార్య విభీషణుడిగా జన్మించారు. ముందు వాలికి భార్యగా, వాలివధ తరువాత రావణుడికి భార్యగా, రావణవధ అనంతరం విభీషణుడికి భార్యగా... ఈ మూడు దశలలో ఆమె జీవాణువులు వేరువేరుగా ఉన్నందువల్ల మండోదరి మహాపతివ్రత.

( అధ్యాయం - 8, 10, 15 )

## 11. నవ నాధులు

**ఋ**షభ చక్రవర్తికి ఉన్న నూరుగురు కుమారులలో నారాయణాంశ సంభవులయిన తొమ్మండుగురిని నవనారాయణులు అంటారు. వాళ్ళు కవి, హరి, అంతరిక్షుడు, ప్రబుద్ధుడు, పిప్పలాయనుడు, ఆవిర్హోత్రుడు, ద్రుమీళుడు, చమసుడు, కరభాజనుడు అనేవాళ్ళు. వీళ్ళు శ్రీకృష్ణుడికి యిచ్చిన వాగ్దానం మేరకు, కలియుగంలో ధర్మ సంస్థాపనార్థం, తమ స్థూల శరీరాలను మందర పర్వతంలో భద్రపరచి, నవనాధులుగా భూమిపై అవతరించారు.





Sripada_Bk_13Sep11_PAP.pmd 85 9/13/2011, 3:31 PM

**I) మత్స్యేంద్ర నాథుడు :-** ఉపరిచరవసువు ఊర్వశిని చూసి మోహించగా, అతని వీర్యం ద్రవించి యమునానదిలో పడింది. దానిని ఒక చేప త్రాగగా, అందులో కవి అనేవాడు ప్రవేశించి ' మత్స్యేంద్ర నాథుడుగా ' జన్మించాడు.

**II) గోరక్షక నాథుడు :-** మత్స్యేంద్రనాథుడు దేశ సంచారంలో, సంతానంలేని స్త్రీకి కొంత భస్మాన్ని మంత్రించి ఇవ్వగా, ఆమె దానిని పెంట దిబ్బలో పారవేస్తే, అందులోనుండి హరి – ' గోరక్షక నాథుడుగా ' జన్మించాడు.

దత్తాత్రేయులవారు ఇతనికి క్రియా యోగాన్ని ఉపదేశించారు.

**III) జాలంధర నాథుడు :-** బృహద్రధుడనే రాజు యజ్ఞాన్ని చెయ్యగా, యజ్ఞకుండం నుంచి అంతరిక్షుడు – ' జాలంధర నాథుడుగా ' జన్మించాడు.

**IV) కానీఫా నాథుడు :-** బ్రహ్మ దేవుడు, సరస్వతిని చూసి మోహించగా... అతని వీర్యం స్రవించి, హిమాలయాలలో నిద్రిస్తున్న ఒక ఏనుగు చెవిలో పడింది. దానిలోకి ప్రబుద్ధుడు ప్రవేశించి ' కర్ణకానీఫా నాథుడిగా ' జన్మించాడు.

**V) చర్పట నాథుడు :-** పార్వతి వివాహంలో, పురోహితుడైన బ్రహ్మదేవుడు, ఆమెను చూసి మోహించగా, అతని వీర్యం స్రవించింది. దానిని అతడు కాలి మడమతో రుద్దగా... అది 60 వేల భాగాలై ... 60 వేల మంది వాలఖిల్యులు అనే మహర్షులు జన్మించారు. ఇంకా కొంత మిగిలి భాగీరథీ నదిలోని రెల్లు దుబ్బులో చిక్కుకుపోతే... అందులోకి పిప్పలాయనుడు ప్రవేశించి ' చర్పట నాథుడుగా ' జన్మించాడు.

**VI) నాగ నాథుడు :-** బ్రహ్మ వీర్యం, తక్షక కుమార్తె అయిన పద్మిని అనే సర్పం తల మీద పడగా, దానిని తిని ఆమె గర్భం ధరించింది. జనమేజయుడు చేస్తున్న సర్పయాగంలో నాశనం కాకుండా... ఆస్తీకుడు అనే మహర్షి... ఆమెను మర్రిచెట్టు తొర్రలో దాచాడు. ఆ సర్పం పెట్టిన గుడ్డు నుండి ఆవిర్హోత్రుడు ' వటసిద్ధనాగ నాథుడుగా ' జన్మించాడు.

**VII) భర్తరీ నాథుడు :-** కౌశికుడు అనే మహర్షి తన భిక్షాపాత్రను పర్ణశాల బైట ఉంచగా, సూర్యుని రేతస్సు అందులో పడి, అందులోకి ద్రుమీళుడు ప్రవేశించి ' భర్తరీ నాథుడుగా ' జన్మించాడు.

**VIII) రేవణ నాథుడు :-** బ్రహ్మ వీర్యం రేవా నది (నర్మదా నది) లో పడితే అందులోకి చమసుడు ప్రవేశించి ' రేవణ నాథుడుగా ' జన్మించాడు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 86 9/13/2011, 3:31 PM

**IX) గహనీ నాధుడు :-** గోరక్షక నాధుడు సంజీవనీ మంత్రం జపిస్తూ... మట్టితో మానవ ఆకారంలో బొమ్మను తయారుచెయ్యగా... దానిలోనికి కరభాజనుడు ప్రవేశించి, ' గహనీ నాధుడుగా ' జన్మించాడు.

జీవులలో ఉన్న 64 చైతన్యస్థాయిల వారినీ ఉద్ధరించడానికి నాధ సాంప్రదాయం వాళ్ళు 64 శాబర తంత్రాల సహాయం పొందుతారు. నాధ సాంప్రదాయానికి ఆది గురువు శ్రీదత్తాత్రేయుడే. ( అధ్యాయం - 32 )

## 12. శ్రీకృష్ణ నిర్యాణం

"శ్రీకృష్ణ నిర్యాణం క్రీస్తు పూర్వం 3102వ సంవత్సరం ఫిబ్రవరి నెల 18వ తేదీ రాత్రి సమయం 2 గంటల 27 నిమిషాల 30 సెకండ్లు. ఇది ప్రమాది నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి, శుక్రవారం, అశ్వనీ నక్షత్రం. శ్రీకృష్ణ నిర్యాణానంతరం కలి ప్రవేశించింది" అని శ్రీపాదులవారి మహిమ వలన వ్రాసి చూపబడింది. ( అధ్యాయం - 9 )

## 13. బ్రహ్మ కమలాలు

దివ్యలోకంలోని బ్రహ్మకమలాలకు ప్రతిగా, హిమాలయాలలో 12 వేల అడుగుల ఎత్తున ఇవి ఉంటాయి. సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే అర్ధరాత్రి సమయంలో ఇవి వికసిస్తాయి. ఇవి వికసించేటప్పుడు అద్భుతమైన పరిమళం ఆప్రాంతమంతా నిండిపోతుంది. బ్రహ్మకమలం యొక్క దర్శనం వల్ల సమస్త పాపాలు నశించి, యోగ విఘ్నాలు అంతరించి, యోగ మార్గంలో ఎంతో ఉన్నతిని పొందుతారు. శరత్కాలం నుంచి వసంతకాలం వరకూ ఇది మంచులో కూరుకుపోయి, గ్రీష్మ కాలమంతా వికాస ప్రక్రియ జరుగుతుంది. బ్రహ్మ కమలాలు అమరనాథ్ హిమలింగ దర్శనం



జరిగే శ్రావణ శుద్ధ పూర్ణిమ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో పూర్ణ వికాసం చెందుతాయి. శ్రీమహావిష్ణువు సదాశివుని బ్రహ్మకమలాలతో పూజిస్తాడు. శ్రీమహావిష్ణువు నాభికమలం కూడా బ్రహ్మకమలమే. ( అధ్యాయం - 3 )

## 14. అరుంధతి

పూర్వం వశిష్ఠుడు వెయ్యి సంవత్సరాలు తపస్సు చేశాడు. ఆ సమయంలో అక్షమాల అనే ఒక ఛండాల కన్య అతనికి తను చేయదగిన ఉపచారాలు అన్నింటినీ చేసింది. దానికి సంతోషించిన మహర్షి ఆమెను వరం కోరుకొమ్మంటే, ఆమె అతనిని భర్తగా కోరింది. అప్పుడు వశిష్ఠ మహర్షి ఆమెను ఛండాల జాతి దోషమంతా హరించడానికి, ఏడు సార్లు వరుసగా భస్మం చేసి తిరిగి బ్రతికించడం చేసాడు. అందువల్ల ఆమె అత్యంత పరిశుద్ధురాలయ్యింది. తరువాత వశిష్ఠుడు ఆమెను వివాహమాడాడు. రుంధనం అంటే అడ్డుకోవడం అని అర్థం. తన భర్త చేస్తున్న కర్మలో ఇసుమంత కూడా అడ్డుపెట్టలేదు కాబట్టి ఆమె అరుంధతిగా ప్రసిద్ధి చెందింది. **( అధ్యాయం - 21, 36 )**

## 15. ప్రహ్లాదుడు - రాఘవేంద్రస్వామి



హిరణ్యకశ్యపుడిని సంహరించడానికి ఔదుంబర వృక్షం (మేడిచెట్టు) యొక్క కొయ్య స్థంభం నుంచి శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమై, వానిని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు. అప్పుడు విరిగిన కొయ్య స్థంభం, తరువాత చిగురించి, ఔదుంబర వృక్షం అయింది. శ్రీదత్తాత్రేయుల వారు దాని మూలంలో ధ్యానస్థులై, ప్రహ్లాదుడికి దర్శనమిచ్చి, జ్ఞాన బోధ చేశారు. ప్రహ్లాదుడికి ద్వైత సిద్ధాంతంలో గల ఆసక్తిని గమనించి, కలియుగంలో యతిగా ద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేయమనీ, దీనజనోద్ధరణ చేయమనీ దత్తులు అతనిని ఆశీర్వదించారు. దాని ఫలితంగానే ప్రహ్లాదుడు రాఘవేంద్ర యతిగా జన్మించి, జీవసమాధి చెందాడు. తుంగభద్రా నదీతీరంలో ఉన్న మాంచాల గ్రామం మంత్రాలయంగా ప్రసిద్ధికెక్కింది. **(అధ్యాయం - 14, 20, 21)**

## 16. విద్యారణ్య మహర్షి

గోదావరి మండలంలో తాటంకపురం (తణుకు) అనే గ్రామంలో అనేక వాజపేయాలు, పౌండరీకాలు చేసిన, వశిష్ఠ శక్తి పరాశర త్రయాఋషి ప్రవరాన్విత... పరాశర గోత్రీకులైన వాజపేయుల మాయణాచార్యులవారు, ఋగ్వేదం బోధించడానికి కర్ణాటకలోని హోయసాలకు



Sripada_Bk_13Sep11_PAP.pmd 88 9/13/2011, 3:31 PM

వలస వెళ్ళినందువల్ల, వారు హోయసాల బ్రాహ్మణులుగా పేరు తెచ్చుకున్నారు. వారు బ్రాహ్మణ్యంతో పాటు, సనాతన ధర్మాన్ని రక్షించడానికి క్షాత్రాన్ని కూడా స్వీకరించి, పడరాని పాట్లు పడ్డారు. వాజపేయుల మాయణాచార్యులు, వారి ధర్మపత్ని అయిన శ్రీమతితో నందికొట్కూరు ప్రాంతంలోని మంగళాపురంలో ఉండేవారు. వారికి మాధవాచార్యుడు, సాయణాచార్యుడు, భోగినాధుడు అనే ఉద్ధండ పండితులు కుమారులుగా కలిగారు.

వాజపేయుల మాధవాచార్యులు మహాలక్ష్మి అనుగ్రహం కోసం తపస్సు చేసి, ప్రస్తుత జన్మలో అది సాధ్యం కాదని శ్రీదేవి చెప్పగా... వెంటనే సన్న్యసించి... అప్పుడు మరొక జన్మమే అవుతుంది కనుక ఆమె అనుగ్రహాన్ని పొందుతాడు. అతడు ఏ లోహాన్ని ముట్టుకున్నా అది బంగారంగా మారేది. వారు విద్యారణ్య మహర్షిగా శృంగేరి పీఠాన్ని అధిష్ఠించారు. వారు శ్రీపాదులవారికి 16 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు హరిహర, బుక్కరాయులచేత హిందూ సామ్రాజ్యస్థాపనను చేశారు. వారికి శ్రీపాదులంటే అమితమైన పుత్రవాత్సల్యం ఉండేది. కనుక శ్రీపాదులవారు తమ తరువాతి అవతారమైన నృసింహ సరస్వతిగా తాము జన్మించినప్పుడు, విద్యారణ్య మహర్షి తన శిష్య పరంపరలో మూడవ తరంలో కృష్ణసరస్వతిగా తిరిగి జన్మించి, కాశీలో తమకు సన్న్యాసాశ్రమ గురువు అవుతాడని చెప్పారు. వారికి భోగాల పట్ల కాంక్ష నశించని కారణంవల్ల... తర్వాతి శతాబ్దాలలో, తన సోదరుడైన వాజపేయుల సాయణాచార్యుని వంశంలో... గోవింద దీక్షితులు అనే పేరుతో తిరిగి జన్మించి, తంజావూరు మహామంత్రిగా, రాజర్షిగా పేరు పొందుతాడు అని కూడా శ్రీపాదులవారు చెప్పారు.




( అధ్యాయం - 8, 11, 13 )

వీరి సోదరుడైన వాజపేయుల సాయణాచార్యులవారు వేదాలకు భాష్యాలు వ్రాశారు. సద్గురువును అన్వేషిస్తున్న అతనిని శ్రీపాదులు అనుగ్రహించి, నామానందులు అనే సన్న్యాస నామాన్ని ఇచ్చారు. ( అధ్యాయం - 11, 17 )

# 17. శ్రీపాదుల వారి సన్నిహితులు

**I) తల్లిదండ్రులు :-** శ్రీపాదులవారి తల్లి సుమతీ మహారాణి, తండ్రి అప్పల నరసింహరాజ శర్మలు పురాణ కాలంలోని విష్ణుదత్తుడు, సుశీల (సోమిదేవమ్మ) దంపతులు. వీరు తమ సాధనాప్రక్రియలో ... త్రయములను అతిక్రమించిన అత్రి, అసూయ లేశమైనా లేని అనసూయలతో... తదాత్మ్యస్థితిలో ఉండేవారు. వాళ్ళు ఒక పితృశ్రాద్ధ దినంనాడు సూర్య, అగ్ని దేవులతో కలిపి దత్తాత్రేయులవారికి శ్రాద్ధ భోజనం పెట్టారు.

ఇంకొక జన్మలో వీళ్ళు కాశీ క్షేత్రంలో నివశించే శీలుడు అనే సద్బ్రాహ్మణ దంపతులుగా ఉన్నారు. ఒక శ్రాద్ధ దినంనాడు దత్తాత్రేయులవారు బిచ్చగాడి రూపంలో వీరి ఇంటిలో ప్రవేశించి, కుక్కలతో వేద మంత్రాలను చదివించగా, వారు దత్తులని గ్రహించి కాళ్ళ మీద పడగా... శ్రీపాద శ్రీవల్లభులుగా వారికి బిడ్డను కాగలనని... వరమిచ్చారు.

( అధ్యాయం - 6, 7, 8, 9 )

**II) తాతగారు :-** శ్రీపాదులవారి మాతామహులు, సత్యఋషీశ్వరులని పేరొందిన మల్లాది బాపనావధానులు గారు, బ్రహ్మదేవుని అంశతో జన్మించారు. వీరు పురాణ కాలంలో లాభాద మహర్షిగా దత్తాత్రేయులవారి విశేష అనుగ్రహానికి పాత్రులయ్యారు. వారిని పుత్ర ప్రేమతో సాకాలనే కోరికతో నందుడిగా జన్మించి శ్రీకృష్ణుడిని పెంచారు. ఆ తరువాత భాస్కరాచార్యులుగా జన్మించి, కుసుమశ్రేష్ఠి అనే ఆర్యవైశ్యరాజుకు రాజగురువుగా ఉండి, జగదంబ అవతారమైన వాసవి కన్యకను కనులారా చూశారు. బాపనావధానులుగా శ్రీపాదులవారి ముద్దు ముచ్చటలను సంపూర్ణంగా అనుభవించారు.




( అధ్యాయం - 9 )

**III) అన్నలు :-** పెద్దన్నగారైన శ్రీధరరాజశర్మ మరాఠ దేశంలోని సజ్జనగడలో సమర్థరాముడిగా జన్మించి, శివాజీకి గురువు అవుతాడనీ... అతడే శివగ్రామంలో గజానన మహరాజ్ అనే అవధూతగ తిరిగి జన్మిస్తాడనీ శ్రీపాదులవారు చెప్పారు.



చిన్నన్నగారైన రామరాజశర్మ భవిష్యత్తులో శ్రీధర అవధూతగా జన్మిస్తాడనీ... అతని శిష్య పరంపరలోని వారిచేత పీఠికాపురంలోని



శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం ఏర్పడుతుందనీ శ్రీపాదులవారు చెప్పారు. ( అధ్యాయం - 9, 11, 41 )

**IV) సన్నిహితులు :-** పూర్వం సింహాచలంలో జరిగిన యజ్ఞయాగాలలో విశేష అన్నదానాలు చేసిన, శ్రీలక్ష్మీ నరసింహస్వామి భక్తుల వంశంలోని, వత్సవాయి నరసింహవర్మ గారు హిందూ సామ్రాజ్యస్థాపనకు పాటుపడే ఛత్రపతి శివాజీగా జన్మించి... సమర్థరాముడి ప్రియ శిష్యుడు అవుతాడని శ్రీపాదులవారు చెప్పారు.

( అధ్యాయం - 9 , 11 )

పూర్వం బృహత్‌శిలానగరంలో కుసుమశ్రేష్ఠి పయస్సు (పాలు), పసిడి (బంగారం) స్వీకరించడం వల్ల పైండా ఇంటిపేరుగా పొందిన రాజబంధువుల వంశంలోని వాడైన పైండా వెంకటప్పయ్యశ్రేష్ఠిగారు మరాఠ దేశంలో ఐశ్వర్యవంతమైన వైశ్య కుటుంబంలో జన్మించి తమయొక్క శ్రీనృసింహసరస్వతి అవతారాన్ని కూడా దర్శిస్తారని శ్రీపాదులవారు చెప్పారు.

( అధ్యాయం - 1, 9 )

## 18. దత్తాత్రేయుని షోడశావతారాలు

శ్రీదత్తాత్రేయులవారు నేపాల్‌లో ఉన్న చిత్రకూటంలోని అనసూయా పర్వతం మీద, అత్రి అనసూయలకు పుత్రుడుగా పూర్వయుగంలో అవతరించారు. వారు అవతారాన్ని చాలించకుండా సూక్ష్మరూపంలో నీలగిరి, శ్రీశైల, శబరిగిరి శిఖరాలలోనూ, సహ్యాద్రి కొండలలోనూ సంచరిస్తుంటారు. దిక్కులే వస్త్రాలుగా కలిగి దిగంబరులని ప్రఖ్యాతి చెందిన దత్తాత్రేయస్వామి పూర్వం 16 రూపాలలో దర్శనమిచ్చారు. అవి :

**I) యోగిరాజు :-** త్రిమూర్తులకు ఆధారమూ, అతీతమూ అయిన పరంజ్యోతి... సంతానంగా కావాలని తపస్సు చేస్తున్న అత్రి, అనసూయలకు దర్శనమైంది యోగిరాజ అవతారం.

**II) అత్రివరదుడు :-** అత్రి మహర్షి యోగిరాజ అవతారాన్ని వంద సంవత్సరాల పాటు సమాధి స్థితిలో దర్శిస్తూ ఉండగా ఏర్పడిన తపోగ్నికి మూడు లోకాలూ తల్లడిల్లగా, ఆయనను శాంతింపజేయడానికి ఆరు చేతులతో అత్రివరదుడుగా దివ్య దర్శనమిచ్చారు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 91 9/13/2011, 3:31 PM

**III) దిగంబరావధూత :-** అత్రివరద దివ్య రూపాన్ని చూసి, నీవంటి పుత్రుడిని ప్రసాదించమని ప్రార్థించగా, తనను తానే దత్తత ఇచ్చుకుంటూ, పసిపిల్లవాడిలాగా దిగంబరంగా దర్శనమిచ్చారు.

**IV) కాలాగ్నిశమనుడు :-** దిగంబరావధూత అవతారాన్ని అత్రి, అనసూయలు దర్శించిన తరవాత, ఆ మహర్షి కళ్ళ నుంచి... ప్రళయ కాలాగ్నిని పోలిన అత్యంత ఉగ్రమైన తేజస్సు బయలుదేరి... అనసూయామాత గర్భంలోకి ప్రవేశించి... పుత్ర స్వరూపం ధరించిన తరవాత ఉగ్రత్వం నశించింది. ఇదే కాలాగ్నిశమన దత్తావతారం.

శ్రీపాద శ్రీవల్లభుల తండ్రిగారైన అప్పల నరసింహరాజశర్మగారు ఆరాధించింది కాలాగ్నిశమనుడినే. ( అధ్యాయం - 3 )

**V) యోగిజన వల్లభుడు :-** కాలాగ్ని శమనుడు లీలాబాలక రూపంలో జన్మించింది యోగిజన వల్లభ అవతారం.

**VI) లీలా విశ్వంభరుడు :-** యోగిజన వల్లభుడిగా అవతరించిన స్వామిని అనేకమంది మునులు యోగ మార్గాన్ని ఉపదేశించమని కోరితే, వాళ్ళను పరీక్షించడానికి ఒక మాయా కన్యతో సరసాలాడుతూ నదిలో మునిగి అంతర్ధానమైంది లీలా విశ్వంభరావతారం.

మాధవనంబూద్రి పాము కాటు వల్ల మరణించి, సూక్ష్మశరీరంతో కురువపురం చేరి, ఆ దీవి మధ్యలో నుంచి పాతాళానికి పోయి, అక్కడ ఉన్న కాలనాగు ఋషీశ్వరులను దర్శించినప్పుడు... వాళ్ళు ఆనాడు స్వామి నీటిలో మునిగి అదృశ్యమైంది కురువపురంలోనే... అని చెప్పారు. ( అధ్యాయం - 3 )

**VII) సిద్ధరాజు :-** బదరికాశ్రమంలో ఉన్న సిద్ధజనులు స్వామిని పరీక్షించబోతే, వాళ్ళ సర్వశక్తులనూ హరించి, వారు శరణాగతులు కాగానే వారికి ఆత్మసిద్ధిని అనుగ్రహించింది సిద్ధరాజావతారం.

**VIII) జ్ఞాన సాగరుడు :-** సిద్ధరాజుగా తనయొక్క సంపూర్ణ జ్ఞాన యోగంలో ప్రవేశించిన తరవాత అది జ్ఞానసాగర అవతారం అయ్యింది.

**IX) విశ్వంభరావధూత :-** తన వద్ద జ్ఞాన యోగాన్ని స్వీకరించిన వారిని పరీక్షించడానికి అత్యంత వికృతాకృతి దాల్చి, సంపూర్ణ శరణాగతి చెందిన వాళ్ళను అనుగ్రహించింది విశ్వంభరావధూత అవతారం.



Sripada_Bk_13Sep11_PAP.pmd 92 9/13/2011, 3:31 PM

**X) మాయాముక్తావధూత :-** కాశీ క్షేత్రంలో నివశిస్తున్న సద్బ్రాహ్మణుని ఇంటికి ఒక శ్రాద్ధ దినంనాడు బిచ్చగాడుగా ప్రవేశిస్తే అతడు మండిపడతాడు. అప్పుడు తన కుక్కలతో వేదమంత్రాలను చెప్పించగా, అతడు బిచ్చగాడి రూపంలో వచ్చింది దత్తాత్రేయుడేనని గ్రహించి కాళ్ళ మీద పడతాడు. తాను వారికి శ్రీపాద శ్రీవల్లభుడుగా... కుమారుడుగా జన్మిస్తానని వరమిచ్చింది మాయాముక్తావధూత అవతారం.

**XI) ఆది గురువు :-** జంభాసురుడిని వధించడానికి దత్తస్వామి, అనఘాలక్ష్మి ఆవిర్భవించిన యుగళమూర్తికి ఆది గురు అవతారమని పేరు.

**XII) సంస్కార హీన శివ స్వరూపుడు :-** పరశురాముడు యాగం చేసే సమయంలో, కృష్ణ ఆమలక వృక్షం క్రింద కూర్చుని, పింగళనాగుడు అనే మునికి తన యొక్క యదార్ధ శివతత్వాన్ని చెప్పింది సంస్కార హీన శివస్వరూప అవతారం.


**XIII) దేవదేవుడు :-** బ్రహ్మదేవుడు వేదాలను మరచిపోతే, అతనికి వేదాలను అనుగ్రహించింది దేవదేవ అవతారం.

**XIV) దిగంబరుడు :-** యదు మహారాజుకు అవధూత రూపంలో దర్శనం ఇచ్చి, తన యొక్క 24 గురువుల గురించి తెలిపింది దిగంబరావతారం.

**XV) దత్తావధూత :-** గోరక్షక నాధుడికి సాక్షాత్కరించింది దత్తావధూత అవతారం. వీరు గోరక్షక నాధుడికి క్రియాయోగాన్ని ఉపదేశించారు.

**XVI) శ్యామకమలలోచనుడు :-** తమ శ్యామకమల నేత్రాలతో దివ్యకాంతులనూ, అమృతవృష్టినీ, వెదజల్లుతూ అసంఖ్యాక జనులకు దర్శనమిచ్చింది ఈ అవతారం.

ఇవే కాకుండా, దత్తాత్రేయులవారు ఇంకా శ్రీపాద శ్రీవల్లభులుగా అవతరించడానికి 2498 సంవత్సరాలకు ముందు... బదరికాశ్రమంలోని మహాయోగులకు... 25 సంవత్సరాల నవయువక రూపంలో, శ్రీబాబాజీగా దర్శనం ఇచ్చి, జీవుల పరిణామక్రియను అత్యంత వేగిరపరచే క్రియాయోగాన్ని బోధించారు. వారు ఇప్పటికీ సంజీవని పర్వతం అని పిలువబడే ద్రోణగిరిలో ఉంటారు (మార్కండేయ మహర్షి ఆధ్వర్యంలో వైశ్యమునులు కాశీలోయజ్ఞం చేసినప్పుడు,





Sripada_Bk_13Sep11_PAP.pmd 93 9/13/2011, 3:31 PM

బాబాజీ చెల్లెలుగ వ్యవహరించబడుతూ, దశాశ్వమేధఘట్టంలోని గుహలో ఉండే కన్యకాపరమేశ్వరి, వారికి ఒక గురుపూర్ణిమనాడు దర్శనమిచ్చింది). మహా యోగులు వారిని భూమి మీద అవతరించమని కోరడానికి నేపాల్, భూటాన్‌ల మధ్య కైవల్య శృంగం మీద తపస్సు చేయగా శ్రీవిశ్వేశ్వరప్రభువు పేరుతో వృద్ధ రూపంలో దర్శనమిచ్చారు.

వృద్ధ శ్రీవిశ్వేశ్వర ప్రభువుగా, 25 సంవత్సరాల బాబాజీగా, 16 సంవత్సరాల శ్రీపాదులుగా వారు ఏకకాలంలో ఉంటారు.

## 19. శ్రీపాద శ్రీవల్లభులవారి ఇతర అవతారాలను కూడా దర్శించినవారు

**I) శివశర్మ, అంబిక దంపతులు :-** వీరు కురువపురంలో ఉన్న బ్రాహ్మణ కుటుంబం. కుమారుడు మందబుద్ధి అవడంతో, అతడిని పండితుడిగా చెయ్యాలని, శ్రీపాదులవారిని ఆశ్రయించి, తన జీవితాన్ని శివశర్మ త్యాగం చేశాడు. ఆత్మహత్య చేసుకోబోయిన అంబికనూ, ఆమె కుమారుడినీ ఆ ప్రయత్నం నుంచి విరమింపచేసి, అతనిని పండితుడిగా చేసి, శ్రీపాదుల వారు అంబికను శివపూజలో శేష జీవితాన్ని గడపమనీ, మరుజన్మలో తామే వారికి కుమారుడుగా జన్మిస్తామనీ వరమిచ్చారు. శివశర్మ మరణానంతరం సూక్ష్మశరీరంతో, ధీశిలానగరంలో నింబవృక్షం క్రింద భూగుహలో కొంతకాలం తపస్సు చేసిన తర్వాత, మరుజన్మలో మహారాష్ట్రలోని ' కారంజా ' గ్రామంలో మాధవశర్మగానూ, అంబిక అంబగానూ జన్మించి, శ్రీపాదులవారి తరువాతి అవతారమైన నృసింహ సరస్వతికి తల్లిదండ్రులైనారు.

( అధ్యాయం - 4 )

**II) తిరుమలదాసు - గాడ్గే మహరాజ్ :-** తిరుమలదాసు గర్తపురీ (గుంటూరు) మండలంలోని మాల్యాద్రిపురం (మల్లాది) లో రజక జన్మను పొందాడు. పూర్వజన్మలో అతడు గొప్ప వేదపండితుడై ఉండి, మరణ సమయంలో మలిన వస్త్రంపైన దృష్టి నిలపడంచేత చాకలి జన్మను పొందాడు. తిరుమలదాసు పీఠికాపురానికి వలస వచ్చి, బాపన్నావధానులుగారి, అప్పలరాజశర్మగారి ఇంటి చాకలిగా ఉండి, శ్రీపాదులు పుట్టుకకు ముందు, ఆ తరువాత జరిగిన అన్ని విషయాలనూ తెలిసినవాడు. శ్రీపాదులవారి దయ వల్ల అతనికి తన యొక్క గతజన్మ తెలిసింది... ఇంకా యోగ శక్తులు, కుండలినీ జాగృతమయ్యింది. ఇతడు తన రెండవ భార్య, సంతానంతో కాణిపాకంలో శ్రీపాదుల



Sripada_Bk_13Sep11_PAP.pmd 94 9/13/2011, 3:31 PM



ఆదేశానుసారం నివసిస్తున్నాడు. పెద్దభార్య కుమారుడైన రవిదాసు... కురువపురంలోనే శ్రీపాదుల సేవ చేసుకుంటూ జీవిస్తున్నాడు.

శ్రీపాదులవారు... తిరుమలదాసు మరుజన్మలో మరాఠ దేశంలో, రజక కులంలో, గాడ్గే మహరాజ్ అనే పేరుతో జన్మించి, దీన, దళిత, దుఃఖితుల సేవచేస్తాడనీ... సాయిబాబా అనే తన సమర్థ సద్గురు అవతారం యొక్క అనుగ్రహాన్ని పొందుతాడనీ తెలిపారు. ( అధ్యాయం - 9 )

**III) రవిదాసు - యవనరాజు :-** తిరుమలదాసు పెద్దభార్య కుమారుడైన రవిదాసు ... కురువపురంలో శ్రీపాదులవారి బట్టలను ఉతకడం, ఆశ్రమ ప్రాంగణం శుభ్రపరచడం చేసేవాడు. వారు నదీ స్నానానికి వచ్చినప్పుడంతా సాష్టాంగ నమస్కారం చేసుకునేవాడు. ఒకనాడు ఒక మహారాజు సుందరీమణులతో కలిసి నదిలో జలక్రీడలాడడం చూసి వాని మనస్సులో కోరిక కలిగింది. శ్రీపాదులవారు అతనికి... యవన వంశంలో వైఢూర్య నగరంలో మహారాజుగా జన్మిస్తాడనీ, తమ తరువాతి అవతారమైన నృసింహ సరస్వతిగా వానిని అనుగ్రహిస్తాననీ వరమిచ్చి, వానివంక వింతైన చిరునవ్వుతో చూడగా, రవిదాసు అక్కడికక్కడే మరణించాడు.

శ్రీ గురుచరిత్రలోని 50వ అధ్యాయంలోని వైఢూర్య నగరపు యవన మహారాజునే రవిదాసుగా మనం గ్రహించవచ్చు. ఇతడు శ్రీగురుని దయ వల్ల తన తొడమీద లేచిన కురుపు నుంచి విముక్తిని పొందాడు, పూర్వజన్మ జ్ఞానం కూడా కలిగింది. ( అధ్యాయం - 18 )

**IV) వల్లభేశ్వరశర్మ :-** పీఠికాపురవాసి అయిన వల్లభేశ్వరశర్మ, శ్రీపాదులవారి దగ్గరకు కురువపురానికి వచ్చాడు. అతని తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణిస్తే, అతని నలుగురు పినతండ్రులు అతని ఆస్తిని అపహరించి అనేక అగచాట్లకు గురిచేశారు. శ్రీపాదులవారు అతని వివాహాన్ని ఒక బీద బ్రాహ్మణుడి కుమార్తెతో జరిపించారు. చనిపోయిన అతని పినతండ్రులు తిరిగి జన్మించి దొంగలుగా మారుతారని, అతనిని వధించి ధనాన్ని తస్కరించడానికి ప్రయత్నిస్తారనీ, శ్రీపాదులవారు తాము వారిని వధిస్తామనీ తెలిపారు. ఇంతలో శ్రీపాదులవారు కురుంగడ్డలో అంతర్ధానమై గుప్తరూపంలో ఉన్నారు.

అతడు పసుపు వ్యాపారం చేసి, లాభం వచ్చినందువల్ల, కురువపురంలో బ్రాహ్మణ సమారాధన చేయాలని, ధనాన్ని తీసుకుని కురుంగడ్డకు వస్తుండగా, నలుగురు దొంగలు ఇతనిని వధించి



Sripada_Bk_13Sep11_PAP.pmd 95 9/13/2011, 3:31 PM

ధనాన్ని అపహరించబోతే, శ్రీపాదులవారు త్రిశూలధారియై యతి రూపంలో వచ్చి, ముగ్గురు దొంగలను వధించి, నాలుగవ దొంగతో విభూతిని అతని శరీరంపైన చల్లమని, తలనూ, మొండాన్నీ అతికించి పునర్జీవితుడిని చేశారు. ఈవిధంగా గుప్తమైన తరువాత కూడా తన భక్తులను శ్రీపాదులవారు అనుగ్రహించారు. ( అధ్యాయం - 18 )

**V) నరసావధానులు :-** పీఠికాపుర నివాసి అయిన నరసావధానులు భగళాముఖీ దేవతా ఉపాసకుడు, పండితుడు, పిడివాదం చేయడంలో దిట్ట. కుక్కుటేశ్వరాలయంలోని స్వయంభూదత్తుడే నిజమైన దత్తుడనీ... శ్రీపాద శ్రీవల్లభుడు దత్తావతారం కాదనీ... నమ్మేవాడు. శ్రీపాదులవారి తండ్రిగారినీ, తాతగారినీ అవమానించాలని కోరికగా ఉండేది. అతడు తన ఇంటిలో రుచికరమైన తోటకూరను పెంచేవాడు. తనకు లాభంలేనిదే దానిని ఎవ్వరికీ ఇచ్చేవాడు కాడు. ఇతడే మరుజన్మలో ఒక బీద బ్రాహ్మణుడిగా జన్మించి, అప్పుడు కూడా తోటకూరను పెంచి, శ్రీపాదులవారి తరువాతి అవతారమైన నృసింహ సరస్వతికి, దానిని వండించి పెట్టగా వారు ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తారని... నరసావధానుల యొక్క భ్రూమధ్యాన్ని శ్రీపాద శ్రీవల్లభులు తాకిన తర్వాత అతడు స్వయంగా తెలుసుకున్నాడు. శ్రీగురుచరిత్రలోని 18వ అధ్యాయంలో తెలుపబడిన... అమరపుర గ్రామంలోని పేద బ్రాహ్మణుడినే... నరసావధానుల మరుసటి జన్మగా మనం గ్రహించవచ్చు.

అలాగే అతడు తన ఇంటిలో ఉన్న గొడ్డు ఆవు, ముసలి ఎద్దు, తన తల్లిదండ్రులేననీ... ముసలితనంలో తన తాత, నాయనమ్మలను సరిగ్గా చూడని కారణంచేత... హీన జన్మ పొంది తనకు సేవ చేసారనీ తెలుసుకున్నాడు. మరుజన్మలో గొడ్డు ఆవుగా జన్మించినప్పుడు నృసింహ సరస్వతిగా దాని పాలను త్రాగుతానని... శ్రీపాదులు తమ తల్లికి వరమిచ్చారని కూడా తెలుసుకున్నాడు. శ్రీగురుచరిత్రలోని 22వ అధ్యాయంలో తెలుపబడిన... గాణగాపురంలోని పేద బ్రాహ్మణుని దగ్గర ఉన్న గొడ్డుగేదె, శ్రీగురుని మహిమ వల్ల పాలను ఇవ్వడం, దానిని వారు త్రాగడం మనం గ్రహించవచ్చు.

అలాగే తనకు తాంత్రిక ప్రయోగం చేసినవాడు మరణించి, బ్రహ్మ రాక్షసుడై, శ్రీపాదుల తదుపరి అవతారమైన నృసింహ సరస్వతి ద్వారా అనుగ్రహింపబడతాడని తెలుసుకున్నాడు. శ్రీగురుచరిత్రలోని 23వ అధ్యాయంలో శ్రీగురుడు గాణగాపురాన్ని ప్రవేశించేటప్పుడు, పశ్చిమ ద్వారం దగ్గర రావి చెట్టుపై ఉన్న బ్రహ్మరాక్షసుడిని అనుగ్రహించడం మనం గ్రహించవచ్చు. ( అధ్యాయం - 6 )



Sripada_Bk_13Sep11_PAP.pmd 96 9/13/2011, 3:31 PM

# 20. దత్తతత్త్వం - ఏకైకత్త్వం

## I. గురుస్వరూపం




" ఈ సృష్టిలోని ప్రతి అణువణువులోనూ అంతర్లీనంగా నున్న ఆద్యశక్తిని నేనే ! సమస్త ప్రాణికోటిలోనూ మాతృ స్వరూపంగా, పితృ స్వరూపంగా, గురు స్వరూపంగా కూడా ఉన్నది నేనే ! సమస్త గురువుల రూపంలో ఉన్నది నేనే ! "

* * *

" మనం ఏ గురువుకు నమస్కరించినా చివరకు ఆది గురువయిన తనకే చెందుతుందనీ... యీ సృష్టిలో ఎవ్వరినీ ద్వేషించవద్దనీ... ఎవరిని ద్వేషించినా చివరకు అది కూడా తన దగ్గరకే చేరుతుందని చెప్పేవారు. "

( అధ్యాయం - 7, 20, 48 )

## II. నిత్యవర్తమానం

" శ్రీ దత్తప్రభువుల చైతన్యం సృష్టి స్థితి లయాలు, స్థూల సూక్ష్మ కారణ శరీరాలు, భూత భవిష్యద్వర్తమానాలు ఏకకాలంలోనే అనుభవంలో ఉండే నిత్య వర్తమానం. "

( అధ్యాయం - 2 )

## III. సృష్టి యొక్క మహాసంకల్ప స్వరూపం

" అనంతకోటి బ్రహ్మాండాల సృష్టి స్థితి లయాలను చేసే మహాసంకల్పమూ, సమస్త దేవీదేవతల సంకల్పాలనూ, సమస్త మానవకోటి సంకల్పాలనూ నడిపించే మహాసంకల్పమూ, కోటానుకోట్ల బ్రహ్మాండాలంతా వ్యాపించిన ఏకైకత్త్వాన్ని నేనే ! "

* * *

" ఈ అనంతకోటి బ్రహ్మాండాలలోని ప్రతి అణువు అణువునూ కలిపి ఉంచే, అణువు అణువునూ విడగొట్టగలిగి, నూతన సృష్టి రచనకు రంగం సిద్ధంచేసే ప్రళయకాల రుద్రుడుగా, యీ సృష్టికి ముందూ, సృష్టి యొక్క కార్యకలాపాలు జరుగుతూన్న సమయంలోనూ, ప్రళయానంతరం కూడా సాక్షీభూతుడుగా గమనిస్తూ ఉండే మహాసంకల్పం యొక్క స్వరూపమే శ్రీ దత్తాత్రేయులు. "

( అధ్యాయం - 2, 20, 18, 20 )



Sripada_Bk_13Sep11_PAP.pmd 97 9/13/2011, 3:31 PM

## IV) దైవం

“ భగవదవతారాలన్నీ ఏ బ్రహ్మస్వరూపం నుంచి వెలువడతాయో ఆ బ్రహ్మం నేనే ! సమస్త దేవీదేవతా స్వరూపాలలో అంతర్నిహితంగా ప్రకాశించేవాడిని నేనే ! 33 కోట్ల మంది దేవతలు నాలోనే ఉండి, నా వల్లనే చైతన్యవంతులై, నా అంశలవల్లనే శక్తులను కలిగి ఉంటారు. నదులన్నింటికీ సాగరమే గతి. ఏ దేవతను ఆరాధించినా ఆ ఆరాధన నన్నే చేరుతుంది. ”

* * *

“ సృష్టిలో అంతటా ఒకే భగవచ్చైతన్యం ఉంది. అయితే అది వివిధ రకాల స్థితులలో, అవస్థలలో పరిణామానికి వశీభూతమై ఉంది. ఈ పరిణామక్రమానికి కాలం ఆధారమై ఉంది. నేనే సత్యజ్ఞానానంత బ్రహ్మస్వరూపాన్ని... అన్ని యోగమార్గాలకూ గమ్యాన్ని... పరతత్త్వం స్త్రీ పురుష తత్త్వాలకు అతీతం. ”

* * *

“ నేను అన్ని యోగభూమికలలోనూ ఉన్నాను. నన్ను ఆయా భూమికలలో యోగి అయినవాడు తప్పక కలుసుకోగలడు. సాధకుడు బహర్యాగం ద్వారానైనా, అంతర్యాగం ద్వారానైనా నన్ను పొందవచ్చు. ”

* * *

“ దైవం భావప్రియుడే కానీ బాహ్యప్రియుడు కాడు. మీరు ఏ భావంతో నన్ను భజిస్తే నేను ఆ భావంలోనే మిమ్మల్ని కలుసుకుంటాను. నేను ప్రేమ స్వరూపుడిని... నన్ను ప్రేమ ద్వారా మాత్రమే తెలుసుకునే వీలు కలుగుతుంది. ”

* * *

“ విత్తుముందా ? చెట్టుముందా ? అనేది వితండవాదం. ఆ రెండిటి కంటె ముందున్నది దైవం. వేయించిన విత్తనాలు మొలకెత్తక పోవడం సృష్టి ధర్మం అయితే... అవసరాన్ని బట్టి సృష్టిధర్మాలను మార్చి దానిని మొలకెత్తించ గలగడం సృష్టికర్త యొక్క శక్తి సామర్థ్యాలు. ”

( అధ్యాయం - 4, 6, 7, 19 )



Sripada_Bk_13Sep11_PAP.pmd 98 9/13/2011, 3:31 PM

## V) సమస్త మతాలకు మూలతత్త్వం

" సమస్త ధర్మాలలో, మతాలలో, సిద్ధాంతాలలో వెలుగొందే ఆదితత్త్వాన్ని... సర్వ సత్యాలకు, సర్వ తత్త్వాలకు, సమస్త మతాలకూ మూలమైన దత్తుడిని నేనే ! "

* * *

" కలియుగంలో ధ్రువుడే క్రీస్తు ప్రభువు పేరుతో జన్మించాడు. అతడు దైవాన్నే తన తండ్రి అని నమ్మాడు. "

" ' యహోవా ' అంటే ' నేను ఉన్నాను ' అనీ, అది తన పరబ్రహ్మ స్వరూపమనీ, విశ్వంలో ప్రతిబింబించిన చైతన్యమంతా దైవతనయుడిగా భావించబడే క్రీస్తు చైతన్యమనీ, శాంతి సౌఖ్యాలను సమకూర్చే అనుగ్రహ ప్రవాహ రూపమైన పవిత్ర స్వరూపమే పరిశుద్ధత చెందిన చైతన్యమని, ఆ మూడు రూపాలూ తనవే అనీ... "

* * *

" యవనధర్మం (ముస్లిం ధర్మం) కూడా దత్తతత్త్వంలో అంతర్భాగమే. ' మహామతి ' అనే పేరు గల మహాత్ముడొకడు నిరాకారుడైన మల్లేశ్వరుని భక్తుడు. అతడు దైవాన్ని ' అల్లా ' అని భావించేవాడు. అతడు అల్లాను చూడాలని సప్తస్వర్గాలను దర్శించాడు... కాని అతనికి తన ప్రతిబింబం మాత్రమే కన్పించింది. "

( అధ్యాయం - 4, 6, 19 )

## VI. సాకార, నిరాకార ; సగుణ, నిర్గుణాలు

" వాస్తవానికి నేను నిరాకారుడిని, నిర్గుణుడిని. సాకార, నిరాకారాలకూ, సగుణ నిర్గుణాలకూ ఆధారంగా ఉండే నేను, వాటికి అతీతుడిని కూడా. నిరాకార నిర్గుణతత్త్వమే నరాకారంగా తోచే నిరాకారం... సగుణంగా తోచే నిర్గుణం... ఒక దేవతా స్వరూపంగా తోచే సర్వదేవతా స్వరూపం... అన్ని యోగమార్గాలకూ గమ్యం. నా దృష్టిలో నిర్గుణ నిరాకారానికీ, సగుణ సాకారానికీ, మోక్షానికీ, బంధానికీ తేడా ఏమీ లేదు. "

( అధ్యాయం - 7,11,20,21 )



Sripada_Bk_13Sep11_PAP.pmd 99 9/13/2011, 3:31 PM

## VII. స్పందనలు

" సృష్టిలోని ప్రతి వస్తువు నుండీ ప్రకంపనలు కలుగుతూ ఉంటాయి. యీ ప్రకంపనల వల్ల యితర వస్తువులతో ఆకర్షణ, వికర్షణలు కలుగుతూ ఉంటాయి. విశ్వసృష్టిలో కలిగే స్పందనలే సృష్టితత్త్వంగానూ... వాటి యొక్క స్థితియే స్థితితత్త్వంగానూ... వాటి యొక్క లయమే లయతత్త్వంగానూ... ఆయా స్పందనలు జనక స్థానమైన మూలతత్త్వంలోకి చేరడాన్ని తిరోధానం గానూ... జీవుల పట్ల కలిగే కరుణ, దయ అనే వాటికి సంబంధించిన స్పందనలను అనుగ్రహంగానూ భావించాలి. సత్కర్మల వల్ల ఆనందమయ స్పందనలు, దుష్కర్మల వల్ల బాధామయ స్పందనలు కలుగుతాయి. " ( అధ్యాయం - 2, 8 )

## VIII. కర్మలు

" సంస్కారాల వల్ల ఆలోచనలు కలుగుతాయి. అవి చేతలుగా మారతాయి. మనిషిలోని అహం యొక్క ప్రేరణ వల్లనే కర్మలు ఆచరించబడతాయి. అహం అంటే మనస్సు, బుద్ధి చేత నిబద్ధితమైన చైతన్య జ్యోతి. ఈ విధంగా అహం యొక్క ప్రేరణతో పుణ్యకర్మలు, పాపకర్మలు చేయబడుతూ ఉంటాయి. కర్మలు స్థూలరూపానికి రావడానికి ముందు సూక్ష్మరూపాన్ని అంటి ఉంటాయి. అంతకు మునుపు కారణరూపంతో కారణశరీరాన్ని అంటి ఉంటాయి. "

* * *

" లోకంలోని జనులు సంకల్పపూర్వకంగా పాపకర్మలను చేసేటప్పుడు పాపఫలితాలను పొందుతారు. సంకల్పపూర్వకంగా పుణ్యకర్మలను ఆచరిస్తే పుణ్యఫలితాలు సిద్ధిస్తాయి. ఏ రకమయిన సంకల్పాలూ లేకుండా పుణ్యకర్మలను ఆచరించడం ' అకర్మ ' అనబడుతుంది. ఇది ' సుకర్మ ' , ' దుష్కర్మ ' కాదు. అ కర్మ వల్ల ' పుణ్యం ' , ' పాపం ' అనేవి లేని ఇంకొక ఫలితాన్ని ఇవ్వవలసి వస్తుంది. " ( అధ్యాయం - 6, 15, 49 )

## IX. మాంసాహారం

" మాంసాహారం నిషిద్ధం. ప్రాణంపోయే సమయంలో జీవి విపరీతమైన బాధ అనుభవిస్తుంది. ఆ బాధామయ స్పందనలు వాయుమండలంలో నిక్షిప్తమై ఉంటాయి. సాత్త్వికుడు మేకను చూసినా, దాని మాంసాన్ని తినడు. ఒకవేళ ఆ మేక పూర్వజన్మలో తనను భక్షించిన మనుష్యుడే అయినా సరే, క్షమించి వదిలి దానికి ప్రాణదానాన్ని చేస్తే అంతటితో ఆ కర్మచక్రం ఆగుతుంది. " ( అధ్యాయం - 8 )

## X. బ్రాహ్మణుడు

" బ్రాహ్మణుడు తను చేసే దుష్కర్మల వల్ల క్రమేపీ పతనం చెంది శూద్రుడు అవవచ్చు. శూద్రుడు సత్కర్మాచరణ వల్ల క్రమేపీ ఉన్నతిని పొంది... బ్రహ్మజ్ఞానకాంక్షుడై నిరంతర తపస్సు వల్ల బ్రాహ్మణత్వాన్ని పొందవచ్చు. అప్పుడు జన్మసిద్ధంగా ఉన్న అతని శరీరంలోని జీవకణాలు బ్రాహ్మణత్వం పొందుతాయి. " ( అధ్యాయం - 8, 21 )

## XI. చైతన్య పరిణామక్రమం

" చైతన్య పరిణామక్రమంలో 'శిల' ప్రథమస్థానం లోనిది. ఖనిజం సంపూర్ణ నిద్రాస్థితిలో ఉన్న చైతన్యం. వృక్షాలు, అర్ధ నిద్రాస్థితిలో ఉన్న చైతన్యం. జంతువులు పూర్ణ చైతన్యంతో ఉన్న స్థితి. ఖనిజంగా పుట్టి ఖనిజంగా చచ్చి... తరువాత తరు గుల్మాదులుగా (చెట్లు, పొదలు) జన్మించి, ఆ తదుపరి జంతుజన్మలను ఎత్తి, ఆఖరున మానవ శరీరాన్ని పొందుతుంది. "

* * *

" నానావిధ లోహాలలో నిద్రాణమై ఉన్న ప్రాణం చైతన్యవంతంగా మారి; నిటారుగానో, వాలుగానో ఉండాలనే సంకల్పాన్ని కలిగిన తర్వాత, ఆత్మ అనేక రకాల వృక్షజాతుల్లో ప్రవేశించి... సగం జీవ సహితంగానూ, సగం జీవ రహితంగానూ ఉండే స్థితి నుంచి... చలనం కావాలనే సంకల్పం వల్ల ... అనేక రకాలయిన క్రిమి కీటకాలుగానూ, పక్షుల రూపాలలోనూ అనుభవం పొంది, నాలుగు కాళ్ళ జంతువుగా జన్మిస్తుంది. తరువాత మానవ శరీరాన్ని పొందుతుంది. పూర్తి వికాసం చెందిన మానవుడు, వివేక జ్ఞాన వైరాగ్యవంతుడై తనలో నిద్రాణస్థితిలో ఉన్న పరమాత్మశక్తిని మేల్కొలిపి మోక్షం పొందాలి. "

* * *

" వికాసం చెందిన దశలో మానవుడు మనస్సు ద్వారా పనిచేయడాన్ని నేర్చుకుంటాడు. పంచేంద్రియాలను సంధానపరచి పనులు చెయ్యడానికి మనస్సు ఏర్పడింది. ఈ మనస్సు ఆహారంలోని సూక్ష్మాతి సూక్ష్మమైన అంశలవల్ల బలోపేతం అవుతుంది. పూర్తి వికాసం చెందిన మనస్సు తన యొక్క సంపూర్ణశక్తితో పనిచేస్తుంది. మనస్సులో మనస్సుకు అతీతమైన అతి మానసం ఉంటుంది. అది అంతర్లీన స్థితిలో ఉంటుంది. మానవుడు యోగం ద్వారా పరిపూర్ణ మానవుడు అవుతాడు. అతడు మూలాధారంలో ఉన్న చైతన్యాన్ని సహస్రారానికి



Sripada_Bk_13Sep11_PAP.pmd 101 9/14/2011, 3:36 PM

తీసుకుపోయి సవికల్ప, నిర్వికల్ప స్థితులను కూడా పొంది, పరంజ్యోతి స్వరూపుడైన శ్రీ గురునితో తాదాత్మ్యస్థితిని అనుభవిస్తూ, అనిర్వచనీయ ఆనందాన్ని పొందుతాడు. ”

* * *

“ జీవి పరిణామదశలో అనేక జన్మలెత్తుతూ ఉంటుంది. కొన్ని జన్మలలో స్త్రీగానూ, మరి కొన్ని జన్మలలో పురుషుడు గానూ కూడా జన్మిస్తుంది. జన్మావసానంలో ఏ సంకల్పాలతో ప్రాణం విడువబడుతుందో, దానికి అనుగుణమైన మరు జన్మ లభిస్తుంది. జ్ఞానసిద్ధిని పొందడానికి ‘ కులం ’ , ‘ లింగం ’ , ‘ వయస్సు ’ అనేవి ఆటంకాలు కాదు. ప్రతి పల్లెకూ, ప్రతి పట్టణానికీ, ప్రతి దేశానికీ ఆత్మ ఉంటుంది. మనం నివసించే భూమికి కూడా ఆత్మ ఉంది. దానినే మనం ‘ భూమాత ’ అని పిలుస్తాం. ” ( అధ్యాయం - 5, 6, 7, 8, 9, 15 )

## XII. పంచకోశాలు, సప్తభూమికలు

“ మానవుని యొక్క భౌతిక, మానసిక, జ్ఞాన సంబంధాలైన మూర్తిత్వాలలోని సృష్టి ప్రేరణకు ‘ ప్రాణం ’ అని పేరు. ప్రాణమయకోశమైన జీవధాతు శరీరానికే శక్తి శరీరమని పేరు. ప్రాణమయ చైతన్యాన్ని సరిచేయడం ద్వారా భౌతిక సంబంధమైన బాధలను పోగొట్టవచ్చు. మానవులు రోగగ్రస్తులు అవడానికి ముందు, ప్రాణమయ శరీరం రోగగ్రస్తం అవుతుంది. ఆ తరువాత మాత్రమే స్థూలదేహం రోగగ్రస్తం అవుతుంది. ”

* * *

“ అన్నమయకోశంలో జీవులు భౌతిక సంస్కారాలను కలిగి, భౌతిక ప్రపంచంలో అనుభవాలను పొందుతారు. ప్రాణమయకోశంలో జీవులు సూక్ష్మశరీర చైతన్యాన్ని కలిగి ఉంటారు. మనోమయకోశంలో జీవులు మానసిక ప్రపంచంతో సంబంధాన్ని కలిగి ఉంటారు. విజ్ఞానమయకోశంలోని జీవులు దానికి సంబంధించిన ప్రపంచంతో సంబంధాన్ని కలిగి ఉంటారు. ఆనందమయకోశంలో జీవులకు ఆనందానుభవం ఉంటుంది. ”

* * *

“ అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలని పిలువబడే యీ పంచకోశాల యాత్రను మన చైతన్యం చేయాలి. ఇది సాధకులకు పంచకోశ యాత్ర. ”

* * *



Sripada_Bk_13Sep11_PAP.pmd 102 9/14/2011, 3:36 PM

" మానవుడు తన పరిణామక్రమంలో సప్తభూమికలలో ఉంటాడు. మొదటి భూమికలో స్థూల, సూక్ష్మ దేహేంద్రియాలు ఏకకాలంలో ఉపయోగించబడతాయి. రెండవ భూమికలో సూక్ష్మ శరీర ఇంద్రియాలతో సూక్ష్మ ప్రపంచ అనుభవాన్ని పొందుతూ, చిన్న చిన్న మహిమలను చేయగల సామర్థ్యాన్ని పొందుతాడు. మూడవ భూమికలో సూక్ష్మ శరీరంతో సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేయగల శక్తిని పొందుతాడు. నాలుగవ భూమికకు చేరిన ఆత్మకు అత్యంత విస్తారమైన యోగశక్తులు లభిస్తాయి. తమ యోగశక్తులను లోకకళ్యాణార్థం వినియోగిస్తే పై స్థితులలోకి పోయే వీలుంటుంది. అలాకాక స్వార్థ ప్రయోజనాల కోసం వాడితే పతనావస్థను చెందుతారు. అయిదవ భూమికలో ఉన్న వారు సంకల్పజ్ఞానులు. సంకల్పజ్ఞానులు దైవసాక్షాత్కారం కోరుతూనే ప్రాపంచిక కార్యకలాపాలను కూడా సాగిస్తారు. ఆరవ భూమికలో ఉన్నవారు భావజ్ఞానులు. భావజ్ఞానులకు ప్రాపంచిక కార్యకలాపాల ధ్యాస చాలా తక్కువగా ఉంటుంది. ఏడవభూమికలో ఉన్నవారు పరమాత్మలో ఉండే అనంతస్థితి యొక్క జ్ఞానాన్ని పొందగలుగుతారు. " ( అధ్యాయం - 8, 15, 44 )

## XIII. జీవుడు పరమాత్మ మోక్షం

" మాలిన్యంతో కూడిన పరమాత్మ ' జీవుడు ' అని పిలువబడతాడు. మాలిన్యరహితుడైన జీవుడు ' పరమాత్మ ' అవుతున్నాడు. నీలో ఉన్న నీవు జీవుడవు. నీలో ఉన్న నేను మాత్రం పరమాత్మను. నీకు కర్తృత్వభావన ఉన్నంతవరకు సుఖదుఃఖాలు, పాపపుణ్యాలు అనే ద్వంద్వాల నుండి బయట పడలేవు. మనిషిలోని అహం యొక్క ప్రేరణ వల్లనే కర్మలు ఆచరించబడతాయి. ' అహం ' అంటే మనస్సు, బుద్ధి చేత నిబద్ధితమైన చైతన్యజ్యోతి. ' అహం ' పూర్తిగా నశించనిదే ఆత్మసాక్షాత్కారం జరగదు. "

" మోహం క్షయించడమే మోక్షం. శరీరం నశించిన తర్వాతే మోక్షం కలగాలన్న నియమం లేదు. శారీరక ప్రారబ్దాన్ని శరీరం అనుభవిస్తూ ఉండవచ్చు. అయితే జీవాత్మ ముక్తావస్థలో ఉండవచ్చు. అటువంటి వారిని 'జీవన్ముక్తులు' అని పిలుస్తాం. జీవి శరీరబద్ధుడైనప్పుడు అనేక గుణాలతో, వాసనలతో, కోరికలతో, బద్ధావస్థలో ఉంటాడు. పరిణామం చెందే కొద్దీ జీవి తేలిక పడతాడు. "

* * *

" నీవు వేరుగానూ, నేను వేరుగానూ ఉండి, నీలోని అహంకారం నశించి... సమస్తం నా అనుగ్రహం వల్లనే కలుగుతుందని, నువ్వు కేవలం నిమిత్తమాత్రమే అని తెలుసుకుంటే... ద్వైతస్థితిలో మోక్షం. నాలోని సర్వశక్తులూ నీలో వ్యక్తమై, నీలోని అహంకారం నశించి, మోహం క్షయమైతే, విశిష్టమైన ఈ అద్వైతస్థితిలోనూ మోక్షమే. నీలోని అహంకారం పూర్తిగా నశించి, కర్తృత్వభావన సంపూర్తిగా దహించబడి, ' నీవు ' అనేది మిగలక, మనస్సుచేత ఎంతమాత్రమూ తెలియరాని అద్వైతస్థితిలో ఉంటే కూడా మోక్షాన్ని పొందగలవు. ద్వైతంలో ఉన్నా, విశిష్టాద్వైతంలో ఉన్నా, అద్వైతంలో ఉన్నా బ్రహ్మానందస్థితి మాత్రం ఒక్కటే ! అది మనస్సుకూ, వాక్కుకూ అందనిది. కేవలం అనుభవైకవేద్యం మాత్రమే. "

" జీవుల కోరిక ప్రకారమే ఈ ద్వైత అద్వైత స్థితులు, ఇంకా తన ఇష్టదైవం యొక్క లోకంలో ఉండే 'సాలోక్యముక్తి', సమీపంలో ఉండే 'సామీప్యముక్తి', రూపాన్ని పొందే 'సారూప్యముక్తి', చైతన్యంలో ఉండే 'సాయుజ్యం'... అనేవి వారికి ప్రసాదించబడతాయి. "

* * *

" యంత్రం, మంత్రం, పంచతత్త్వసాధన, యోగసాధన, ఆత్మసమర్పణ అనే ప్రధానమైన సాధనాంశాల ద్వారా దేహాత్మ బుద్ధి నశించి, జీవుని యొక్క దేహమే దేవాలయంగా, అందులో వెలిగే జీవుడే శివాత్మగా మారి మోక్షాన్ని పొందుతాడు. " **(అధ్యాయం - 7, 8, 17, 19, 25, 30)**

## XIV. సమాధి స్థితి

" నాకు తల తిరిగినంత పని అయింది. విశ్వం అంతా నా కళ్ళముందే క్రమక్రమంగా అదృశ్యమవుతున్నట్టు తోచింది. అనంత చైతన్యశక్తి మహాసాగరం యొక్క తరంగంలాగా నాపై ఎగిసిపడినట్టు, అనంతమైన ఆ సత్తాలో అత్యంతహేయమూ, అత్యల్పమూ అయిన నా అహంకార రూపమైన జీవాత్మ కనుమరుగయింది. 'నేను' అనేది ఏమిటో తెలియరాని, తెలియలేని ఒకానొక దివ్యానందంలో నేను మునిగిపోయాను. నాలోని పరిమితమైన 'నేను' అనేది నశించింది. "

* * *

" నాలోని కుండలినీ శక్తి ఒక్కసారిగా విజృంభించి, నా కంటి ఎదురుగా ఉన్న సమస్త విశ్వమూ అంతర్ధానమవుతునట్లు తోచింది. వెయ్యి సముద్రాలు ఒక్కసారిగా విజృంభించి ' నన్ను తమలో కలుపుకోవడానికి ప్రయత్నిస్తున్నవా ' అన్నట్టు, అనంత సత్తా యొక్క



Sripada_Bk_13Sep11_PAP.pmd 104 9/14/2011, 3:36 PM

విద్యుదగ్ని... నా నరనరాలను దహించివేస్తూ మత్తెక్కించసాగింది. నా కళ్ళు మూతపడ్డాయి. హృదయ స్పందనం, నాడీ స్పందనం నిలిచిపోయాయి. మనస్సు నిర్వికారమై, నిశ్చలత పొంది మహాశూన్యంలో నిలిచింది. నా హృదయంలోని చైతన్యం, విశ్వంలోని అనంతచైతన్యంలో కలిసిపోయింది. ఒక్కొక్కసారి అత్యంత సూక్ష్మ స్వరూపంలో ఆనందమయ స్థితిలో ' **నేను ఉన్నాను** ' అనే ఎరుక కలుగుతుంది. ఇంకొకసారి ఆ ' నేను ' అన్నది కూడా శాంతించి అవ్యక్తమయిన దివ్యానందస్థితిలో ఉన్నాను. ' నేను ' యీ సర్వచైతన్యానికీ అభిన్నుడనని అనిపించింది. ఈ ' నేను ' అన్నది శమించినప్పుడు అవ్యక్తమైన దివ్యానందంలో ఉన్నాను. "

సమాధిస్థితిలో ఉన్న యోగికి ఆత్మ సాక్షాత్కారమైనప్పుడు యోగి భౌతిక శరీర ఇంద్రియాలలోని శక్తులు, అతనియొక్క పదహారు కళలు, విశ్వాంతరాళంలోని తమ తమ భూతాలలోకి లీనమైపోతాయి. **( అధ్యాయం - 8, 9, 14, 18, 20 )**

## XV. యజ్ఞం

" వేదంలో ' యజ్ఞం ' అనేది అంతఃప్రవృత్తికి బాహ్యచిహ్నం. యజ్ఞాల ద్వారా మానవులు తమకు చెందినదానిని దేవతలకు అర్పిస్తారు. దానికి ప్రత్యుపకారంగా దేవతలు వారికి గోగణాలను, అశ్వాలను ఇస్తారు. వేదాలలోని నిగూఢార్థం అత్యంత రహస్యంగా ఉంచబడింది. యజ్ఞకార్యాలలో ప్రధాన పదార్థం నెయ్యి. 'ఘృత' శబ్దానికి 'దీప్తి' అని మరొక అర్థం. వేదంలో 'గో' శబ్దానికి 'వెలుగు' అని అర్థం. గోగణాలంటే తేజస్సు యొక్క సంపద. అశ్వాలంటే శక్తి సంపద. కొంత జడచైతన్యాన్ని, మరికొంత మనశ్చైతన్యాన్ని ప్రదర్శించే ప్రాణమయ చైతన్యానికి, జాజ్వల్యశక్తికి, జీవశ్వాశ శక్తికి అశ్వం సంకేతం. ఋషులు తమ మంత్రాలలో **'గోవు ముఖస్థమై ఉన్న అశ్వరూపాన్ని'** కోరారు. అంటే **' తేజస్సుచేత నడిపించబడే ఆధ్యాత్మిక శక్తి '** సమూహాన్ని ఋషులు కాంక్షిస్తున్నారు. "

" సలిలం, ఉదకం అనేవి కూడా సంకేత అర్థంలోనే వాడబడ్డాయి. **'సలిలం అప్రకేతం'** అంటే చైతన్యరహితమైన సముద్రం... అంటే దైవత్వం అంతర్లీనమై ఉన్న... జడాబ్ధి అనే చీకటి సముద్రం నుంచి... తన స్వకీయశక్తి వలన... దివ్యత్వం రూపుదాలుస్తున్నదనే అర్థంలో వాడారు. సరస్వతి తన అంతర్జ్ఞాన కిరణాలలో... ఊర్ధ్వసలిలాలను మనకు గోచరింపచేస్తున్నదన్నారు. " **( అధ్యాయం - 14 )**

## XVI. శివుడు

" శివుడికి మూర్తి లేదు. శివలింగం ఆత్మలలో వెలిగే జ్యోతిస్వరూపం. నిర్మల మనస్సు రూపంలో ఉండే నిర్మలతయే స్ఫటికలింగం. మన మెదడులో జ్ఞానం కలగడానికి సహకరించే రుద్రుడే కపాలి. మెదడు నుంచి నరాల రూపంలో మెడ క్రింది వరకూ వ్యాపించి ఉండే నాడులను రుద్రజడలంటారు. శివుడు కాలస్వరూపుడు. అష్టదిక్కులు ఆ అష్టమూర్తి యొక్క చిదాకాశ స్వరూపమే. పంచభూతాలు అతని పంచముఖాలు.



పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాలు, మనస్సు కలిసి ఏకాదశ రుద్రులంటారు. త్రిగుణాలను భస్మం చేసిన రూపమే త్రిపురాంతక రూపం. జ్ఞాననేత్రమే మూడవకన్ను. సమాధిస్థితిలో నిరంతరాయంగా ప్రవహించే పవిత్రత శివజటాజూటంలోని గంగామాత.

భ్రూమధ్యంలో వెలిగే జ్యోతి లలాట చంద్రకళ ! యోగస్థితి వలన ఏర్పడే కామజయం వలన, స్త్రీ పురుష భేదం నాశనమై, ఏకత్వస్థితిని పొందుతున్న స్వరూపమే అర్ధనారీశ్వర రూపం.

లింగం అంటే స్థూలశరీరంలో ఉండే లింగ శరీరం. ఇది సహస్రారంలో జ్యోతిరూపంలో వెలుగుతూ ఉంటుంది.

త్రిశూలానికి పైన మూడు కొనలు సత్వ రజ స్తమో గుణాలను సూచిస్తాయి. ఆ మూడూ అడుగున కలిసి ఉంటాయి. అది త్రిగుణాతీతం. ఇడ, పింగళనాడుల ద్వారా శ్వాస ప్రవహించి భ్రూమధ్యంలో ఉండే శిరఃస్థానానికి చేరుకుంటుంది. ఇడ, పింగళ, సుషమ్న అనే యీ మూడు నాడుల బ్రహ్మ జ్ఞాన కేంద్రమేదైతే ఉందో... దానినే త్రివేణీ సంగమం అంటారు.

కుండలినీశక్తి విజృంభించినప్పుడు అష్టసిద్ధులు కలుగుతాయి. ఈ మహాసిద్ధులన్నీ సర్పాలలాగా ప్రమాదకరమైనవి. వాటిని వశంలో ఉంచుకుని లోక కళ్యాణార్థం ప్రయోగించేవాడు కనకనే శివుడికి నాగాభరణుడనీ, యీశ్వరుడనీ కూడా పేరు వచ్చింది.



Sripada_Bk_13Sep11_PAP.pmd 106 9/14/2011, 3:36 PM

మనం మంత్రజపం చేసినప్పుడు గానీ, వినినప్పుడు గానీ, స్పందనలు వెలువడి, ఆ స్పందనలు శివ ' **ఢమరుక** ' ధ్వని వంటి దానిని మన చెవులలో కలిగిస్తాయి. యోగికి ఆనందం కలుగుతుంది. ఈ ఆనందం వల్ల తాండవం చేస్తాడు. దీనికి గుర్తుగానే ఢమరుకాన్ని పరమేశ్వరుడు ధరిస్తాడు.

కనుబొమ్మల మధ్య ఉండే ఆజ్ఞాచక్రమే సమస్త జ్ఞానానికి కేంద్రమై ఉంది. జ్ఞానికి అతీంద్రీయ దృష్టి కలగడానికి ఆజ్ఞాచక్రం వికసించాలి. ఈ చక్రం ద్వారానే భూత భవిష్యత్ వర్తమానాలను యోగి గ్రహించగలుగుతాడు. ఇదే పరమేశ్వరుడి మూడవకన్ను.

యోగాగ్ని వల్ల సమస్త కోరికలు భస్మంకాగా... యోగికి పరమశాంతి ప్రదాయకమైన నిర్వాణస్థితి అనుభవానికి వస్తుంది. జ్ఞానం యొక్క స్థితిని తెల్లటిరంగుతో పోలుస్తారు. అదే విభూతి. మనిషికి ఆలోచనలు, కోరికలు నశించడం వల్ల శుద్ధమైన జ్ఞానం కలుగుతుంది. దాని వలన ఆనందం కలుగుతుంది. జ్ఞానం యొక్క పరిశుద్ధి అధిభౌతిక, అధిదైవిక, ఆధ్యాత్మిక, మానసిక అనే నాలుగు స్థాయిల్లో జరుగుతుంది.

భయంకరమైన తాంత్రికసిద్ధులు, శక్తులు పులి వంటి ప్రమాదకారులు. వ్యాఘ్రం శక్తికి వాహనం. శక్తిని పూర్తిగా తన అధీనంలో ఉంచుకున్నాడనడానికి సూచనగా పరమేశ్వరుడు వ్యాఘ్ర చర్మాంబర ధరుడైనాడు.

శుద్ధ బ్రహ్మజ్ఞానం, నిరంతరం స్రవించే ప్రజ్ఞ, అమృతత్త్వసిద్ధి అనే వాటిని శివజటాజూటంలోని గంగ సూచిస్తుంది. ఇటువంటి నిత్యప్రసన్నత్వం వల్ల కలిగే మహాప్రశాంత ఆనంద ఆహ్లాదమయ స్థితిని చంద్రవంక సూచిస్తుంది."

( అధ్యాయం - 23, 24 )

## XVII. క్రియా యోగం

" పూర్వయుగాలలో అత్యంత పురాతనమైన, జీవుల పరిణామ క్రమాన్ని అత్యంత వేగిరపరచే ' క్రియాయోగం ' లో క్రియాయోగి తన ప్రాణశక్తిని ఆజ్ఞా, విశుద్ధ, అనాహత, మణిపూర, స్వాధిష్ఠాన, మూలాధార చక్రాలను చుట్టి పై నుండి క్రిందికి, క్రింది నుండి పైకి పరిభ్రమింపచేటట్లు చేస్తాడు. ఒక్క క్రియకు పట్టే కాలం ఒక సంవత్సరంలో జరిగే



Sripada_Bk_13Sep11_PAP.pmd 107 9/14/2011, 3:36 PM

ప్రకృతి సహజమైన ఆధ్యాత్మిక వికాసానికి సమానం అవుతుంది. సహజ పరిణామదశలో లక్ష సంవత్సరాలకు గానీ పూర్ణత్వాన్ని అందుకోలేని మానసిక చైతన్యం... క్రియాయోగం వల్ల కొద్ది సంవత్సరాలలోనే సిద్ధిస్తుంది. ఉన్నత చైతన్య భూమికలలోని మహాశక్తిని భూచైతన్యంలోకీ, జలచైతన్యంలోకీ, వాయుచైతన్యంలోకీ, అగ్నిచైతన్యంలోకీ, ఆకాశ చైతన్యంలోకీ ఆకర్షించి క్రింది భూమికలలోని స్థూలతత్త్వాలను మార్చడం యీ యోగపద్ధతి. దీని వల్ల శరీరంలోని కణాలు ప్రాణవాయువుతో నిండి, కృష్ణాంగారకం (బొగ్గు పులుసు వాయువు) హరించబడుతుంది." ( అధ్యాయం - 8, 13 )

## XVIII. ధ్యానం

శ్రీపాద శ్రీవల్లభ చరితామృతంలో అనేకచోట్ల శ్రీపాదులవారు, శంకరభట్టు, ఇతర ఋషులు, మునులు ధ్యానస్థులైనట్టు పదేపదే తెలుపబడింది. " ధ్యానస్థులైరి ", " ప్రకృతిస్థులయిరి ", " సమాధి స్థితిని పొందిరి " వంటి పదాలను తరచూ వాడారు.

" జీవుడు దివ్యాత్మగా మారి తీరవలెనన్నది విశ్వమానసం యొక్క అనుల్లంఘనీయమైన శాసనం అని శ్రీపాదులవారు శెలవిచ్చారు. " ( అధ్యాయం - 30 )

" యోగి అయినవాడు తన శరీరంలోనే శ్వాసలోని సాధన ద్వారా కాలచక్రంలోని సమస్తాన్నీ సిద్ధింప చేసుకుంటాడు. భూత భవిష్యత్ వర్తమానాలు సమస్తాన్నీ గుర్తించ గలిగిన కాలజ్ఞానాన్ని పొందుతాడు. "

* * *

" కనుబొమ్మల మధ్య ఉండే ఆజ్ఞా చక్రమే సమస్త జ్ఞానానికీ కేంద్రమై ఉంది. జ్ఞానికి అతీంద్రియ దృష్టి కలుగడానికి ఆజ్ఞా చక్రం వికసించాలి. ఈ చక్రం ద్వారానే భూత భవిష్యత్ వర్తమానాలను యోగి గ్రహించగలుగుతాడు. " ( అధ్యాయం - 24 )

" ఆత్మజ్యోతిని వెలిగించుకుని శరీరంలోని 72 వేల నాడులను, అనేక లక్షల ఉపనాడులను పవిత్రీకరించుకుని, పరిణామం సాధించి, వ్యక్తి తనలోని శక్తిని క్రమక్రమంగా వ్యక్తీకరించుకుని ఆద్యాశక్తిలో లీనమై సాయుజ్యస్థితిలో ఉండడమే అగ్ని విద్య. "

* * *

" ఆ యా స్థాయిలను బట్టి మానవులు ఆచరించే యోగపద్ధతుల వలన వారి శరీరాలలోని ఆత్మజ్యోతి ప్రకాశానికి అనుగుణంగా నాడీశుద్ధి జరుగుతుంది. నాడీశుద్ధి యొక్క స్థాయిలను బట్టి అనేక రకాల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులు సంప్రాప్తిస్తాంటాయి. "

( అధ్యాయం - 30 )

" వ్యాఘ్రేశ్వరుడు తీవ్రంగా వ్యాఘ్రరూపాన్నే ధ్యానం చేయడం వల్ల వ్యాఘ్రరూపాన్ని పొందాడు. "

( అధ్యాయం - 1 )

ఇటువంటి ఆధ్యాత్మిక సత్యాలు కోకొల్లలుగా ఇందులో తెలుపబడ్డాయి.

**కనుక అసలు " ' ధ్యానం ' అంటే ఏమిటి? ", " ధ్యానం చేసే విధానం ఏమిటి? "...** అనే విషయాలను తెలుసుకోవడం, ఇంకా ఆచరించడం ఎంతైనా అవసరం. !

## " ధ్యానం నిర్విషయం మనః "

ధ్యానం అంటే... మనస్సును శూన్యం చేసుకోవడమే... మనస్సులో ఏ రకమైన ఆలోచనలూ లేకుండా ఉండడమే ! మనస్సనేది ఆలోచనల పుట్ట. మరి **ఆలోచనలు లేకుండా చెయ్యడం ఎలా?** దానికి గాను మనం **శ్వాసను** గమనిస్తూ ఉంటే ఆలోచనలు రావు. ఆలోచనలు వచ్చినా తిరిగి మనం శ్వాసనే గమనించాలి. ఇలా చేస్తూంటే అచిరకాలంలోనే మనం ఆలోచనారహిత స్థితిని పొందగలం.

పతంజలి మహర్షి చెప్పిన సుఖమయ ప్రాణాయామాన్నే గౌతమబుద్ధుడు " ఆనాపానసతి "గా ప్రాచుర్యం కలిగించాడు. దీనినే బ్రహ్మర్షి సుభాష్ పత్రీగారు **" శ్వాస మీద ధ్యాస "** గా విరివిగా ప్రచారం చేస్తూ ఉన్నారు.



బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ



Sripada_Bk_13Sep11_PAP.pmd    109    9/14/2011, 3:36 PM

# ఆనాపానసతి

## ' ఆనాపానసతి ' ధ్యానం అంటే ఏమిటి ?

' ఆనాపానసతి ' అన్నది గౌతమబుద్ధుడు ఉపయోగించిన పాళీభాష పదం. ' ఆన ' అంటే ఉచ్ఛ్వాస. ' అపాన ' అంటే నిశ్వాస. ' సతి ' అంటే కలసి ఉండడం. మన ఉచ్ఛ్వాస నిశ్వాసలతో... అంటే... మన ' శ్వాస ' తో మనం కూడి ఉండడం ! దాన్నే మనం ' శ్వాస మీద ధ్యాస ' అంటున్నాం !



## ఈ ' ఆనాపానసతి ' ధ్యానం చేసే పద్ధతి ఏమిటి ?

మనకు సౌకర్యంగా ఉండేటట్లు కూర్చోవాలి. క్రిందగానీ, కుర్చీమీదగానీ, సోఫాలోగానీ ... ఎక్కడైనా కూర్చోవచ్చు. పైన కూర్చున్నప్పుడు పాదాలు ఒకదానితో ఒకటి క్రాస్ చేసుకోవాలి. చేతులు వ్రేళ్ళల్లోకి వ్రేళ్ళు పోనిచ్చి, కళ్ళు రెండూ మూసుకోవాలి. దృష్టిని ' భ్రూమధ్యం '... రెండు కనుబొమ్మల మధ్యలో నిలిపి... ఏకాగ్రతతో శ్వాసను గమనించాలి. అంటే ' శ్వాస మీద ధ్యాస ' పెట్టాలి. ఇలా చేస్తూ ఉంటే మధ్యమధ్యలో ఆలోచనలు వస్తూనే ఉంటాయి. కానీ వాటిని మనం పట్టించుకోకూడదు. మళ్ళీ.. మళ్ళీ.. మన ధ్యాస అంతా శ్వాస మీదనే పెట్టాలి !

## ఇలా చేస్తూ ఉంటే ఏం జరుగుతుంది ?

ఇలా ధ్యానసాధన చేస్తూ ఉంటే... నెమ్మది నెమ్మదిగా శ్వాస తనంతట తాను చిన్నదైపోతూ... రెండు కనుబొమ్మల మధ్యన గల ' భ్రూమధ్యం ' లో స్థితమౌతుంది. నెమ్మదిగా ఆలోచనలు తగ్గి... మనస్సు శూన్యం అయి... **' ఆలోచనారహితస్థితి '** కి... **' ధ్యానస్థితి '** కి చేరుతాం ! అంటే **' చిత్తం '** శమించి... **' చిత్తవృత్తుల నిరోధం '** జరుగుతుందన్నమాట ! ' యోగః చిత్తవృత్తి నిరోధః ' అన్నారు కదా పతంజలి మహర్షి ! ఇలా ధ్యానానికి రోజూ కొంత సమయం కేటాయించాలి !

## ఎంత సమయం ?

మీ వయస్సు ఎన్ని సంవత్సరాలో... అన్ని నిమిషాలు మాత్రమే ! ధ్యానం ద్వారా మనం పొందే లాభాలతో పోలిస్తే ఈ సమయం చాలా తక్కువని మీరే గ్రహిస్తారు !



Sripada_Bk_13Sep11_PAP.pmd 110 9/14/2011, 3:36 PM

## ధ్యానం వల్ల కలిగే లాభాలు ఏమిటి ?

### శరీరానికి ఆరోగ్యం :

మనస్సు శూన్యం అయిన ' ధ్యానస్థితి ' లో విశ్వంలోని అపారమైన ప్రాణశక్తి... ' కాస్మిక్ ఎనర్జీ ' మన శరీరంలోకి... తల పైభాగంలో ఉన్న ' బ్రహ్మరంధ్రం ' గుండా ప్రవేశిస్తుంది. ఈ ప్రాణశక్తి మన శరీరంలోని రెండులక్షల డెబ్బైరెండువేల నాడులతో కూడిన ' నాడీమండలవ్యవస్థ ' లోని మలినాలను తొలగించి... ' నాడీమండల శుద్ధి ' చేస్తుంది. తద్వారా మన శరీరానికి సంపూర్ణ ఆరోగ్యం సంప్రాప్తిస్తుంది. 'నాడీమండల శుద్ధి ' జరిగేటప్పుడు భౌతికశరీరంలో కొన్ని నొప్పులు, బాధలు కలుగవచ్చు... సంపూర్ణ ఆరోగ్యం కోసం వాటిని భరించాలి !

### మనస్సుకు శాంతి :

సాధారణంగా తొంభైశాతం ఆలోచనలు మన గతంలోని దు:ఖకర జ్ఞాపకాల యొక్క నెమరువేత మాత్రమే ! మిగిలిన పదిశాతం ఇంకా వాస్తవానికి రాని భవిష్యత్తు పట్ల ఊహలు, భయాలు ! ఈ రెండు రకాల ఆలోచనల ఫలితం అశాంతి... మరి వర్తమానాన్నీ... వాస్తవాన్నీ కోల్పోవడం ! ఎప్పుడైతే ధ్యానంలో ఆలోచనలను వదలిపెట్టి 'ఆలోచనారహితస్థితి'ని పొందుతున్నామో... అప్పుడు ' మనశ్శాంతి ' అనేది అయాచితంగానే లభిస్తుంది.

మనస్సుకు కావలసినది ' శాంతి '. శరీరానికి కావలసినది ' ఆరోగ్యం '. ఈ రెండూ వ్యక్తి యొక్క విజయానికి పునాదిరాళ్ళు. అవి రెండూ మనకు ధ్యానం ద్వారా ప్రప్రథమంగా లభిస్తాయి. ధ్యానం చేసే వ్యక్తి ఎవరైనా... విద్యార్థి దగ్గరనుండి వ్యాపారవేత్త వరకూ... ఏ రంగానికి చెందినవాడైనా... అన్నింటా ముమ్ముందు నిలుస్తాడు !

వ్యర్థమైన ఆలోచనలను ధ్యానం ద్వారా వదులుకున్న విద్యార్థులలో ' ఏకాగ్రత ' అధికమై విన్నంతనే పాఠాలను గ్రహించ గలుగుతారు ! ' జ్ఞాపకశక్తి ' పెరిగి పరీక్షలలో సరైన సమాధానాలు జ్ఞప్తికి వచ్చి విజయం కరతలామలకం అవుతుంది !

ధ్యానంచేసి ఆధ్యాత్మికతను అలవరచుకున్న రాజకీయ నాయకుల వలన యావత్ సమాజమే ఉద్ధరింపబడుతుంది. అవినీతి అంతమౌతుంది. దేశ భవిష్యత్తునే మార్చివేయగల మౌలిక మార్పులను తీసుకువచ్చి... దేశాన్ని ప్రగతి పథంలోకి నడిపించగలరు.



Sripada_Bk_13Sep11_PAP.pmd 111 9/14/2011, 3:36 PM

పరిపాలనా యంత్రాంగ నిపుణులు, పోలీసు అధికారులు మొదలైనవారు ధ్యానులైతే వారిలో ప్రజలపట్ల సేవాదృక్పధం పెంపొంది... మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించ గలుగుతారు. వారిలో కర్తవ్యం పట్ల నిబద్ధత ఇంకా పెరుగుతుంది.

శాస్త్రవేత్తలు ఆధ్యాత్మికవేత్తలు ధ్యానులు అయితే ఉన్నత లోకాలకు చెందిన నిత్య నూతన సత్యాలు వారికి అందించ బడుతాయి... వారి ద్వారా ఈ లోకంలో ఆవిష్కరింప బడుతాయి. ఐన్‌స్టీన్, న్యూటన్ మొదలైనవారు గొప్ప ఆధ్యాత్మికవేత్తలు అన్న సత్యాన్ని మనం మరువరాదు !

వ్యవసాయదారులు ధ్యానులై ఆత్మశక్తిని పెంపొందించుకుని ప్రకృతికి సహకరించితే... ప్రకృతి కూడా వారికి సహకరిస్తుంది. సకాలంలో వర్షాలు పడి, పొలాలు సస్యశ్యామలంగా తయారౌతాయి. అధిక దిగుబడితో వారి ఆర్థిక, జీవన పరిస్థితులు మెరుగుపడతాయి !

యువత ధ్యానం చేసి సన్మార్గవర్తనులుగా తయారై దురలవాట్లను దూరం చేసుకోగలుగుతారు ! భావోద్వేగాలలో సమతుల్యత సాధించగలుగుతారు ! తద్వారా నేరప్రవృత్తి వారి దరి చేరదు ! సమాజంపట్ల తమ యొక్క బాధ్యతను గుర్తెరుగుతారు. ఆదర్శవంతులై, సంఘ సంస్కర్తలుగా తమ జీవితాలను మలచుకోగలుగుతారు !

వేయిమాటలేల ? ధ్యాని అయినవాడు ఏ రంగంలోనైనా గానీ అగ్రగామిగా వెలుగొందగలుగుతాడు ! తాను పురోభివృద్ధిచెంది, ఇతరుల అభివృద్ధి కోసం చేయూతను అందించగలుగుతాడు ! ఎందువల్ల ? ' యోగః కర్మసు కౌశలం ' అన్నారు శ్రీకృష్ణపరమాత్మ ! యోగం వల్ల... అంటే ధ్యానం వల్ల... కర్మలలో నైపుణ్యం పెరుగుతుంది ! ' యోగస్థః కురుకర్మాణి ' యోగస్థితిలోనే కర్మలను చేయమన్నారు! ' సమత్వం యోగ ఉచ్యతే ' సమత్వమే నిజమైన యోగం అని చెప్పారు ! అందువల్ల !

అంతేనా ? ! కేవలం భౌతికపరమైన అభివృద్ధి మాత్రమేనా ? ! కాదు... కాదు !! అసలైన పురోభివృద్ధి... ఆధ్యాత్మిక పురోభివృద్ధి ! మరి అదెలా వస్తుంది ?

ధ్యానసాధన కొనసాగించేకొద్దీ మనయొక్క ' సూక్ష్మశరీరం ' శక్తిని సంతరించుకుని... ' స్థూలశరీరం ' నుండి పూర్తి ఎరుకతో విడివడి... దేశకాలాలకు అతీతంగా ' సూక్ష్మ శరీరయానం ' చేస్తుంది ! మనకు తెలియని ఎన్నో లోకాలలో సంచారం



Sripada_Bk_13Sep11_PAP.pmd 112 9/14/2011, 3:36 PM

చేయగలుగుతాం. తద్వారా మనకు తెలియని, వక్రీకరించబడిన... చరిత్ర సత్యాలను ఎన్నింటినో యధాతథంగా దర్శించగలుగుతాం !!

' మూడవకన్ను '... ' దివ్యచక్షువు '... ' జ్ఞాననేత్రం ' ఉత్తేజితమవుతుంది ! ఆధ్యాత్మిక గురువుల దర్శనం కలుగుతుంది. మన యొక్క జన్మపరంపరను తెలుసుకోగలుగుతాము... తద్వారా కర్మసిద్ధాంతజ్ఞానం అనుభవం అవుతుంది... ఆత్మజ్ఞానం సిద్ధిస్తుంది. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనతో కర్మలు అన్నీ దగ్ధం అయిపోతాయి. ' జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం '... ' జ్ఞానం అనే అగ్నిలో కర్మలు దగ్ధం అయిపోతాయి ' అన్నారు కదా శ్రీకృష్ణపరమాత్మ !


శ్వాసను గమనిస్తూ ధ్యానం చేస్తే జ్ఞానం కలుగుతుంది. తద్వారా కర్మలు దగ్ధం అవుతాయి. జన్మరాహిత్యం... ముక్తస్థితి కలుగుతుంది.

కనుకనే చెప్పారు యోగివేమన ' ముక్కు లోని గాలి ముక్తికి మరి దారి ' అని !

' కాయపుటూపిరిలోనే గని ఉన్నది ' అన్నారు తాళ్ళపాక అన్నమాచార్యులవారు ! ' ఉత్తమోత్తమములు ఉచ్ఛ్వాస నిశ్వాస ' అన్నారు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారు !

మరి అటువంటి పెద్దల మాటలు మనకు శిరోధార్యాలూ... వారి బాటలు అనుసరణీయాలూ కదా !

" ఇంత గొప్ప ధ్యానం చేయాలంటే ఎన్ని నియమ నిబంధనలను పాటించాలో " అనుకుంటున్నారా ? ఏమీ లేవు ! ఎప్పుడైనా చెయ్యవచ్చు ! ఎక్కడైనా చెయ్యవచ్చు ! ధ్యానానికి ముందూ, తరువాతా ఒక్క అరగ్లాసు మంచినీళ్ళు త్రాగండి... కళ్ళద్దాలను తీసెయ్యండి... సుఖంగా కూర్చోండి... ధ్యానం చెయ్యండి. అంతే !!



అయితే ధ్యానశక్తిని ఇనుమడింప చేసుకోవడానికి మట్టుకు మార్గం ఉంది. అదే పిరమిడ్ ! ' పిరమిడ్ ' అనేది విశ్వంలో ఉన్న ప్రాణశక్తిని సమీకృతంచేసి ... పిరమిడ్ లోపల ఉన్న ' కింగ్స్ ఛాంబర్ ' అనే స్థానంలోకి... ఏకీకృతం చేస్తుంది. అందువల్ల పెద్ద పిరమిడ్ లోపల కూర్చునిగానీ... చిన్న పిరమిడ్‌ను తలపై ధరించిగానీ ధ్యానం చేస్తే అధిక శక్తిని పొందుతాము. ధ్యానం మూడింతలు వేగవంతం అవుతుంది !

ధ్యానానికి ' స్వాధ్యాయం '... మంచి పుస్తకాలు చదవడం, ' సజ్జన సాంగత్యం '... తోటి ధ్యానులతో ధ్యానానుభవాలను గురించి చర్చించుకోవడం వంటివి కూడా తోడైతే మరింత విశేషంగా మన పురోభివృద్ధి ఉంటుంది !

సృష్టిలోని ప్రాణుల జీర్ణకోశ వ్యవస్థలు వాటివాటి ఆహారపు అలవాట్లకు అనుగుణంగా నిర్మింపబడి ఉంటాయి. మానవ జీర్ణకోశ వ్యవస్థ శాకాహారానికి అనుగుణంగా మాత్రమే నిర్మితమై ఉంది. అంటే ప్రకృతి నియమానుసారం మానవుడు శాకాహారి అన్నమాట ! దానికి విరుద్ధంగా మాంసాహారం తినడంవల్ల... అది జీర్ణించుకోవడానికి ఎక్కువ సమయం పట్టి... అనేక ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుంది. అంతేకాక ఉన్నతమైన ఆధ్యాత్మిక ప్రకంపనలను మన శరీరం స్వీకరించలేని స్థితి కలుగుతుంది... తద్వారా ఆధ్యాత్మిక పురోభివృద్ధి కుంటుబడుతుంది. అంతేకాక ప్రాణంపోసే శక్తి లేని మనిషికి తన ఆహారంకోసం ఇతర జంతువుల ప్రాణం తీసే హక్కు లేదు కదా !?


కనుక ఏవిధంగా చూసినా మానవుడు శాకాహారి మాత్రమే !

**శాకాహారాన్నే స్వీకరిద్దాం ! ... శాకాహారులమవుదాం !**

**ధ్యానసాధన చేద్దాం !! ... ధ్యానులం అవుదాం !!**

**యోగులమవుదాం !!! ... యోగీశ్వరులమవుదాం !!!**







Sripada_Bk_13Sep11_PAP.pmd 114 9/14/2011, 3:36 PM

# దత్తతత్త్వం

" ఈ సృష్టిలోని సమస్త ధర్మాలలో, మతాలలో, సిద్ధాంతాలలో వెలుగొందే ఆదితత్త్వాన్ని, సర్వ సత్యాలకు, సమస్త మతాలకూ మూలమైన దత్తుడిని నేనే!



సమస్త ప్రాణికోటిలోనూ మాతృ, పితృస్వరూపంగా, సమస్త గురువుల రూపంలో గురుస్వరూపంగా ఉన్నది నేనే!

అనంతకోటి బ్రహ్మాండాల సృష్టి స్థితి లయాలను చేసే మహాసంకల్పమూ, కోటాను కోట్ల బ్రహ్మాండాలంతా వ్యాపించిన ఏకైకత్త్వాన్ని నేనే!

నేనే సత్యజ్ఞానానంత బ్రహ్మస్వరూపాన్ని. అన్ని యోగమార్గాలకూ గమ్యాన్ని.

సాధకుడు బహిర్యాగం ద్వారానైనా, అంతర్యాగం ద్వారానయినా నన్ను పొందవచ్చు.

దైవం భావప్రియుడే కాని బాహ్యప్రియుడు కాడు. ఏ భావంతో నన్ను భజిస్తే ఆ భావంలోనే మిమ్మల్ని కలుసుకుంటాను.

నేను ప్రేమ స్వరూపుడిని. నన్ను ప్రేమ ద్వారా మాత్రమే తెలుసుకునే వీలుంది.

వాస్తవానికి నేను నిరాకారుడిని, నిర్గుణుడిని. సాకార, నిరాకారాలకు, సగుణ నిర్గుణాలకు ఆధారంగా ఉండే నేను, వాటికి అతీతుడిని కూడా. నిరాకార నిర్గుణతత్త్వమే నరాకారంగా తోచే నిరాకారం, సగుణంగా తోచే నిర్గుణం, ఒక దేవతా స్వరూపంగా తోచే సర్వదేవతా స్వరూపం.

మాలిన్యంతో కూడిన పరమాత్మ జీవుడు. మాలిన్యరహితుడైన జీవుడు పరమాత్మ.

అహం పూర్తిగా నశించనిదే ఆత్మసాక్షాత్కారం జరగదు. యోగసాధన, ఆత్మ సమర్పణల ద్వారా దేహాత్మ బుద్ధి నశించి, దేహమే దేవాలయంగా, అందులో వెలిగే జీవుడే శివాత్మగా మారి మోక్షాన్ని పొందుతాడు. "

శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం



# శ్రీపాద శ్రీవల్లభ చరితామృత కథాసారం

Sripada_Cover_PAP.indd 1
9/13/2011 12:10:31 PM